శతారుణ గీతాంజలి
రూ॥180/-
పేజీలు:180
నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(అబిడ్స్),హిమాయత్‌నగర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.

www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM ★★★★

వీలైనంత త్వరగా యుద్ధం ఆపాలి 02

విద్వేషపూరిత ఆలోచనలతో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నాయ్ 05

పెట్రో ధరల పెంపునకు రంగం సిద్ధం?

సంపుటి 09, సంచిక: 135 | బుధవారం | 15-04-2026 | ఖమ్మం   Published from: Khammam, Hyderabad, Karimnagar, Mahabubnagar   పేజీలు: 12+8 | వెల రూ. 5.00

## లోక్‌సభ స్థానాలు 850 వరకు పెంపు!



● నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం ● రేపటి నుంచి పార్లమెంట్ ప్రత్యేక సెషన్

**న్యూఢిల్లీ :** దేశంలో మహిళా రిజర్వేషన్లను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లులను ఈనెల 16న లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్ 131వ రాజ్యాంగ చట్ట సవరణ బిల్లు, నియోజకవర్గాల పునర్విభజన బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ఈ విషయమై పార్లమెంటరీ వ్యవహారాల శాఖ ఎంపిలకు సమాచారం ఇచ్చింది. ఆ ప్రతులను వారికి పంపింది. ఈ బిల్లుల ద్వారా లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల సీట్ల పునర్విభజన జరగనుంది. లోక్‌సభలో ప్రస్తుతం 543 స్థానాలు ఉండగా ఆ సంఖ్యను గరిష్టంగా 850కి పెంచే అవకాశం ఉంది. ఇందులో రాష్ట్రాలకు 815 స్థానాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు మరో 35 సీట్లు కేటాయించనున్నారు. తర్వాత ఈ చట్ట ప్రకారం లోక్‌సభ నియోజకవర్గాలపై డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు చేయనుంది. సుప్రీం కోర్టు ప్రస్తుత లేదా మాజీ న్యాయమూర్తి స్థాయి వ్యక్తి ఛైర్మన్‌గా ఈ కమిషన్ ఏర్పాటు కానుంది. ప్రధాన ఎన్నికల కమిషనర్ లేదా తరువాయి 2లో

## జాతీయ స్థాయిలో విస్తృతంగా చర్చలు జరపాలి



● నియోజకవర్గాల పెంపులో దక్షిణాదికి అన్యాయం జరగకుండా చూడాలి ● అన్ని రాజకీయ పార్టీలతో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి ● ప్రధాని మోదీకి సిఎం రేవంత్‌రెడ్డి బహిరంగ లేఖ

ప్రజాపక్షం/హైదరాబాద్

నియోజకవర్గాల పెంపు విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకుండా జాతీయ స్థాయిలో విస్తృత చర్చలు జరపాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు. అన్ని రాజకీయ పార్టీలతో అఖిల పక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీల అభిప్రాయాలు, ఏకాభిప్రాయ సాధన ద్వారానే ఇలాంటి కీలక నిర్ణయాలు తీసుకోవాలని ప్రధానికి సిఎం విజ్ఞప్తి చేశారు. ఆర్థిక సహకారం, సామాజిక, మానవ అభివృద్ధి అంశాలను తరువాయి 2లో

## తమిళనాడుకు హాని కలిగిస్తే భారీ ఉద్యమం



డీలిమిటేషన్‌పై ఏకపక్షంగా వ్యవహరిస్తే ఊరుకోం
ముఖ్యమంత్రి స్టాలిన్ హెచ్చరిక

**చెన్నై :** కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ హెచ్చరిక చేశారు. నియోజకవర్గాల పునర్విభజనలో రాష్ట్రానికి హాని కలిగించే విధంగా ఏమైనా చేసినా లేదా ఉత్తర రాష్ట్రాల రాజకీయ అధికారాన్ని అసమానంగా పెంచినా తమిళనాడును స్తంభింపజేసే భారీ ఆందోళనలు, పూర్తి స్థాయి నిరసనలు జరుగుతాయని హెచ్చరించారు. ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియను గోప్యత అలుముకుందన్న తన ఆరోపణను పునరుద్ఘాటిస్తూ, కేవలం డిఎంకెనే కాకుండా, ఏ రాజకీయ పార్టీని గానీ, ఏ రాష్ట్రాన్ని గానీ సంప్రదించకుండా బిజెపి నేతృత్వంలోని కేంద్రం ఏకపక్షంగా ముందుకు వెళ్లడానికి ప్రయత్నిస్తోందని స్టాలిన్ ఒక వీడియో సందేశంలో పేర్కొన్నారు. ఈ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ ఎలా జరగబోతోందో కూడా తమకు తరువాయి 2లో

## రేపు రెండో విడత చర్చలు?

ప్రయత్నాలు ముమ్మరం చేసిన పాక్ ప్రభుత్వం
గ్లోబల్ మార్కెట్లలో సందడి : తగ్గిన ధరలు
బంతి ఇరాన్ కోర్టులోనే ఉంది : జె.డి.వాన్స్



**ఇస్లామాబాద్:** అమెరికా–ఇరాన్ మధ్య రెండో విడత చర్చలు రేపు (ఏప్రిల్ 16) జరిగే అవకాశాలు ఉన్నాయి. ఈనేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. మొదటి విడత చర్చలు విఫలమైనప్పటికీ తమ ప్రయత్నాలు చివరివరకూ కొనసాగుతాయని పశ్చిమాసియాలో శాశ్వత శాంతికి, ఈ విషయంలో కీలక పాత్ర నిర్వహించడానికి పాకిస్థాన్ కట్టుబడి ఉందని ఆ దేశ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ సోమవారం రాత్రి అంతర్జాతీయ మీడియా వద్ద పునరుద్ఘాటించారు. ప్రతిష్ఠంభన తర్వాత కూడా తెరచే ఉంచిన దౌత్య మార్గాల ద్వారా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ఈ సానుకూల ప్రకటనతో మంగళవారం మళ్ళీ గ్లోబల్ మార్కెట్లలో సానుకూల సందడి ప్రారంభమైంది. చమురు ధరలు కూడా తగ్గుముఖం పట్టాయి. హోర్ముజ్ జలసంధి తరువాయి 2లో

లెబనాన్‌లో ఒకవైపు దాడులు మరోవైపు చర్చలు 02

### ద్వైపాక్షిక పరస్పర సహకారంపై ట్రంప్ మోదీ చర్చలు

**న్యూఢిల్లీ:** అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మంగళవారం రాత్రి ప్రధాన మంత్రి నరేంద్రమోదీతో 40 నిమిషాల సేపు ఫోన్‌లో సంభాషించినట్లు భారత్‌లో అమెరికా రాయబారి సెర్గీ గోర్ చెప్పారు. "మేం అందరం మిమ్మల్ని ప్రేమిస్తున్నాం, ఆ విషయం మీరు తెలుసుకోవాలని నేను కోరుకుంటున్నా" అనే వాక్యంతో సంభాషణ ముగిసింది. ముఖ్యంగా పశ్చిమాసియాలో సమస్యతోపాటు హోర్ముజ్ జలసంధి మూసివేత పరిణామాలు, ద్వైపాక్షిక సహకారం, భారత్‌కు ఇంధన సహకారంతోపాటు అనేక ఆర్థిక సంబంధమైన కీలక విషయాలు చర్చించినట్లు పిటిఐ వార్తాసంస్థ పేర్కొంది. హోర్ముజ్ జలసంధిలో అమెరికా దిగ్బంధన తరువాయి 2లో

## ప్రోరేటాకు వ్యతిరేకంగా దక్షిణాది నిలబడాలి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి
తమిళనాడు, కర్నాటక, కేరళ, ఎపి, పుదుచ్చేరి సిఎంలకు వేర్వేరుగా లేఖలు

ప్రజాపక్షం/హైదరాబాద్

లోక్‌సభ నియోజకవర్గాలను ప్రోరేటా పద్ధతిలో పెంచే ప్రతిపాదన దక్షిణాది రాష్ట్రాలకు నష్టం చేస్తుందని, ఈ ప్రతిపాదనకు వ్యతిరేకంగా దక్షిణాది రాష్ట్రాలు నిలబడాలని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కోరారు. ఈ మేరకు సిఎం రేవంత్ రెడ్డి మంగళవారం దక్షిణాది రాష్ట్రాలు తమిళనాడు సిఎం ఎం.కె.స్టాలిన్, కర్ణాటక సిఎం సిద్దరామయ్య, కేరళ సిఎం పినరయ్ విజయన్, ఆంధ్రప్రదేశ్ సిఎం ఎన్.చంద్రబాబునాయుడు, పుదుచ్చేరి సిఎం ఎన్.రంగస్వామి లకు వేర్వేరుగా లేఖలు రాశారు. మహిళల రిజర్వేషన్, డీలిమిటేషన్, లోక్‌సభ సీట్ల పెంపు అనే మూడు వేర్వేరు అంశాలను కలిపి ప్రజలలో గందరగోళం సృష్టిస్తున్నారని లేఖలో ప్రస్తావించారు. లోక్‌సభ సీట్లను 543 నుంచి 850కు పెంచి ప్రోరేటా పద్ధతిలో పంచితే దక్షిణ రాష్ట్రాల ప్రాధాన్యం తగ్గిపోతుందని లేఖలో రేవంత్ రెడ్డి అప్రమత్తం చేశారు. దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకునే రాష్ట్రాలు నష్టపోతూ, జనాభా ఎక్కువగా ఉన్న రాష్ట్రాలు లాభపడే పరిస్థితి వస్తుందని రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే అన్ని రాష్ట్రాలకు న్యాయం జరిగేలా హైబ్రిడ్ మోడల్‌ను పరిశీలించాలని, ఈ అంశంపై రాష్ట్రాలు ఐక్యంగా ముందుకు రావాలని ఆయన కోరారు.



## రాజ్యాంగం కల్పించిన హక్కులతో ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం

దేశంలో కులాలు, మతాల మధ్య వైషమ్యాలు పెరుగుతున్నాయ్
సామాజిక న్యాయం కావాలి : సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి

ప్రజాపక్షం/హైదరాబాద్

భారతదేశంలో అనేక కులాలు, మతాలు, వర్గాలు ఉన్నప్పటికీ, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కులతోనే ప్రజలందరూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యంతో జీవించగలుగుతున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం దేశంలో కులాలు, మతాల మధ్య వైషమ్యాలు పెరుగుతున్నాయని, సామాజిక న్యాయం రావాలని ఆయన ఆకాంక్షించారు. భారత కమ్యూనిస్టు పార్టీతో పాటు వామపక్ష పార్టీలు, ప్రజాశీల పార్టీలు అన్ని కూడా బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పరిపుష్టి చేయడం కోసం, ప్రజాస్వామ్యాన్ని కాపాడడం కోసం పోరాటాలు కొనసాగించాలని, దానికి కంకణబద్ధులమై బిజెపి నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూంభవన్‌లో మంగళవారం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, రాష్ట్ర సహాయ కార్యదర్శులు ఇ.టి.నర్సింహా, తక్కళ్లపల్లి శ్రీనివాస్, దళిత హక్కుల పోరాట సమితి జాతీయ ప్రధాన కార్యదర్శి ఎస్.నిర్మల్ కుమార్, తెలంగాణ గిరిజన సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.అంజయ్య నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజ్యాంగాన్ని ఏర్పాటు చేయడంలో, రాజ్యాంగ కమిటీకి ఛైర్మన్‌గా అనేక ప్రాంతాలను సందర్శించి, కుల వ్యవస్థను, మత వ్యవస్థను, సామాజిక న్యాయం, వెనకబాటుతనం ఇలా అన్ని తరువాయి 12లో

## నిప్పుల వర్షం

### రాష్ట్రంలో మండుతున్న ఎండలు

42 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు – పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్

ప్రజాపక్షం/హైదరాబాద్



రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ఉదయం 9 గంటల నుంచే భానుడు నిప్పులు కురిపిస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల సెల్సియస్‌కు పైగా నమోదవుతున్నాయి. వాతావరణ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, హైదరాబాద్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. మంగళవారం ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉండగా, బుధవారం ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, ఖమ్మం జిల్లాల్లో కూడా వడగాల్పులు వీచే అవకాశం ఉందని తెలిపారు. గురువారం నుంచి ఉష్ణోగ్రతలు మరింత పెరగనున్నాయని అంచనా వేస్తున్నారు. నిజామాబాద్ 42.4, ఆదిలాబాద్ 42.3, మహబూబ్ నగర్ 41, ఖమ్మం 40.4, హైదరాబాద్ 40.1 నమోదయ్యాయి. హైదరాబాద్ నగరంలోని హిమాయత్ నగర్, ముషీరాబాద్, మెట్టుగూడ ప్రాంతాల్లో 40.6 వరకు ఉష్ణోగ్రతలు నమోదవడం గమనార్హం. రాష్ట్రంలో సాధారణ స్థాయి కంటే 2 నుంచి 3 డిగ్రీలు ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా, ముఖ్యంగా కార్మికులు, వృద్ధులు, చిన్న పిల్లలు అధికంగా ప్రభావితమవుతున్నారు. ఇప్పటికే వడదెబ్బ కారణంగా రాష్ట్రవ్యాప్తంగా నలుగురు మరణించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో అధికారులు ప్రజలకు పలు సూచనలు చేశారు. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు బయటకు రావద్దని సూచించారు. వచ్చే 4 నుంచి 6 రోజుల పాటు ఉష్ణోగ్రతలు 41–42 దాటే అవకాశముండటంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ కేంద్రం అధికారులు హెచ్చరించారు.

## బిహార్ నూతన సిఎంగా సమ్రాట్ చౌదరీ



**న్యూఢిల్లీ :** బిహార్‌లో కొంతకాలంగా నెలకొన్న ఉత్కంఠకు తెరదించుతూ రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా సమ్రాట్ చౌధరీ పేరు ఖరారైంది. ప్రస్తుత ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేశారు. కాగా, శాసనసభాపక్ష సమావేశంలో, సమ్రాట్ చౌధరీ తమ నాయకుడిగా ఎమ్మెల్యేలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం లోక్‌భవన్‌లో ఆయన సిఎంగా బాధ్యతలు చేపట్టనున్నట్లుగా సమాచారం. 243 అసెంబ్లీ స్థానాలున్న బిహార్‌లో ఎన్‌డిఎకు 202 మంది సభ్యుల బలం ఉండగా, అందులో 89 మంది ఎమ్మెల్యేలతో బిజెపి అతిపెద్ద పార్టీగా కొనసాగుతోంది. నీతీశ్ కుమార్ సిఎం పదవికి రాజీనామా చేసిన నేపథ్యంలో పాట్నాలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో బిజెపి శాసనసభాపక్ష సమావేశం ఏర్పాటు చేసింది. అందులో సమ్రాట్ చౌధరీ పేరును శాసనసభా పక్ష నేతగా మరో డిప్యూటీ సిఎం విజయ్ సిన్హా ప్రతిపాదించారు. దీంతో ఎమ్మెల్యేలు అందరూ సమ్రాట్ చౌధరీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

**సిఎం పదవికి నితీశ్ రాజీనామా :** బిహార్ రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్ తన పదవికి రాజీనామా చేశారు. పాట్నాలో లోక్‌భవన్‌కు వెళ్లిన నీతీశ్‌కుమార్ బిహార్ గవర్నర్ సయ్యద్ అతా హస్నైన్‌కు రాజీనామా తరువాయి 12లో

## కనీస వేతనం పెంపు

కార్మికుల ఆందోళనకు దిగొచ్చిన యుపి ప్రభుత్వం
రూ. 3 వేల మేరకు పెంచుతున్నట్లు ప్రకటన



**లక్నో :** కార్మికుల ఆందోళనకు ఉత్తరప్రదేశ్‌లోని బిజెపి ప్రభుత్వం దిగొచ్చింది. రాష్ట్రంలో కార్మికుల కనీస వేతనాలను రూ.3వేలు వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. కనీస వేతనం పెంచాలంటూ నోయిడా, గజియాబాద్‌లోని కార్మికులు చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఈ నిర్ణయం తీసుకుంది. నోయిడా, గజియాబాద్‌లలోని నైపుణ్యం లేని కార్మికుల నెలవారీ వేతనాలు రూ.11,313 నుంచి రూ.13,690కి పెంచింది. ఇవి ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించింది. ఇతర రంగాల కార్మికులకు కూడా వేతనాలు పెంచుతున్నట్లు పేర్కొంది. అయితే, మున్సిపల్ కార్పొరేషన్లు, జిల్లాల్లో ఈ వేతన పెంపు వేరువేరుగా ఉంటుందని స్పష్టంచేసింది. ఇది తాత్కాలిక నిర్ణయం మాత్రమేనని.. వేతన మండలి సమగ్ర సమీక్ష తర్వాత దీనిపై పూర్తి నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించింది.

**మరోసారి ఆందోళనలు..**

నోయిడాలో మంగళవారం కూడా ఆందోళనలు చెలరేగాయి. తక్కువ వేతనాలకు వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తున్న తరువాయి 12లో

## సమ్మె నిర్ణయం వెనక్కి తీసుకోండి



● మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి ● ఆర్‌టిసి కార్మికులు, ఉద్యోగుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధమని వెల్లడి ● విలీనానికి సంబంధించి కమిటీ పని చేస్తుందని వాఖ్య

ప్రజాపక్షం/హైదరాబాద్

ఆర్‌టిసి కార్మికులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలనీ, ఉద్యోగుల సమస్యలను సామరస్యపూర్వకంగా చర్చల ద్వారా పరిష్కరించడానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆర్‌టిసి ప్రభుత్వంలో విలీనంతో పాటు కార్మిక సంఘాలకు సంబంధించిన అంశాలు ప్రభుత్వ పరిధిలో ఉన్నాయని, ఈ రెండు అంశాలు తప్ప మిగతా ఉద్యోగుల సమస్యలపై చర్చించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉద్యోగుల సమస్యలు వినేందుకు ఎల్లవేళలా తమ తలుపులు తెరిచి ఉంటాయని మంత్రి స్పష్టం చేశారు. ఇటీవలే తరువాయి 12లో

## అమెరికాలో యుద్ధ వ్యతిరేక ప్రదర్శన

100 మంది అరెస్టు




**న్యూయార్క్:** ఇజ్రాయెల్‌కు ఆయుధ సరఫరాలు నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ అమెరికా మన్‌హట్టన్‌లో భారీ నిరసన ప్రదర్శన జరిగింది. దీంతో పోలీసులు తీవ్రంగా స్పందించారు. 100 మంది ప్రదర్శకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. మన్‌హట్టన్ థర్డ్ ఎవెన్యూను ప్రదర్శకులు దిగ్బంధనం చేశారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి వారిని చెదరగొట్టారు. ఆ రహదారిలో రాకపోకలను పునరుద్ధరించారు. ఇజ్రాయెల్‌కు వేలాది బాంబులు,యుద్ధసామాగ్రి విక్రయాలు నిలిపివేయాలని సెనేట్ డెమొక్రటిక్ పార్టీ నాయకుడు ఛెక్ షూమర్, సెనేటగర్ గిల్లీ బ్రాండ్‌లను కోరుతూ ప్రదర్శకులు నినాదాలు చేశారు.

జియోనిస్టు వ్యతిరేక బృందమైన ''జ్యూయిష్ వాయిస్ ఫర్ పీస్' ఆధ్వర్యంలో వందలమంది ప్రదర్శకులు మన్‌హట్టన్‌లో ఉన్న ఈ ఇద్దరు సెనేటర్ల కార్యాలయాలలోకి చొచ్చుకువెళ్ళే ప్రయత్నం చేశారు. లెబనాన్‌లో యుద్ధ తీవ్రతకు, ఇరాన్‌లో దాడులకు సహకరిస్తున్నారని విమర్శిస్తూ ప్రదర్శకులు వారిని నిలదీసేందుకు వెళ్ళారు. తక్షణం యు ద్ధం ఆపాలని, ఇజ్రాయెల్‌కు ఆయుధ సరఫరా నిలిపివేయాలని, పశ్చిమాసియాలో చర్చలకు అవకాశం ఇవ్వాలని, అమెరికా బలగాలు వెనక్కు రా వాలని ప్రదర్శకులు నినాదాలు చేశారు. హోర్ముజ్ జలసంధిలో ఇరాన్ ఓడరేవుల నుండి ఎలాంటి ఆర్థిక కార్యకలాపాలు సాగనివ్వకుండా అడ్డుకునేందుకు దిగ్బంధన చర్యను ట్రంప్ ప్రారంభించడంతో ప్రదర్శకులు ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.

# వీలైనంత త్వరగా యుద్ధం ఆపాలి

- మొదటిసారి చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రకటన
- భాగస్వామ్య దేశాలన్నీ సహనం, మౌనం పాటించాలి
- పశ్చిమాసియా దేశాల సార్వభౌమత్వానికి సంపూర్ణ గౌరవమిద్దాం
- ఆటవిక దశకు వెళ్ళకుండా అంతర్జాతీయ చట్టాలు పాటిద్దాం
- చైనా నిర్మాణాత్మక పాత్ర కొనసాగిస్తుంది
- శాంతికి నాలుగు సూత్రాల ప్రతిపాదన



**బీజింగ్:** ఇరాన్ సార్వభౌమత్వంతోపాటు పశ్చిమాసియాలోని అన్ని దేశాల సార్వభౌమాధికారాన్ని సంపూర్ణంగా గౌరవించాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ పిలుపు ఇచ్చారు. 'హోర్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకల విఘాతానికి మూల కారణం సైనిక సంఘర్షణే..ఈ సమస్యను పరిష్కరించాలి, ఈ యుద్ధాన్ని తప్పనిసరిగా వీలైనంత త్వరగా ఆపాల్సిందే, ఇందులో భాగస్వాములుగా ఉన్న అన్ని దేశాలు మౌనం పాటించాలి, సహనం వహించాలి,చైనా తన నిర్మాణాత్మక పాత్ర కొనసాగిస్తుంది'' అని జిన్‌పింగ్ ప్రకటించారు. ఈ యుద్ధ సమయంలో మొదటిసారి ఒక గల్ఫ్ దేశ నాయకుడు చైనాలో పర్యటించి చర్చలు జరిపిన సందర్భంగా జిన్‌పింగ్ పైవిధంగా స్పందించారు. ఇరాన్–అమెరికా మధ్య 45 రోజుల యుద్ధం తర్వాత మొట్టమొదటిసారి ఆయన నోరు విప్పి స్పందించారు. పశ్చిమాసియాలో గల్ఫ్ దేశాల సార్వభౌమత్వం,ప్రాదేశిక సమగ్రత, భద్రతలను సంపూర్ణంగా కాపాడాలని, కోరారు.హోర్ముజ్ జలసంధిలో నౌకలు స్వేచ్ఛగా రాకపోకలు చేయడాన్ని గౌరవించాలని అమెరికాకు చైనా హితవు చెప్పారు. అంతర్జాతీయ చట్టాలకు కట్టుబడి పనిచేయాలని, పూర్వాకాలంనాటి ఆటవికరాజ్య జీవితంలోకి దిగజారిపోకుండా అంతర్జాతీయ చట్టాలను తూ.చ తప్పకుండా పాటించాలని కోరారు. ఇరాన్,రష్యాలతో చైనా అత్యంత సన్నిహిత, వ్యూహాత్మక సంబంధాలను కొనసాగిస్తున్నది. ఇన్నాళ్ళుగా జరుగుతున్న యుద్ధాన్ని చైనా మౌనంగా,నిశితంగా గమనిస్తూ వచ్చింది. తెరవెనుక తనవంతు కృషి చేస్తూ వచ్చింది. డోనాల్డ్ ట్రంప్ సోమవారం సాయంత్రం నుండీ ఇరాన్ ఓడరేవులను పూర్తిగా దిగ్బంధనం చేయడం ప్రారంభించారు. హోర్ముజ్ జలసంధి అంతర్జాతీయంగా అన్ని దేశాల వాణిజ్యానికీ అతిముఖ్యమైన రాకపోకల మార్గం కావడంతో ఇరాన్‌లో యుద్ధం ప్రపంచ సమస్యగా మారింది. అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన హోర్ముజ్ జలసంధిలో ఉమ్మడి ప్రయోజనాలు నెరవేరేందుకు వీలుగా ఈ ప్రాంతాన్ని సుస్థిరంగా,సురక్షితంగా ఉంచాల్సిన బాధ్యత అన్ని దేశాలపైనా ఉందని జిన్‌పింగ్ చెప్పారు. మంగళవారం ఆయన ఏకంగా మూడు దేశాల ముఖ్య నేతలను కలుసుకుని వారితో భేటీలు నిర్వహించి బిజీ బిజీగా గడిపారు. స్పెయిన్ ప్రధానమంత్రి పెడ్రో శాంఛెజ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ అబుధాభి యువరాజు షేక్ ఖాలెద్ బిన్ మహ్మద్ బిన్ ఖాలెద్ నహ్యాన్,రష్యా విదేశాంగమంత్రి సెర్గీ లోవరోవ్‌లతో ఆయన సమావేశాలు నిర్వహించారు. అబుధాభి యువరాజు నహ్యాన్‌తో సమావేశం సందర్భంగా పశ్చిమాసియా సమస్యలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా పశ్చిమాసియాలో శాంతికి ఆయన నాలుగు సూత్రాల ప్రతిపాదనను ముందుకు తెచ్చారు. శాంతియుత సహజీవనం,జాతీయ సార్వభౌమాధికారం,అంతర్జాతీయ చట్టబద్ధ పాలన,అభివృద్ధి సూత్రం, భద్రతా సమన్వయానికి కట్టుబడి ఉండే సూత్రాలను జిన్‌పింగ్ ప్రతిపాదించారు. వ్యక్తిగత భద్రత, మౌలిక సదుపాయాల భద్రత, పశ్చిమాసియాలోని అన్ని దేశాలలో ఉన్న వ్యవస్థలకు సమగ్ర భద్రత,రక్షణ ఉండాలన్నారు. పశ్చిమాసియా, గల్ఫ్ ప్రాంతానికి ఒక ఉమ్మడి, సమగ్ర, సహకారధోరణితో కూడిన, స్థిరమైన భద్రతా వ్యవస్థ నిర్మాణం జరగాలని ప్రతిపాదించారు. అభివృద్ధి,భద్రతకు సమన్వయ దృక్పథంతో ప్రధన ప్రాధాన్య ఇవ్వాలని, పశ్చిమాసియాలో దేశాల అభివృద్ధికి, గల్ఫ్ ప్రాంత అభివృద్ధికి భాగస్వామ్య వర్గాలన్నీ ఒక సానుకూలమైన వాతావరణాన్ని సృష్టించేందుకు కలిసి పనిచేయాలని కోరారు.

# లెబనాన్‌లో ఆగని దాడులు–మరోవైపు చర్చలు

## భేటీ రద్దుకు హెజ్బొల్లా డిమాండ్



**వాషింగ్టన్:** ఇజ్రాయెల్–లెబనాన్‌లో ఇజ్రాయెల్ భయంకరమైన దాడులు ఆగకుండా కొనసాగుతుండగా మరోవైపు శాంతి అమెరికా రాజధానిలో చర్చలకు రంగం సిద్ధమైంది. అమెరికాలో ఉన్న లెబనాన్ దౌత్యవేత్త నాదా హమాదే మోవాహ్, అమెరికాలో ఇజ్రాయెల్ దౌత్యవేత్త యెచియెల్ లీటర్, లెబనాన్‌లో అమెరికా దౌత్యవేత్త మైఖేల్ ఇస్సా ముగ్గురు చర్చల నిమిత్తం వాషింగ్టన్‌కు చేరుకున్నారు. లెబనాన్‌తో తాజాగా ఆసుపత్రిని ఇజ్రాయెల్ దళాలు ధ్వంసం చేయగా, నబలియాహ్ ప్రాంతంలో కూడా దాడులు కొనసాగాయి. ఈ యుద్ధంలో ఇప్పటివరకూ 2,020 మంది మరణించారు. మరో 1500 మంది గాయపడ్డారు. అదేవిధంగా మరో ఇజ్రాయెల్ సైనికుడు కూడా లెబనాన్‌లో మరణించాడు. వాషింగ్టన్ చర్చల్లో ముఖాముఖీ పాల్గొనేందుకు మొదట లెబనాన్ ప్రధానమంత్రి నవాఫ్ సలామ్ సిద్ధమయ్యారు. ఇజ్రాయెల్‌ను తమ భూభాగం నుండి వెళ్ళగొడతామని, అప్పటివరకూ శాంతి యత్నాలు కొనసాగిస్తామని ఆయన తొలుత చెప్పారు. కానీ ఇరాన్, హెజ్బొల్లాల నుండి తీవ్ర వ్యతిరేకత రావడంతో ఆయన వెనుకంజవేశారు. హెజ్బొల్లా ఉగ్రవాద నాయకత్వం ఈ చర్చల ప్ర క్రియను తీవ్ర వ్యతిరేకిస్తోంది. ఇజ్రాయెల్‌తో చర్చల నుండి వైదొలగాలని ఇరాన్ మద్దతుగల లెబనాన్‌లోని ఉగ్రవాద సంస్థ, రాజకీయపార్టీ ''హెజ్బొల్లా'' నాయకత్వం కోరుతున్నది. మార్చి రెండో తేదీ నుండి లెబనాన్‌లో ఇజ్రాయెల్ ప్రా రంభించిన యుద్ధం కారణంగా వేలాదిమంది మరణించారు. లెబనాన్‌ను మరో గాజాగా మార్చాలని ఐడిఎఫ్ ప్రయత్నాలు చేస్తున్న తరుణంలో ఆ దేశంతో చర్చల అవసరం లేదని హెజ్బొల్లా చెబుతున్నది. యుద్ధంవల్ల లెబనాన్‌లో చాలా తీవ్రస్థాయిలో బలహీనపడిపోయిన హెజ్బొల్లాను నిరాయుధీకరణ దిశగా నడిపించడం, ఇజ్రాయెల్ బాంబింగ్‌ను నిలిపివేయడం, లెబనాన్ నుండి ఇజ్రాయెల్ సైన్యాలను వెనక్కు పంపేయడం వంటి ఇరుపక్షాల డిమాండ్లతో ఈ చర్చలకు తెర లేచింది. హెజ్బొల్లాను నిరాయుధులను చేయాలని మొదటినుండీ ఇజ్రాయెల్ ప్రధానమంత్రి నెతన్యాహూ ప్రధాన ఎజెండాగా నిర్దేశించుకున్నారు. ఒకప్పటి సైనిక దళాల ప్రధానాధిపతి, లెబనాన్ ప్రస్తుత అధ్యక్షుడు జోసెఫ్ ఔన్ కూడా హెజ్బొల్లాను నిరాయుధులను చేయాలని పట్టుదలతో ఉన్నారు. లెబనాన్‌లో ఉన్న హెజ్బొల్లా ప్రతిపక్షం కూడా ఇరాన్ ఇస్తున్న మద్దతును వ్యతిరేకిస్తున్నది. షియా దేశం ఇరాన్ ప్రయోజనాలను కాపాడుతున్న హెజ్బొల్లా లెబనాన్‌ను కూడా యుద్ధంలో కూరుకుపోయేట్టు చేసిందని ప్రతిపక్షం విమర్శిస్తోంది. అలీ ఖమేనీ ఫిబ్రవరి 28 దాడుల్లో మరణించిన తర్వాత ఇజ్రాయెల్‌పై హెజ్బొల్లా రాకెట్ ప్రయోగాలు చేయడంతో లెబనాన్‌లోకి మార్చి రెండో తేదీన ఇజ్రాయెల్ పదాతి దళాలు ప్రవేశించి బీభత్సం సృష్టించడం ప్రారంభించాయి. ఈ నెల ఎనిమిదో తేదీన ఇరాన్‌తో అమెరికా కాల్పుల విమరణకు అంగీకరించిన రోజున ఇజ్రాయెల్ భారీస్థాయిలో విధ్వంసం సృష్టించి 300 మంది హెజ్బొల్లా,లెబనీ ప్రజలను బలి తీసుకోవడంతో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర నిరసన వ్యక్తమైంది. దీంతో లెబనాన్‌ను కూడా శాంతి ఒప్పందంలో చేర్చాలని ఇరాన్ డిమాండ్ చేయడం ప్రారంభించింది.

## చైనా–స్పెయిన్ వాణిజ్య బంధం విస్తరణ

జిన్‌పింగ్‌తో పెడ్రో శాంఛెజ్ సమావేశం

**బీజింగ్:** వాణిజ్య సంబంధాలను విస్తరించుకోవాలని చైనా–స్పెయిన్ దేశాలు నిర్ణయించాయి. చైనాలో మూడు రోజుల పర్యటన చేస్తున్న స్పెయిన్ ప్రధాన మంత్రి పెడ్రో శాంఛెజ్‌తో మంగళవారం ముఖాముఖీ చర్చల సందర్భంగా, వాణిజ్యం, న్యూ ఎనర్జీ, ఇంటెలిజెంట్ ఎకానమీ రంగాలలో ఇరు దేశాల సంబంధాలను విస్తరించాలని, క్రీడలు,విద్యా,సాంస్కృతిక, శాస్త్రపరిశోధనా రంగాలలో నిరంతర ఆదాన ప్రదానాలు కొనసాగాలని చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ కోరారు. రెండు దేశాల ప్రజలకు మేలు జరిగేవిధంగా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అభివృద్ధి చేసుకుందామని చెప్పారు. జిన్‌పింగ్‌తోపాటు ప్రధానమంత్రి లీ ఖియాంగ్‌లతో కూడా శాంఛెజ్ వరుస సమావేశం నిర్వహించారు. చైనాతో స్పెయిన్ ఆర్థిక,వాణిజ్య సంబంధాలను గతంకంటే భిన్నంగా పటిష్టం చేసుకోవడానికి ఈ పర్యటనను సద్వినియోగం చేసుకోవాలని ఆయన గాఢంగా కోరుకుంటున్నారు.

ఈ నెల 15 వరకూ ఆయన చైనాలో పర్యటిస్తారు. బహుళ ధృవ ప్రపంచంలో రాబోయేకాలంలో చైనా కీలకపాత్ర పోషించాలని స్పెయిన్ ప్రధాన మంత్రి పెడ్రో శాంఛెజ్ కోరారు. చైనాలో మూడు రోజుల పర్యటన నిమిత్తం వెళ్ళిన శాంఛెజ్ సోమవారం సింఘువా విశ్వవిద్యాలయంలో ప్రసంగించారు. యుద్ధాలను ముగించేందుకు ఉదాహరణకు పశ్చిమాసియాలో యుద్ధాలు ముగించేందుకు చైనా పెద్ద పాత్ర నిర్వహించాలని కోరారు. మంగళవారం ఉదయం పెడ్రో శాంఛెజ్ వరుసగా చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో, ప్రధాన మంత్రి లీ ఖియాంగ్‌లతో సమావేశాలు నిర్వహిస్తారు. ముఖ్యంగా చైనా పర్యటనలో నాలుగు సందేశాలను ప్రముఖంగా తెరమీదకు తీసుకురావాలని పెడ్రో శాంఛెజ్ నిర్దేశించుకున్నారు.

ప్రపంచ సమస్యలపై చైనా స్పందించి ముఖ్యపాత్ర పోషించాలని, అమెరికాను వెనక్కు నెట్టేందుకు మరింత కృషి చేయాలని, చైనా–యూరోపియన్ యూనియన్ మధ్య వాణిజ్య అసమతౌల్యం అస్థిరంగానే కొనసాగుతుందని, అంతిమంగా స్పెయిన్ ఆర్థిక సమస్యల నుండి గట్టెందుకు వీలుగా విస్తారంగా మార్కెట్ అవకాశాలు తెరవాలని శాంఛెజ్ కోరేందుకు సిద్ధపడ్డారు.

## ట్రంప్ మోదీ చర్చలు

(మొదటి పేజీ తరువాయి)

చర్యలు ప్రారంభించిన ఇరవైనాలుగు గంటల తర్వాత ఈ ఫోన్ భేటీకి ప్రాధాన్యత సంతరించుకుంది. అదీకాకుండా, మొదటి ఇరవైనాలుగు గంటల్లోనే చైనా నౌక ధీమాగా దిగ్బంధనాన్ని సవాలు చేసి జలసంధి దాటి వెళ్ళడం అమెరికా సైన్యం సిద్ధంగా లేకపోవడమేనని వార్తలు వెలువడినప్పటికీ హోర్ముజ్‌పై ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ పట్టు,ప్రభావాన్ని చాటి చెబుతున్నది. ఈ పరిస్థితుల్లో హోర్ముజ్ జలసంధిని తెరచి ఉంచాల్సిన ప్రాధాన్యత, నౌకా స్వేచ్ఛ, చమురు సమస్యల గురించి ప్రధానంగా ట్రంప్‌కు మోదీ వివరించి ఉంటారని భావిస్తున్నారు. ప్రధానంగా హోర్ముజ్ జలసంధిలో దిగ్బంధనమే వారి మధ్య సంభాషణల్లో ప్రధానాంశంగా ఉంది. ఈ ఇద్దరు నాయకులమధ్య ఈ ఏడాది ఇప్పటివరకూ దీంతో మూడుసార్లు ఫోన్ సంభాషణలు జరిగాయి. మొదట ఫిబ్రవరి రెండో తేదీన వారు వాణిజ్య ఒప్పంద చర్చల పురోగతిపై ఫోన్ సంభాషణ చేశారు. మార్చి 24న పశ్చిమాసియా పరిస్థితిపై ఒకసారి చర్చించారు. ఇప్పుడు మళ్ళీ హోర్ముజ్ జలసంధి విషయంతోపాటు వాణిజ్య ఒప్పందం వంటి కీలక ఆర్థిక అంశాలను వారు చర్చించారు.

## 850వరకు పెంపు!

(మొదటి పేజీ తరువాయి)

ఆయన ప్రతినిధి, సంబంధిత రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రతినిధి సభ్యులుగా ఉంటారు. కమిషన్‌కు సహాయ, సహకారాలను అందించేందుకు ప్రతి రాష్ట్రం నుంచి 10 మందిని సభ్యులుగా తీసుకుంటారు. ఆ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహించే ఐదుగురు లోక్‌సభ సభ్యులు, ఐదుగురు శాసనసభ సభ్యులను సంబంధిత సభల స్పీకర్లు నామినేట్ చేస్తారు.

**2011 జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ సీట్ల పెంపు**

2011 జనాభా లెక్కల ప్రకారమే లోక్‌సభ సీట్ల పెంచాలని బిల్లులో కేంద్రం ప్రతిపాదించింది. ఆ గణాంకాల ప్రకారమే ఎస్‌సి, ఎస్‌టి, మహిళా రిజర్వేషన్లు ఖరారు అవుతాయన్న కేంద్రం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ల అంశాన్ని కూడా బిల్లులో చేర్చింది. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో వీలైనంత మేరకు మూడో వంతు సీట్లను మహిళలకు కేటాయించేలా కమిషన్ చర్యలు తీసుకుంటుందని కేంద్రం తెలిపింది. ఈ సీట్లలో ఎస్సీ, ఎస్టీ మహిళలకు కూడా రిజర్వేషన్లు ఉంటాయని స్పష్టం చేసింది. రొటేషన్ విధానంలోనే రిజర్వేషన్లు అమలవుతాయని పేర్కొంది. మహిళలకు రిజర్వ్ చేసిన సీట్లను ఆయా రాష్ట్రాలు లేదా కేంద్రపాలిత ప్రాంతాల్లోని నియోజకవర్గాలకు రొటేషన్ పద్ధతిలో కేటాయిస్తారని తెలిపింది. నియోజకవర్గాల పునర్విభజనలో భౌగోళిక సమగ్ర త, పరిపాలనా సరిహద్దులు, రవాణా సౌకర్యాలు వంటి అంశాలను డీలిమిటేషన్ కమిషన్ పరిగణనలోకి తీసుకుంటుందని కేంద్రం వెల్లడించింది.

**33 శాతం మహిళా రిజర్వేషన్ల అమలే లక్ష్యం!**

కేంద్రపాలిత ప్రాంతాల శాసనసభల్లో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలును సులభతరం చేసేందుకు ఉద్దేశించిన కేంద్రపాలిత ప్రాంతాల చట్టాల సవరణ బిల్లు2026'ను కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. లోక్‌సభలో, రాష్ట్రాల శాసనసభల్లో, అలాగే ఢిల్లీ , పుదుచ్చేరి, జమ్మూ కశ్మీర్ కేంద్ర పాలిత ప్రాంతాల శాసనసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ఈ బిల్లును ఉద్దేశించారు.

ఈ బిల్లు ద్వారా అసెంబ్లీలు ఉన్న ఢిల్లీ, జమ్ముకశ్మీర్, పుదుచ్చేరికి సంబంధించిన 3 చట్టాలను సవరించనున్నారు. గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెరిటరీస్ యాక్ట్1963, గవర్నమెంట్ ఆఫ్ నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ యాక్ట్1991, జమ్ముకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం2019లో సవరణలు చేయనున్నారు. ఆయా శాసనసభల్లో నియోజకవర్గాల పునర్విభజన సహా 33 శాతం మహిళా రిజర్వేషన్ల అమలే లక్ష్యంగా ఈ సవరణలుచేయనున్నారు.

## రెండో విడత చర్చలు?

(మొదటి పేజీ తరువాయి)

ఎలాగైనా తెరచుకుంటుందన్న ఆశలు సన్నగిల్లిన సమయంలో రెండో విడత చర్చల ప్రకటన మార్కెట్లకు ఊపిరిపోశాయి. బ్రెంట్ క్రూడాయిల్ ధర బ్యారెల్‌కు 97 డాలర్లకు తగ్గింది. ముందురోజు సోమవా రం పాకిస్థాన్ అత్యవసర మంత్రివర్గ సమావేశంలో, శాంతి సాధనకు ఇప్పటివరకూ చేసిన కృషిని ప్రధానమంత్రి షరీఫ్ వివరించారు. చర్చల్లో పురోగతి సాధించామని సంతృప్తి ప్రకటించారు. నిర్మాణాత్మకమైన ఫలితాలుత వచ్చాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పశ్చిమాసియాలో యుద్ధ భయాలను ఈ చర్చలు తొలగించాయని, ప్రపంచ ఆర్థిక అనిశ్చితిమధ్య శాంతి వాతావరణా న్ని ఈ చర్చలు సృష్టించాయని చెప్పారు. ఓస్లో, జెనీవా ఒప్పందాలు,గుడ్ ఫ్రైడే ఒప్పందాలు వంటి చరిత్రాత్మకమైన ఒప్పందాలన్నీ కుదిరి అమలు కావడానికి అనేక సంవత్సరాలు పట్టిందని, కానీ, రెండు శత్రుదేశాలమధ్య పాకిస్థాన్ చర్చల ద్వారా బ్రహ్మాండమైన ముందడుగు వేయించిందని షరీఫ్ చెప్పారు.

ఇరాన్–అమెరికా మధ్య ఏప్రిల్ ఎనిమిదో తేదీన కాల్పుల విరమణ ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ఈనెల 21వ తేదీతో అంటే మరో ఏడు రోజుల్లో ముగిసిపోతుం ది. ఈ లోపే రెండో విడత సమావేశం జరగాలని పాకిస్థాన్ ప్రయత్నం చేస్తోంది. పైగా సమస్యల పరిష్కారానికి కేవలం కొన్ని అంగుళా ల దూరంలో ఉన్న సమయంలో అమెరి కా ప్రతినిధులే చర్చలను కుప్పకూల్చేశారని ఇరాన్ విదేశీ వ్యవహారాలమంత్రి అబ్బాస్ అరాఘ్చి ఆదివారం సాయంత్రం విమర్శలు చేశారు. కేవలం ఒక్క సమావేశంలోనే చర్చలు ముగిసి ఒప్పందం కుదురుతుందని తాము ఆశించలేదని, అలాంటి అంచనాలతో ఇస్లామాబాద్ చర్చలకు వెళ్ళలేదని ఆయన సానుకూల ప్రకటన చేశారు. చర్చలకు ఇంకా తలుపులు తెరచే ఉన్నాయని అరాఘ్చి సానుకూల ప్రకటనలు చేస్తూ ఉండగా, ఇరాన్ చర్చలకు వచ్చినా రాకపోయినా తమకు పెద్దగా నష్టం లేదని ట్రంప్ నిర్లక్ష్యపూరిత ప్రకటన చేశారు. ఇరాన్ అణుకార్యక్రమం, హోర్ముజ్ జలసంధి ప్రధానాంశాలుగా ఏప్రిల్ 11న చర్చల్లో ప్రతిష్టంభన ఏర్పడింది. ఒక ఒప్పందానికి రాకుండానే ఎవరి దారిన వారు వెళ్ళిపోయాఆరు. ఇరాన్ అణు కార్యక్రమాన్ని ఇరవై సంవత్సరాలపాటు ఆపేయాలని అమెరికా డిమాండ్ చేయగా, కేవలం ఐదు సంవత్సరాలు మాత్రమే విరామం ఇచ్చేందుకు మహ్మద్ బాఘెర్ ఘాలిబాఫ్, అబ్బాస్ అరాఘ్చి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఇందుకు అమెరికా ప్రధాన ప్రతినిధి, ఆ దేశ ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్,స్టీవ్ విట్‌కాఫ్,జెరెడ్ కుష్నెర్ అంగీకరించలేదు.ఒప్పందం కుదరాలంటే ''ప్రస్తుతం బంతి ఇరాన్ కోర్టులోనే ఉంది, మరిన్ని చర్చలు జరుగుతాయా?లేదా? అనే నిర్ణయం వారిదే'' అని జె.డి.వాన్స్ మంగళవారం సరికొత్త ప్రకటన చేశారు. భవిష్యత్ చర్చల నిర్ణయం వారిపైనే ఆధారపడి ఉందని అన్నారు. మొదటి విడత చర్చల్లో చాలా వరకూ ప్రగతి సాధించామని కూడా అన్నారు. ఈ పరిస్థితుల్లో పాకిస్థాన్ ప్రధానమంత్రి షరీఫ్, ఉప ప్రధానమంత్రి–విదేశీవ్యవహారాలమంత్రి ఇషాక్ దార్, ఆ దేశ సర్వసైన్యాధిపతి, ఫీల్డ్ మార్షల్ ఆసిమ్ మునీర్ కలిసి ఎలాగైనా రెండోసారి వైరివర్గాలను చర్చల బల్ల దగ్గరకు తీసుకువచ్చేందుకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని 'ద ఎక్స్‌ప్రెస్ ట్రిబ్యూన్' పేర్కొంది. పాకిస్థాన్‌సహా టర్కీ,ఈజిప్టు నాయకులు చేస్తున్న ప్రయత్నాలు,ఇరాన్ సానుకూల సంకేతాలను బట్టి ఈ వారంలోనే ఖచ్చితంగా చర్చలు జరిగే వాతావరణం కనిపిస్తోంది. పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమై ఇప్పటికే 45 రోజులు గడిచాయి. హోర్ముజ్ జలసంధిని తెరిచేందుకు ట్రంప్ ఇచ్చిన గడువు మరో రెండు గంటల వ్యవధిలో ముగిసిపోతుందన్న సమయంలో రెండు వారాల కాల్పుల విరమణకు ట్రంప్ అంగీకరించారని ఏప్రిల్ 8వ తేదీన పాకిస్థాన్ ప్రధాన మంత్రి షెహబాజ్ షరీఫ్ ప్రకటించారు. ఆ తర్వాత ఏప్రిల్ 11న ఇస్లామాబాద్‌లో ప్రారంభమైన చర్చలు 21గంటలపాటు కొనసాగాయి.

**ఇజ్రాయెల్–హెజ్బొల్లా దాడులు**

మరోవైపు ఉత్తర ఇజ్రాయెల్‌లో మంగళవారం ఉదయం హెజ్బొల్లా సైనికులు రాకెట్ దాడులు చేశారు. దీంతో సర్వత్రా సైరన్ మోతలు మోగాయి. ప్రజలు సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మరోవైపు లెబనాన్‌లోని బింట్ జెబైల్‌లో ఇజ్రాయెల్ భీకర ఘర్షణలు కొనసాగుతున్నాయి.ఇజ్రాయెల్ దళాలు బహుముఖ దాడులు చేసినప్పటికీ ముందంజ వేయడంలో విఫలమయ్యాయి. ముందుకు సాగుతున్న ఐ.డి.ఎఫ్ దళాలను లక్ష్యంగా చేసుకుని వందలకొద్దీ డ్రోన్లు, రాకెట్లతో దాడులు చేస్తున్నట్లు హెజ్బొల్లా పేర్కొంది. అమెరికా నాయకత్వంలో వాషింగ్టన్‌లో తలపెట్టిన చర్చలు రద్దుచేయాలని, ఇరాన్‌తో పాటే లెబనాన్‌లో కూడా కాల్పుల విరమణను అమలు చేయాలని హెజ్బొల్లా నాయకుడు నయీమ్ ఖాసెమ్ మరోవైపు డిమాండ్ చేస్తున్నారు.ఈ డిమాండ్లు యుద్ధ విస్తృతికి సంకేతాలు ఇస్తున్నాయి. ఈ ప్రాంతంలో గాజా తరహాలోనే దీర్ఘకాలిక అస్థిరత,హింస కొనసాగుతుందని ప్రజల్లో భయాందోళనలు పెరుగుతున్నాయి.

## భారీ ఉద్యమం

(మొదటి పేజీ తరువాయి)

తెలియదని, ప్రతిపాదిత రాజ్యాంగ సవరణకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి వివరణ ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ ప్రక్రియను ఇంత గోప్యంగా ఉంచడం వెనుక తీవ్రమైన ప్రమాదం పొంచి ఉందన్న అనుమానం మరింత బలపడుతుందని, దక్షిణాది రాష్ట్రాల ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారని ఆయన అన్నారు. ఈనెల 16న జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాన్ని ప్రస్తావిస్తూ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో బలవంతంగా ఏర్పాటు చేశారని స్టాలిన్ విమర్శించారు. ఈ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్‌పై రాజ్యాంగ సవరణను బలవంతంగా ఆమోదింపజేయాలని చూస్తోందని ఆరోపించారు. తమిళనాడుతో సహా దక్షిణ రాష్ట్రాలపై కేంద్రం తన నిర్ణయాన్ని బలవంతంగా రుద్దాలని చూస్తోందని ఆయన పరోక్షంగా పేర్కొన్నారు. డీలిమిటేషన్‌ను హడావిడిగా ఆమోదింపజేయడానికి చేస్తున్న ఈ ప్రయత్నం, బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై చేస్తున్న దారుణమైన దాడి అని, అంతకంటే మించి, ఇది రాష్ట్రాల హక్కులపై ప్రత్యక్ష దాడి అని స్టాలిన్ అన్నారు. తమిళనాడుకు హాని కలిగించే విధంగా గానీ, ఉత్తర రాష్ట్రాల రాజకీయ బలాన్ని అసమానంగా పెంచే విధంగా గానీ ఏదైనా చేస్తే, తమిళనాడులో తాము మౌనంగా ఉండబోమన్నా రు. తమిళనాడు స్తంభించిపోతుందని ద్రవిడ పార్టీ అధినేత హెచ్చరించారు.'తమిళనాడు పూర్తి శక్తితో తన నిరసనను నమోదు చేస్తుంది. ప్రతి కుటుంబం వీధుల్లోకి వస్తుంది. తమిళనాడు ముఖ్యమంత్రిగా నా నాయకత్వంలో ఒక భారీ ఆందోళనను నిర్వహిస్తాము' అని అన్నారు. ఇది ఎన్నికల సమయం కాబట్టి, అందరి దృష్టి వేరే చోట ఉంటుంది కదా అని ఢిల్లీలో నిశ్శబ్దంగా నియోజకవర్గాల పునర్విభజన చేయవచ్చని భావించరాదని డిఎంకె అధినేత అన్నారు. అలాంటి ఆలోచన చేయవద్దని, తాను కేవలం తమిళనాడు ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా ఒక గొప్ప ఉద్యమమైన 'ద్రవిడ మున్నేట్ర కజగం' (డిఎంకె) నాయకుడిగా మాట్లాడుతున్నానని స్టాలిన్ పేర్కొన్నారు. 'మీరు ఇంతకు ముందెన్నడూ చూడని ఒక తమిళనాడును ఇకపై చూడబోతున్నారు. 1950లు, 1960ల నాటి డిఎంకె స్ఫూర్తిని భారతదేశం మరోసారి వీక్షించబోతోంది. దీనిని ఒక బెదిరింపుగా పొరబడకండి. ఇది ఒక హెచ్చరిక. ఒకవేళ మీరు దీనిని బెదిరింపుగానే భావించినా సరే, మాకు దానితో సంబంధం లేదు. అవును, ఇది తమిళనాడు నుండి జారీ చేయబడిన ఒక హెచ్చరిక. ఎన్నికలు, అధికారంలో ఉండటం తమకు ద్వితీ య ప్రాధాన్యతలేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జనాభా పెరుగుదలను నియంత్రించాలని కేంద్ర ప్రభుత్వం తమిళనాడును కోరినప్పుడు, రాష్ట్రం దానికి కట్టుబడి నడుచుకుంది. తమను కోరిన విధంగా నడుచుకున్నందుకు ఇప్పుడు మాకు లభించిన శిక్ష ఇదేనా? దక్షిణ భారత రాష్ట్రాలకు ఎటువంటి నష్టం వాటిల్లదని పార్లమెంటులో ప్రధానమంత్రి స్పష్టమైన హామీ ఇవ్వాలని తాము డిమాండ్ చేశాము. కానీ, ఇప్పటికీ ఎటువంటి స్పందనా రాలేదన్నారు. వివిధ పార్టీలకు చెందిన ఎంపిలు ప్రధానమంత్రిని కలిసేందుకు సమయం ఇవ్వాలని డిఎంకె కోరింది, కానీ ఆ అభ్యర్థనను కూడా తిరస్కరించారు. తాము చెప్పిన వాటన్నింటినీ విస్మరించి, కేవలం డిఎంకెనే కాకుండా మరే ఇతర రాజకీయ పార్టీని గానీ, ఏ రాష్ట్రాన్ని గానీ సంప్రదించకుండానే, వారు ఏకపక్షంగా ముందు కు సాగడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

# చర్చలు జరపాలి

(మొదటి పేజీ తరువాయి)

పరిగణనలోకి తీసుకోకుండా ప్రోరేటా పద్ధతిలో సీట్ల పెంపు చేస్తే దేశ ఫెడరల్ సమతుల్యత దెబ్బ తింటుందని సిఎం పేర్కొన్నారు. వికసిత్ భారత్ లక్ష్య సాధనకు అన్ని ప్రాంతాల సమాన ప్రాతినిథ్యం దేశానికి అత్యంత కీలకమని పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం సిఎం రేవంత్ రెడ్డి ప్రధాని మోదీకి ఒక లేఖ రాశారు. దేశ ప్రజాస్వామ్య భవిష్యత్తుపై ప్రభావం కలిగించే అంశమైనందున బాధ్యతతో అత్యవసరంగా లేఖ రాసినట్లు తెలిపారు.

**మహిళల రిజర్వేషన్, పునర్విభజన, లోక్‌సభ సీట్ల పెంపు కలిపి గందరగోళం**

ప్రస్తుతం మహిళల రిజర్వేషన్, పునర్విభజన, లోక్‌సభ సీట్ల పెంపు అనే మూడు వేర్వేరు అంశాలను ఒకదానితో ఒకటి ముడిపెట్టి ప్రజలలో గందరగోళం సృష్టిస్తున్నారని, అవి పూర్తిగా వేర్వేరు విషయాలని స్పష్టం చేశారు. మహిళల రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తుందని సిఎం తెలిపారు. ప్రస్తుతం ఉన్న 543 లోక్‌సభ సీట్లలోనే 33శాతం మహిళల రిజర్వేషన్‌ను యథాతథంగా వెంటనే అమలు చేయాలని, అన్ని రాష్ట్ర అసెంబ్లీలలో కూడా అమలు చేయాలని కోరారు. మహిళల రాజకీయ సాధికారత కేవలం చట్టపరమైన మార్పు మాత్రమే కాదు, అది ప్రజాస్వామ్యానికి ఒక నైతిక అవసరమని సిఎం పేర్కొన్నారు. పునర్విభజనకు సంబంధించి గతంలో కూడా సీట్ల సంఖ్య పెంచకుండా కేవలం నియోజకవర్గాల సరిహద్దులను మార్చుతూ డిలిమిటేషన్ నిర్వహించినట్లు గుర్తు చేశారు. ఇప్పుడు కూడా దేశవ్యాప్తంగా అలాంటి ప్రక్రియను చేపట్టవచ్చని తెలిపారు. లోక్‌సభ సీట్లను 850కు పెంచే ప్రతిపాదన అసలైన వివాదాస్పద అంశమని పేర్కొన్నారు. ప్రస్తుత సీట్లను పెంచి వాటిని ప్రోరేటా పద్ధతిలో కేటాయించే ఆలోచనపై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళల రిజర్వేషన్‌కు పూర్తి మద్దతు ఇవ్వటంతో పాటు, సీట్ల సంఖ్య పెంపు లేకుండా డిలిమిటేషన్‌కు పూర్తి మద్దతు ఇస్తామని తెలిపారు. జనాభా లేదా ప్రోరేటా పద్ధతిలో లోక్‌సభ సీట్ల పెంపు ప్రతిపాదనను అనేక రాష్ట్రాలు, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించబోవని తెలిపారు. ప్రోరేటా పద్ధతిలో అమలు చేస్తే దేశంలో తలెత్తబోయే పరిణామాలపై ఆందోళన వ్యక్తం చేశారు. 1970ల నుంచి దేశం జనాభా నియంత్రణ విధానంపై దృష్టి పెట్టినప్పటికీ, రాష్ట్రాల వారీగా జనాభా నియంత్రణ అమలు జరిగిన తీరు భిన్నంగా ఉందన్నారు. జనాభాలో తేడాల వల్ల జాతీయ ఐక్యతపై ప్రభావం పడే ప్రమాదాన్ని గుర్తించి, ఇందిరా గాంధీ, అటల్ బిహారి వాజ్‌పాయ్ వంటి నాయకులు ఈ అంశాన్ని ఒక్కోసారి 25 సంవత్సరాల పాటు వాయిదా వేసినట్లు తెలిపారు.

**దక్షిణ రాష్ట్రాలపై పడే ప్రభావాన్ని కేంద్రం విశ్లేషించలేదు**

సీట్ల పెంపుతో దక్షిణ రాష్ట్రాలపై పడే ప్రభావాన్ని కేంద్రం పూర్తిగా విశ్లేషించలేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, పుదుచ్చేరి, కేరళ రాష్ట్రాలు దశాబ్దాలుగా జనాభా స్థిరీకరణ, ఆరోగ్యం, మానవ అభివృద్ధి రంగాల్లో కృషి చేశాయని తెలిపారు. ఇవన్నీ జాతీయ ప్రాధాన్యాలకు అనుగుణంగా చేపట్టిన చర్యలని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రతిపాదనతో ఈ రాష్ట్రాలన్నీ నిర్మాణాత్మకంగా నష్టపోతాయని, రాజకీయంగా బలహీనపడే పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు. ప్రోరాటా మోడల్ కేవలం గణాంకాల మార్పుగా కాకుండా, రాజకీయ అసమతుల్యతకు దారి తీస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రాలకు నిధుల పంపిణీలో ఇప్పటికే పక్షపాతం, వివక్ష ఉన్నట్లు తెలిపారు. బీహార్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాలు ఎక్కువ నిధులు పొందుతుంటే, తెలంగాణకు తక్కువ నిధులు వస్తున్నాయని ఉదాహరణగా చెప్పారు. ఇది దక్షిణాదిఉత్తరాది అసమానతకు సంకేతమని పేర్కొన్నారు.

**రాజకీయంగా అన్యాయం జరుగుతుంది**

ఇప్పటి వరకు జరుగుతున్న నిధుల వివక్షకు అదనంగా ఇప్పుడు నియోజకవర్గాల పెంపు కారణంగా దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయంగా అన్యాయం జరుగుతుందని సిఎం తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలు దేశ ఆర్థిక వ్యవస్థకు గణనీయంగా సహకరించినప్పటికీ, పార్లమెంట్‌లో వారి ప్రాధాన్యం తగ్గిపోతుందని, జనాభా పెరుగుదల ఎక్కువగా ఉన్న ఉత్తరాదిమధ్య ప్రాంత రాష్ట్రాలు లాభపడతాయని సిఎం వివరించారు. అభివృద్ధిలో పాలుపంచుకున్న రాష్ట్రాలకు శిక్ష పడుతుందని, జనాభా పెరిగిన రాష్ట్రాలకు ప్రోత్సాహకంగా ఉంటుందని పేర్కొన్నారు. ఇది అంకెల విషయం కాదని, దేశ సమగ్రత, సమానత్వం, న్యాయానికి సంబంధించిన ప్రాథమిక అంశమని స్పష్టం చేశారు. దక్షిణ రాష్ట్రాలు జాతీయ ఆదాయానికి నిరంతరం సహకరిస్తూ, సుపరిపాలన, అభివృద్ధి ప్రమాణాలు కొనసాగిస్తున్నాయని తెలిపారు. ఈ కృషిని పట్టించుకోకుండా దేశ ఐక్యతపై ప్రతికూల ప్రభావం చూపుతుందని అన్నారు.

**ప్రోరేటా మోడల్‌ను దక్షిణ రాష్ట్రాలు అంగీకరించవు**

ప్రోరేటా మోడల్‌ను దక్షిణ రాష్ట్రాలు అంగీకరించవని, ఈ అంశంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉత్పన్నమవుతుందని, అందరికీ న్యాయం జరిగేలా ఒక స్థిరమైన పరిష్కారం అవసరమని సిఎం రేవంత్ రెడ్డి సూచించారు. హైబ్రిడ్ మోడల్ ఒక ప్రత్యామ్నాయంగా ఉంటుందని సిఎం సూచించారు. అందరి ప్రాతినిధ్యంతో పాటు అన్ని రాష్ట్రాల సహకారాన్ని ఈ మోడల్ సమతుల్యం చేస్తుందని వివరించారు. సుప్రీంకోర్టు సూచించిన 50 శాతం 50 శాతం విధానాన్ని ఉదాహరణగా ప్రస్తావించారు. హైబ్రిడ్ మోడల్ ప్రకారం, కొత్తగా పెంచే సీట్లలో సగాన్ని ప్రోరేటా పద్ధతిలో, మిగతా సగాన్ని జిడిపిలో రాష్ట్రాల ఆర్థిక భాగస్వామ్యం (జిఎస్‌డిపి), అభివృద్ధి ప్రమాణాల ఆధారంగా కేటాయించాలని సూచించారు.

హైబ్రిడ్ మోడల్ ద్వారా అభివృద్ధి చెందిన రాష్ట్రాలు నష్టపోకుండా ఉండటంతో పా టు, ప్రజాస్వామ్య ప్రాతినిధ్య సూత్రం అమలవుతుందన్నారు. ఈ అంశంపై విస్తృత స్థాయిలో చర్చలు జరిపి, అన్ని రాష్ట్రాలు మరియు రాజకీయ పార్టీలతో కలిసి ఒక ఏకాభిప్రాయానికి రావాలని కోరారు. 'భారతదేశ బలం భిన్నత్వంలో ఏకత్వం. ఇలాంటి కీలక నిర్ణయాలు ఆ ఏకత్వాన్ని బలోపేతం చేసేలా ఉండాలి. దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ అందరికీ న్యాయం చేసే పరిష్కారాన్ని కనుగొంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాం' అని సిఎం తెలిపారు.



తమిళనాడు తల్లి నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తల్లి గ్రామపంచాయతీలో జరిగిన సభలో మాట్లాడుతున్న సిపిఐ జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, కూటమి సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి టి.రామచంద్రన్

# మహిళా రిజర్వేషన్ల ముసుగులో
# దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం అన్యాయం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం ప్రతిపాదించిన ప్రొరేటా ప్రకారం నియోజకవర్గాల పెంపు జరిగితే దక్షిణాది రాష్ట్రాలు నష్టపోవడమే కాకుండా ఎస్‌సి, ఎస్‌టి, మహిళల సీట్ల సంఖ్య తగ్గి ఆవర్గాలు నష్టపోతాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అంతిమ లక్ష్యం రాజ్యాధికారం సాధించడమే అనే డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచనలకు విఘాతం కలుగుతున్న సందర్భంలో దళితులు, మేధావులు ఈ విషయంపై ఆలోచనలు చేయాలని పిలుపునిచ్చారు. భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, ధనసరి అనసూయ సీతక్క, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, వాకిటి శ్రీహరి, టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్‌కుమార్ గౌడ్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు ట్యాంక్‌బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం ప్రసంగిస్తూ పురుషులతో సమానంగా మహిళలకు ఓటు హక్కు కల్పించి, సమాజంలో సమాన విలువ, గౌరవం కల్పించిన నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు. మహిళా రిజర్వేషన్లతో నియోజకవర్గాల పెంపును ముడిపెట్టి కలగాపులగం చేయాలని బిజెపి ప్రయత్నిస్తుందని, మహిళా రిజర్వేషన్ల ముసుగులో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం చేసే ప్రయత్నం జరుగుతోందని సిఎం హెచ్చరించారు. జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పెంపు అని మొదట ప్రస్తావించారని, కానీ, అభివృద్ధి చెందిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని అభ్యంతరం వ్యక్తం చేస్తే దామాషా ప్రకారం 50 శాతం



పెంచుతామని చెబుతున్నారన్నారు. ఆ ప్రాతిపదికన ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య అంతరాలను పెంచుతుందని, దక్షిణాదిలో సీట్లు తగ్గడమే కాకుండా ఎస్‌సి, ఎస్‌టి మహిళలకు రిజర్వుడు సీట్లు తగ్గుతాయని అన్నారు. అసలు ఏ లెక్కన దక్షిణాది కోటాను తగ్గిస్తారని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ల పెంపుపై మాకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. చెప్పిన మాటపై నిలబడే ప్రభుత్వం మాదని, చెప్పిన మాట ప్రకారం ఎస్‌సి ఉపకులాల వర్గీకరణ చేసి చూపించిన రాష్ట్రం దేశంలో తెలంగాణ ఒక్కటే అని పేర్కొన్నారు. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యమని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పిన మాటలు ఆచరణలోకి రావాలంటే మన సీట్లను మనం సాధించుకోవాలని, అప్పుడే మన హక్కుల కోసం మాట్లాడగలమని, దీనిపై మేధావులు ఆలోచన చేయాలని కోరారు. దళితులు, గిరిజనులు, మైనారిటీలు, మహిళలకు సమాన అవకాశాలు కల్పించవచ్చని మార్గదర్శకం చేసిన మహానాయకుడు అంబేద్కర్ అని పేర్కొన్నారు. విద్య ఒక్కటే అన్ని సమస్యల నుంచి మనల్ని విముక్తి చేస్తుందని, జీవితాల్లో వెలుగులు నింపుతుందని, సమాజంలో సరైన గౌరవం దక్కుతుందని బలంగా విశ్వసించారని, అంబేద్కర్ ఆలోచనే ప్రజాపాలన విధానం అని తెలిపారు. రక్తం చిందించకుండా శాంతితో యుద్ధాన్ని గెలవొచ్చని మహాత్మగాంధీ ప్రపంచ దేశాలకు చాటిచెబితే, ఆ దేశాన్ని ప్రపంచ దేశాలకు ఆదర్శంగా పరిపాలించవచ్చని నిరూపించిన వారు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అని, ఈ దేశానికి మహాత్మాగాంధీ, అంబేద్కర్ రెండు కళ్లలాంటి వారని సిఎం అన్నారు. భారత రాజ్యాంగంలో అంబేద్కర్ జోడించిన ఆర్టికల్ 3 ద్వారానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలే ముందు భాగంలో నిలిచి పోరాటం చేశారని, ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసేలా చేసిన గద్దరన్న, మారుమూల పల్లెల్లో జయ జయహే తెలంగాణను మారుమోగించిన అందెశ్రీ లను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. దళిత, గిరిజన సామాజిక వర్గానికి మంత్రిపదవులు, ఇతర పదవులు, అధికారులకు ప్రాధాన్యత విషయాల్లో గత ప్రభుత్వాలకు, ప్రజాప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతను పోల్చుకోవాలని చెప్పారు. ప్రజా ప్రభుత్వంలోనే అత్యధిక ప్రాధాన్యత దక్కిందని అనేక ఉదాహరణలు చెప్పారు. కులాల మధ్యన విభజన జరుగుతుందని, సమాజంలో మరింతగా అంతరాలు పెరుగుతున్నాయని ఆలోచన చేసి ప్రతి నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణం చేపట్టామన్నారు. దేశానికి భవిష్యత్తును అందించే దళిత, గిరిజన, మైనారిటీ వర్గాల పేదలకు నాణ్యమైన విద్య అందడం లేదని, నాణ్యమైన విద్యను అందించడానికి అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం అన్ని రకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లలో అత్యధికంగా దళితులకు ఇచ్చామని సిఎం తెలిపారు.
67 వేల ప్రభుత్వ ఉద్యోగాలు నియమిస్తే అందులో 87 శాతం ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీలకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. సివిల్ సర్వీసెస్‌లో ప్రోత్సహించాలని రాజీవ్ గాంధీ అభయహస్తం కింద ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. ఒకవైపు అప్పులు, తప్పులను సవరిస్తూనే రాష్ట్రంలో పరిపాలనను చక్కబెడుతూ ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అన్ని వర్గాలకు సంక్షేమం, అభివృద్ధి అందించాలన్న మంచి లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని వెల్లడించారు. ఈ ప్రభుత్వం మనది, ప్రజల కోసం అందిస్తున్న ప్రజాపాలనను కాపాడుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని ముఖ్యమంత్రి కోరారు. కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఉత్సవ నిర్వహణ కమిటీ కోకన్వీనర్లు సుదర్శన్ బాబు, అలిబిలి మహేందర్, వైస్ చైర్మన్లు మేదరి రోజా రాణి, బైరి వెంకటేశం, బైండ్ల శ్రీనివాస్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానం

● ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ● రాజ్యాంగ నిర్మాతకు డిప్యూటీ సిఎం, మంత్రుల ఘన నివాళి ఆకట్టుకున్న పర్యాటక ప్రదర్శనలు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పాలన నిర్వహిస్తున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బిఆర్.అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఆదివారం పివి మార్గ్‌లోని 125 అడుగుల భారీ విగ్రహం వద్ద రాష్ట్ర ప్రభుత్వం తరపున ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, టిపిసిసి అధ్యక్షులు బి.మహేష్ కుమార్ గౌడ్ తదితరులు బాబాసాహెబ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం సమానత్వం, సామాజిక న్యాయం ప్రాతిపదికన అంబేద్కర్ రచించిన రాజ్యాంగమే దేశానికి దిక్సూచి అని కొనియాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా పర్యాటక, పురావస్తు, భాషా సాంస్కృతిక శాఖలు, బుద్ధవనం ప్రాజెక్టు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రదర్శన స్టాళ్లను ఉప ముఖ్యమంత్రి, మంత్రులు ప్రారంభించారు. పర్యాటక రంగంలో తెలంగాణ వైభవాన్ని చాటిచెప్పేలా రూపొందించిన ఈ ప్రదర్శన సందర్శకులను విశేషంగా ఆకట్టుకుంది. రాష్ట్ర సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించేలా భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో పలు కళారూపాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, టిజిటిడిసి ఎండి గౌతమి, భాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు నర్సింహారెడ్డి, హెరిటేజ్ డైరెక్టర్,ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ పాత్ర మరువలేనిది

## రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** భారత రాజ్యాంగ రచనలో అంబేద్కర్ పాత్ర మరువలేనిదని, అలాగే అణగారిన వర్గాలకు రిజర్వేషన్లు కల్పించిన గొప్ప వ్యక్తి అని రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ జి.నిరంజన్ కొనియాడారు. ఎలాగైతే ఎస్‌సి, ఎస్‌టిలకు రిజర్వేషన్ కల్పించారో, అదే విధంగా బిసిలకు రిజర్వేషన్లు పొందుపరిచే అంశాన్ని నేడు పరిశీలించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.




రాష్ట్ర బిసి కమిషన్ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా చైర్మన్ జి.నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, రంగు బాల లక్ష్మి , అసిస్టెంట్ సెక్రటరీ మనోహర్, డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్ రావుతో పాటు కార్యాలయ సిబ్బంది అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.
ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ చట్టసభలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేసే సందర్భంలో బిసి మహిళలకు కూడా రిజర్వేషన్ కల్పించాలని కోరారు.

# నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ అసత్య ప్రచారం

## కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ అసత్య ప్రచారాలు చేస్తుందని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు మోదీ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇది దేశ ప్రజాస్వామ్యానికి కొత్త శక్తినిస్తుందని తెలిపారు. నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న విమర్శల్లో వాస్తవం లేదని ఆయన అన్నారు. ఏ రాష్ట్రానికి సీట్లు తగ్గవని, జనాభా ప్రాతిపదికన శాస్త్రీయంగా సీట్ల పెంపు ఉంటుందన్నారు. ఆర్థిక సూచీ(జిఎస్‌డిపి) ఆధారంగా సీట్ల పంపిణీ జరగాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిపాదన రాజ్యాంగ విరుద్ధమని కిషన్ రెడ్డి విమర్శించారు. ఇలాంటి వ్యాఖ్యలు ప్రాంతాల మధ్య విభేదాలు సృష్టించేలా ఉన్నాయన్నారు. షాబానో కేసు మొదలుకొని కేరళ, అస్సాంలలో మహిళా నాయకులకు జరిగిన అన్యాయాల వరకు కాంగ్రెస్ ద్వంద్వ వైఖరి అవలంభిస్తుందన్నారు. 2026 తర్వాత జరిగే సెన్సస్ ఆధారంగా డిలిమిటేషన్ ప్రక్రియ రాజ్యాంగబద్ధంగా జరుగుతుందన్నారు.

# భారత కార్మిక హక్కుల రూపశిల్పి అంబేద్కర్

## ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్



**ప్రజాపక్షం/హైదరాబాద్:** కార్మికుల పని భద్రతా చర్యలతో సహా అనేక కీలకమైన సంస్కరణలను ప్రవేశపెట్టి, పని పరిస్థితులలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిన భారత కార్మిక హక్కుల రూపశిల్పి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ తెలిపారు. హైదరాబాద్ హిమాయత్‌నగర్‌లోని సత్యనారాయణ రెడ్డి భవన్ వద్ద మంగళవారం భారత రత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతిని ఎఐటియుసి, ఎఐవైఎఫ్‌లు ఘనంగా నిర్వహించాయి. కార్యక్రమంలో ఎస్.బాలరాజ్, ఎఐటియుసి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ యూసుఫ్, ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, కార్యదర్శి బి.వెంకటేశం, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, ఎఐవైఎఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్లేకంటి శ్రీకాంత్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఆర్.బాలకృష్ణ తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మహమ్మద్ యూసుఫ్ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ దేశంలోని కార్మికుల సంక్షేమం కోసం తీసుకువచ్చిన కీలకమైన సంస్కరణలను, చట్టాలను కేంద్రంలోని నిరంకుశ మోదీ ప్రభుత్వం తుంగలో తొక్కి నేడు కార్పొరేట్ అనుకూల 4 నూతన కోడ్‌లను తీసుకువచ్చి కార్మికుల హక్కులను కాలరాసిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. పాత కార్మిక చట్టాలను తిరిగి అమల్లోకి తీసుకురావడానికి కార్మికలోకం బలమైన పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఎం.నరసింహ మాట్లాడుతూ భారతదేశంలో కార్మిక సంక్షేమం, కార్మిక చట్టాల అమలుకు అంబేద్కర్ చేసిన కృషిని దేశ కార్మిక వర్గం ఎప్పటికీ గుర్తుంచుకుంటుందన్నారు. కమతం యాదగిరి మాట్లాడుతూ పని ప్రదేశంలో కార్మికుల పని గంటలకు అనుగుణంగా వారికి చెల్లించాల్సిన కనీస వేతనాలు చెల్లించే చట్టాన్ని తీసుకురావడానికి బి.ఆర్.అంబేద్కర్ కృషి చేశారని గుర్తు చేసారు. నిర్లేకంటి శ్రీకాంత్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కుల ఆధారిత వివక్షను నిర్మూలించడానికి విద్య, సమానత్వంతో పాటు రాజ్యాంగ హక్కులను సమర్థించడం ద్వారా యువతకు సాధికారత కల్పించారని తెలిపారు. కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు పి.వెంకటయ్య, బొడ్డుపల్లి కిషన్, చెట్టుకింది శ్రీనివాస్, సిహెచ్.జంగయ్య, ఎఐవైఎఫ్ నాయకులు కాంపల్లి కళ్యాణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌టిసి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ప్రధాన ధ్యేయం

## అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆర్‌టిసి ఎండి వై.నాగిరెడ్డి



**ప్రజాపక్షం/హైదరాబాద్:** భారతదేశం ప్రపంచంలోనే అత్యంత బలమైన ప్రజాస్వామ్య దేశంగా నిలవడానికి అంబేద్కర్ అందించిన అత్యున్నత రాజ్యాంగమే కారణమని ఆర్‌టిసి ఎండి వై.నాగిరెడ్డి అన్నారు. ప్రతి పౌరుడికి సమాన హక్కులు, అవకాశాలు కల్పించి, రాజ్యాంగ రక్షణ అందించిన మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిజిఎస్‌ఆర్‌టిసి) మంగళవారం ఆర్‌టిసి కళాభవన్‌లో ఘనంగా నిర్వహించింది. ఈ వేడుకల్లో ఆర్‌టిసి వైస్ చైర్మన్, ఎండి వై. నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని, జ్యోతి ప్రజ్వలన చేసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు (ఇడిలు) సిహెచ్. వెంకన్న, ఖుస్రో షా ఖాన్, రాజశేఖర్, సాల్మన్, ఫైనాన్షియల్ అడ్వైజర్ విజయపుష్ప తదితరులు పాల్గొని అంబేద్కర్‌కు అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఎండి వై.నాగిరెడ్డి మాట్లాడుతూ ఒక సమాజం ఎంత పురోగతి సాధించిందనేది ఆ సమాజంలోని మహిళలు సాధించిన అభివృద్ధిని బట్టే తాను కొలుస్తానన్న అంబేద్కర్ మాటలను ప్రతి ఒక్కరూ మనసా వాచా స్మరించుకోవాలని గుర్తు చేశారు. సంస్థలో పనిచేస్తున్న సిబ్బంది సంక్షేమం పట్ల మేనేజ్‌మెంట్ ఎల్లప్పుడూ సానుకూలంగా ఉందని నాగిరెడ్డి స్పష్టం చేశారు. కార్మికులు, సిబ్బంది ఎవరూ కూడా అనవసర ఆందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, సిబ్బంది సమస్యలను పరిష్కరించడమే సంస్థ యొక్క ప్రధాన ధ్యేయమని ఆయన ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడి సి.నర్మద, సిటిఎం ఎం, సి శ్రీధర్, సిపిఎం ఉషా దేవి, సిఇ(ఐటి) శ్రీదేవి, రంగారెడ్డి ఆర్ఎం శ్రీలత, ఎస్‌సి, ఎస్‌టి యూనియన్ చైర్మన్ రాజయ్య నాయక్‌తో పాటు పలువురు ఆర్ఎంలు, అధికారులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు సముచిత గౌరవం ఇచ్చిన ఘనత ప్రధాని మోదీదే

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కేవలం రాజ్యాంగ రచయిత మాత్రమే కాదని, సామాజిక న్యాయం, బడుగు, బలహీన వర్గాల సాధికారత కోసం జీవితాంతం పోరాడిన మహానుభావుడు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉన్న అసమానతలు తగ్గించే మార్గాన్ని అంబేద్కర్ చూపించారన్నారు. కాంగ్రెస్ పార్టీ చరిత్ర పొడవునా అంబేద్కర్‌ను అవమానిస్తూనే వచ్చిందని విమర్శించారు. గతంలో అంబేద్కర్ ఎన్నికల్లో పోటీ చేసినప్పుడు కాంగ్రెస్ అడ్డుకుందని, ఆయనకు భారతరత్న ఇవ్వడంలో కూడా జాప్యం చేసిందన్నారు. ప్రధాని మోదీ అధికారంలోకి వచ్చాకే అంబేద్కర్ జీవితానికి సంబంధించిన ఐదు ప్రదేశాలను 'పంచతీర్థాలు'గా అభివృద్ధి చేసి ఆయనకు తగిన గౌరవం ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగ పుస్తకాన్ని చేతిలో పట్టుకోవడం కాదు, అందులోని ఆశయాలను మనసులో పెట్టుకొని ఆచరించాలన్నారు.

# దేశాభివృద్ధిలో కాంగ్రెస్ కీలకం



## పిసిసి ఛీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు భట్టి, పొంగులేటి

**ప్రజాపక్షం/ ఖమ్మం:** దేశ అభివృద్ధిలో కాంగ్రెస్ కీలకమని. దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన కాంగ్రెస్ అనంతరం సుదీర్ఘ పాలనలో దేశాని అన్ని విధాల అభివృద్ధి చేసిందని కాంగ్రెస్ నేతలు పేర్కోన్నారు. కాంగ్రెస్ జిల్లా కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం మంగళవారం కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరిగింది. ప్రమాణ స్వీకారానికి ముందు కాంగ్రెస్ జెండాను మహేష్‌కుమార్ గౌడ్ ఆవిష్కరించగా నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలువేసి నివాళులర్పించారు. ఈ సంద్భంగా జిల్లా అధ్యక్షులు లోతి సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో మహేష్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందన్నారు. సామాన్యులను సైతం దేశ ప్రధానులుగా మంత్రులుగా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ సూచన మేరకు కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నిర్మాణపరంగా మరింత పటిష్ట పరిచేందుకు నూతన కార్యవర్గం కృషి చేయాలన్నారు. కుల సర్వేచేసి సామాన్య ప్రజల స్థితి గతులను తెలుసుకుని సంక్షేమ కార్యక్రమాలని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం రాష్ట్రాని అప్పుల్లో ముంచిందని అయినా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూనే వినూత్న కార్యక్రమాలతో రాష్ట్రాని పురోగమణం వైపు నడిపిస్తున్నామని అన్నారు. విపక్షాలు అనవస ఆరోపణలు చేస్తున్నాయని ఆయన తెలిపారు. రెడెన్యూ శాఖ మంత్రి పొగులేటి శ్రీనివాసరెడ్డి మాటాలడుతే కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలన్నారు. బిఆర్‌ఎస్ మాటలను ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ విజయ పరంపరను ఎవరు అడ్డుకోలేరని ఆయన తెలిపారు. వేదుకగా జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపి రఘురాం రెడ్డి, శాసన సభ్యులు రాందాస్ నాయక్ , రాఘుమయి, కార్పొరేషన్ చైర్మన్లు నాగేశ్వరరావు, నాయుడు, సత్యనారాయణ తదితరులు పాల్గోన్నారు.

# ప్రభుత్వ రంగాల పరిరక్షణే అంబేద్కర్‌కు ఘనమైన నివాళి

## ఎఐడిఆర్ఎం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎస్.నిర్మల్

**ప్రజాపక్షం/హైదరాబాద్:** భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జన్మదినోత్సవం సందర్భంగా ఆ మహనీయుని ఆశయాలను మననం చేసుకొని, అంకితం కావలసిన జాతీయ వేడుక అని ఎఐడిఆర్ఎం జాతీయ ప్రధాన కార్యదర్శి వివిఎస్.నిర్మల్ అన్నారు. అంబేద్కర్ ఆశయాల్లో ప్రభుత్వరంగ సంస్థల నిర్వహణ చాలా ముఖ్యమైందని, సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయాన్ని సాధించాల్సిన భారత దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రభుత్వ రంగ సంస్థలు వెన్నెముక వంటివని, వాటిని నాశనం చేయడానికి నరేంద్ర మోదీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం పగబట్టిందని చెప్పుకొచ్చారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి వివిఎస్ నిర్మల్, మారుపాక అనిల్ కుమార్, జేరిపోతుల కుమార్, కె.బాబులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వివిఎస్. నిర్మల్ మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థలో సరళీకరణ విధానాన్ని చేపట్టిన కేంద్ర ప్రభుత్వం 1991 నుండి పెట్టుబడుల ఉపసంహరణ పేరుతో కొన్ని ప్రభుత్వరంగ సంస్థల్లోని వాటాలను 24 శాతం, 49 శాతం, 74 శాతం చొప్పున ప్రైవేట్ కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకొంటూ వస్తోందన్నారు.



# బిజెపి నేతల ఆరోపణలకు ఎలాంటి విలువ లేదు

## కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలకు, ముఖ్యంగా తెలంగాణకు జరిగే అన్యాయాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నిస్తున్నారని, అది జీర్ణించుకోలేకనే బిజెపి నేతలు ఆయన్ని వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. గాంధీ భవన్‌లో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుడూ బిజెపి నేతల ఆరోపణలకు ఎలాంటి విలువ లేదని కొట్టిపారేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై వస్తున్న భూ దందాల ఆరోపణల్లో వాస్తవం లేదని, గతంలో తనపై కూడా ఇలాంటి ఆరోపణలు చేశారని, అయితే ఎలాంటి ఆధారాలు చూపించేకపోయారని ఎద్దేవా చేశారు. ఆ తర్వాత కూడా తనను ఎక్కడో ఒకచోట ఇరికించాలని తెగ ట్రై చేశారని కానీ, సాధ్యం కాకపోవడంతో చాలా నిరాశ చెందారని అన్నారు. సమస్యల ప్రాతిపదికన చర్చించకుండా కేవలం బురదజల్లడమే లక్ష్యంగా బిజెపి నేతలు వ్యవహరిస్తున్నారని, ఇది సరికాదని ఆయన హితవు పలికారు. రేవంత్ రెడ్డి చేస్తున్న పోరాటం రాష్ట్ర ప్రయోజనాల కోసమేనని, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆయనకు అండగా ఉంటాయని జగ్గారెడ్డి పునరుద్ఘాటించారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన భూములను ఇతరులకు కేటాయించిందని, అవసరమైతే హరీష్ రావు చేసిన పనులను బయటపెడతానని హెచ్చరించారు. పటాన్‌చెరు ప్రాంతంలో జరిగిన దందాలపై కూడా వివరాలు చెబుతానన్నారు. సీతక్క సెల్‌ఫోన్ అవినీతి ఆరోపణలను ఖండించిన ఆయన, టెండర్ లేకుండా ఫోన్లు కొనడం సాధ్యం కాదని, బిఆర్‌ఎస్ నేతలకు కామన్ సెన్స్ లేదని విమర్శించారు. కోమటిరెడ్డి బ్రదర్స్ ఇద్దరూ మంత్రివర్గంలో ఉండడంలో తప్పులేదని, రాజగోపాల్ రెడ్డిని కూడా చేర్చాలని సిఎం వద్ద చెబుతానన్నారు. సోషల్ మీడియాపై విమర్శలు చేస్తూ, దానిని నియంత్రించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం పెరిగిపోయిందని జగ్గారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.



## సబ్బండ వర్గాల దార్శనికుడు అంబేద్కర్

### ఎమ్మెల్యే బాలునాయక్

**ప్రజాపక్షం/దేవరకొండ :** మహామేధావి, కోట్లాది బ్రతుకుల్లో భరోసాగా ఆకలి కడుపుల్లో అన్నం మెతుకై భారత రాజ్యాంగాన్ని రచించి భారత రత్న డా. బిఆర్ అంబేద్కర్ జీవితం స్ఫూర్తి దాయకం అని దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పట్టణంలోని డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఆర్డివో రమణారెడ్డి, డిఎస్పి శ్రీనివాస్‌రావు, ఏఎస్‌డబ్ల్యూవో కరుణశ్రీ, కౌన్సిలర్‌లు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, సర్పంచ్‌లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## విశ్వమానవుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషి చేసి న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు మరువలేనివని ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుసేన్ కొనియడారు..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం రిజిస్ట్రార్ ఆచార్య కొప్పుల అంజిరెడ్డితో కలిసి పాల్గొని వారి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి, ఎస్‌టి సెల్ డైరెక్టర్ డాక్టర్ ప్రేమ్సాగర్, డాక్టర్ మారం వెంకటరమణారెడ్డి, డాక్టర్ సంధ్యారాణి, డాక్టర్ దోమల రమేష్, డాక్టర్ అనిత కుమారి, ఆనంద్, మచ్చేందర్,పండరయ్య,అమరేందర్, సరిత, బేగ్, శ్రీహరి, తదితర అధ్యాపకులు అధికారులు విద్యార్థులు పాల్గొన్నారు.




## ఎఐఎస్ఎఫ్, ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/చండూరు :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఏఐఎస్ఎఫ్ ,ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. చండూరు మండల కేంద్రంలోని సిపిఐ కార్యాలయం మాదగోని నర్సింహ్మా భవనంలో బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు లెనిన్ , ఎఐవైఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గడ్డం నవీన్ , వైఎఫ్ మండల అధ్యక్షుడు కొన్‌రెడ్డి సాయి కుమార్, ఎస్ఎఫ్ మండల కార్యదర్శి కురుపాటి పరమేష్ , ఇరిగి ప్రవీణ్ , శ్రీకాంత్ ,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



## మహోన్నత వ్యక్తి బి.ఆర్ అంబేద్కర్

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట :** బడుగు, బలహీన వర్గాల వారికి రాజ్యాంగాన్ని నిర్మించి, మనిషి జీవితంలో మార్పు తెచ్చిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన జయంతి ఉత్సవాల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విద్యాభ్యాసం నుండి కుల వివక్షత ఎదుర్కొన్నారని, అలాంటి వివక్షతను తొలగించాలన్న ఆలోచనతో చాలా మార్పులు తెచ్చారని తెలిపారు. ప్రజాసంక్షేమం, ప్రజా అభివృద్ధికి హక్కులు కల్పించే లక్ష్యంతో బడుగు, బలహీన వర్గాల వారికి సమాన హక్కులు సాధించాలన్న ధ్యేయంతో రాజ్యాంగాన్ని నిర్మించిన అంబేద్కర్‌కు మనము రుణపడి ఉంటామని ఉద్బోధించారు. వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ కొప్పుల వేణారెడ్డి, ఆర్‌టిఓ జయప్రకాష్ రెడ్డి, ఎస్‌సి సంక్షేమ అధికారి కొల్లి లత, మున్సిపల్ కమీషనర్ హన్మంత రెడ్డి, వైస్ చైర్మన్ షఫీఉల్లా, జిల్లా అధికారులు, వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే దేశానికి శ్రీరామరక్ష

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** అంబేద్కర్ అందించిన రాజ్యాంగమే దేశానికి శ్రీరామరక్ష అని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది, మాజీ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, కౌన్సిలర్ బండారు మంగమ్మ వెంకన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని 9వ వార్డు అంబేద్కర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆవిష్కరించి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నివర్గాలకు సమన్యాయం చేస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా గొప్ప రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన మహానుభావుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇందుశ్రీ, ఎలిమినేటి అభినయ్, తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి, దుబ్బాక సుదర్శన్, కొచ్చర్ల శివ, అనుములపురి నవీన్ జానీ, రాజు పాల్గొన్నారు.

# అంబేద్కర్ రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు

### అందుకే అభివృద్ధి
### మంత్రి కోమటిరెడ్డి

**ప్రజాపక్షం/నల్లగొండ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ద్వారానే చిన్న రాష్ట్రాలు వచ్చాయని, అందువల్లనే అభివృద్ధి సాధ్యమైందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా కేంద్రంలోని మర్రిగూడ బైపాస్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డిఇఒ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,విద్య కోసం ఎంతో కృషి చేసిన అంబేద్కర్ ను స్ఫూర్తిగా తీసుకొని జిల్లాలో విద్యాభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని, బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలను 13 కోట్ల రూపాయలతో అభివృద్ధి చేయడమే కాకుండా,ఇంటర్ జూనియర్ కళాశాలను అభివృద్ధి చేయడం జరిగిందని, మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం జరిగిందని, అంబేద్కర్ స్ఫూర్తితో అందరూ చదువుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్,నల్లగొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, విశాంత ఐఏఎస్ అధికారి చోల్లేటి ప్రభాకర్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్,స్థానిక సంస్థల ఇన్చార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, అడిషనల్ ఎస్పీ రమేష్ జ్జిల్లా అధికారులు,వివిధ దళిత సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

**అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్**

**మిర్యాలగూడ :** భారత రాజ్యాంగ నిర్మాత 135వ జయంతి వేడుకలను ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, డిసిసి అధ్యక్షుడు పున్నా కైలాష్‌నేతలు పాల్గొనగా వారితో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాజీవ్‌భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి, బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధికారుల, అన్ని కుల సంఘాల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు, రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల నాయకులు, అంబేద్కర్ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో...**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ సాధించేందుకు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నల్లమోతు సిద్దార్థలు అన్నారు. మంగళవారం 135వ జయంతి సందర్భంగా పట్టణంలోని రెడ్డికాలనీలోని బిఆర్ఎస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సాగర్ రోడ్డులో, చర్చిరోడ్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు, అంబేద్కర్ సంఘం నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని సర్వశిక్ష అభియాన్ జిల్లా ఫైనాన్స్ మేనేజర్ మాలోతు బాలాజీనాయక్, ఎంఇవోలు ధీరావత్ ధర్మానాయక్, వెంకన్ననాయక్, లక్ష్మణ్‌నాయక్‌లు అన్నారు.



మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో బాలునాయక్, కొర్ర కృష్ణకాంత్‌నాయక్, మాలోతు దశరథనాయక్, బాషానాయక్, సేవియానాయక్, వెంకట్రామ్‌నాయక్, తావురియానాయక్, సీనియర్ జర్నలిస్టులు ఖాజా హమీదుద్దీన్, ఎండి.అస్లాం, చేగొండి మురళీయాదవ్, నాగయ్య, సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

**అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్...**
**సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు**

అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఆయన వెంట మండల కార్యదర్శి అంజనపల్లి రామలింగం, జిల్లా యాదగిరి, సభ్యులు జగన్, బంటు రాజేశ్వరి, లింగంపల్లి సైదమ్మ, భాస్కర్ల పరమేష్, దేవి వరప్రసాద్, మణి, యశ్వంత్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**మున్సిపల్ కార్యాలయంలో..** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి మున్సిపల్ చైర్‌పర్సన్ సుధాబాలకృష్ణ పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. సమసమాజ స్థాపన కోసం అంబేద్కర్ చేసిన కృషి ఎనలేనిదన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీషనవీన్, కమిషనర్ జె.శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

**బిసి సంఘం ఆధ్వర్యంలో...**పార్టీలకతీతంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలందరు ఏకమై ఓట్లు వేసుకున్నప్పుడే డాక్టర్ బిఆర్.అంబేద్కర్‌కు అసలైన నివాళి అని బిసి జెఎసి పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని బిసి బాలికల వసతిగృహంలో, బిసి బాలుర వసతిగృహంలో, గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో కుమ్మరికుంట్ల సుధాకర్, సత్యప్రకాశ్‌నాయుడు, మంజుల, చేగొండి మురళీయాదవ్, బంటు సైదులు, శ్రీవాణి, దుర్గా, వెన్నెల, స్వాతి, సంజన, శ్రీజ, మోక్ష, నాగయ్య, నాగార్జున్, శ్రీకాంత్, దాసు, హరి, వెంకటేష్, లక్ష్మణ్, జీవన్, పవన్, అజయ్, సాయి, వంశీ పాల్గొన్నారు.












## రాజ్యాంగాన్ని కాపాడుకుందాం, మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడుదాం

### సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి

**ప్రజాపక్షం/దేవరకొండ :** రాజ్యాంగ పరిరక్షణ కోసం ఉద్యమించాలని, డా. బిఆర్ అంబేద్కర్ ఇచ్చిన స్ఫూర్తితో ప్రభుత్వ రంగాన్ని కాపాడుకోవడం కోసం పోరాటాలకు సిద్దం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పల్లా పర్వత్‌రెడ్డి భవన్‌లో సిపిఐ ఆధ్వర్యంలో డా. బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నర్సింహారెడ్డి మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించిన మహనీయులు అంబేద్కర్ అని సబ్బండ వర్గాల ప్రజలకు హక్కులు పంచిన సమ సమాజ స్వాప్నికుడిగా, భారత రాజ్యాంగానికి రూపకల్పన చేసిన మహా మేధావి అంబేద్కర్ అని ఆయన అన్నారు. అంబేద్కర్ దార్శనికత మూలంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు రాజ్యాంగ బద్దింగా సాధ్యమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దేప సుదర్శన్‌రెడ్డి, సహాయ కార్యదర్శి రామస్వామి, పట్టణ కార్యదర్శి ఆంజనేయులు, మండల కార్యవర్గ సభ్యులు రంగారెడ్డి, వెంగలయ్య, మైనోద్దిన్, వీరస్వామి, వెంకటయ్య, బుచ్చయ్య, సలేశ్వర్, పాండు, కృష్ణయ్య, సైదులు, రఘుమరెడ్డి, రవి, బక్కయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా ఉద్యమాలకు ప్రజల విరాళాలు అవసరం

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పబ్బు వీరస్వామి

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరుగుతున్న ఉద్యమాలకు ప్రజలు ముందుకు వచ్చి విరాళాల రూపంలో సహకరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి కోరారు. ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని బస్టాండ్, సతీష్ నగర్ ప్రాంతాల్లో పార్టీ నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రజల నుండి విరాళాలు సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల వల్ల సామాన్య ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, ప్రైవేటీకరణ విధానాలు ప్రజల జీవన విధానాన్ని దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజల హక్కుల కోసం పోరాడే కమ్యూనిస్టు పార్టీకి ప్రజల మద్దతు అత్యవసరమని తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతు సహాయం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ముండ్ల ముత్యాలు, ఎం. నందం, బాసాని వెంకటయ్య,సీతారాములు, మదర్, పుట్టల సుజాత, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## డిండి పిహెచ్‌సిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలి

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తూం బుచ్చిరెడ్డి

**ప్రజాపక్షం/డిండి :** డిండి మండల కేంద్రంలోని ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు తూం బుచ్చిరెడ్డి ప్రభుత్వాని డిమాండ్ చేశారు. మంగళవారం ఖానాపూర్ గ్రామంలో నిర్వహించినటువంటి ఇంటింటికి సిపిఐ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన విరాళాల సేకరణలో పాల్గొని ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుంటూ ప్రజలు సిపిఐ ఉద్యమాల నిధికి చేయూత నివ్వాలని అన్నారు. జిల్లా కేంద్రానికి 100కిలోమీటర్ల దూరంలో ఉన్నటువంటి డిండి మండల కేంద్రం శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్నప్పటికీ అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రిలో సౌకర్యాలు లేక మండలంలోని ప్రజలు ప్రమాదానికి గురైతే తగిన చికిత్స లేకపోవడంతో మార్గం మధ్యలోనే ప్రాణాలు పోతున్నాయని, శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై డిండిలో ఉన్నటువంటి ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను 100 పడకల ఆసుపత్రిగా మార్చి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మైనోద్దిన్, సిపిఐ మండల సహాయ కార్యదర్శి విజేందర్‌రెడ్డి, లచ్చయ్య, గ్రామశాఖ కార్యదర్శి చిన్న జంగయ్య, అంజయ్య, శ్రీను, జంగయ్య, మైనోద్దిన్, వెంకటయ్య, రాజేందర్‌రెడ్డి, రమేష్, వెంకటయ్య, శ్రీను, భారతమ్మ, ఎల్లమ్మ, శ్రీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయ సాధనే లక్ష్యంగా సంక్షేమ పాలన : ప్రభుత్వ విప్ బీర్ల

**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కలలుగన్న సమసమాజ స్థాపన కోసం తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య స్పష్టం చేశారు. ఆదివారం యాదగిరిగుట్టలో జరిగిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని వివరించారు. దేశంలోని ప్రతి పౌరుడికి సమాన హక్కులు కల్పించేలా అంబేద్కర్ అందించిన అద్భుతమైన రాజ్యాంగం నేడు దేశానికి రక్షాకవచంగా నిలిచిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంద శంకర్, యాదగిరిగుట్ట చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట రాయుళ్ళ పట్టివేత

**ప్రజాపక్షం/రామన్నపేట :** తుమ్మలగూడెం గ్రామశివారులో ఉన్న మూసి వాగు దగ్గర మంగళవారం పేకాట ఆడుతున్నారన్న సమాచారం రాగా వెంటనే ఎస్ఐ డి.నాగరాజు ఆదేశానుసారం ఎం.వెంకటేశ్వర్లు హెడ్ కానిస్టేబుల్, రైటర్ స్వామి నాయక్ మధు కానిస్టేబుల్‌లతో కలిసి మూసి వాగు దగ్గర కెళ్ళి చూడగా అక్కడ తుమ్మల గూడెం గ్రామానికి చెందిన 1.మేకల నరేష్ తండ్రి గణేష్, 2..జిట్ట బొయిన రవి, 3.కొమ్మగొని సంజీవ, 4.ఎర్వ సాయి, 5.పబ్బు అశోక్, 6.వడ్లకొండ మల్లేష్, 7.పుంటికూర శంకరయ్య అందరు కలిసి పేకాట ఆడుతుండగా పోలీసువారు వారిని పట్టుబడిచేసి వారి వద్ద నుండి రూ.9,050 నగదు, 6 మొబైల్ ఫోన్లను, 4 సెట్ల పెకముక్కలను స్వాధీనం చేసుకొని అక్కడనే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి.నాగరాజు తెలిపారు.

## చల్లూరు అక్రమ మైనింగ్‌తో నాకు సంబంధం లేదు

### ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**ప్రజాపక్షం/యాదాద్రి:** రాజాపేట మండలం చల్లూరు గ్రామంలోని సర్వే నెంబర్ 322లో ఉన్న క్రషర్‌కు తనకు సంబంధం ఉందని వస్తున్న ఆరోపణలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తీవ్రంగా ఖండించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఎక్కడ అక్రమ మైనింగ్ జరుగుతున్నా అధికారులు తక్షణమే స్పందించి అరికట్టాలని ఆయన మైనింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా రాజాపేట తదితర మండలాల్లో అక్రమ కార్యకలాపాలు సాగుతున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని, వీటిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని శక్తులు సోషల్ మీడియాలో అధికార కాంగ్రెస్ పార్టీ నాయకులపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని, ప్రజల నుంచి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఇటువంటి దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని విమర్శించారు. ఒకవేళ నాయకులకు అక్రమ మైనింగ్‌తో సంబంధం ఉంటే ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. నిరాధారమైన ఆరోపణలు చేస్తూ సోషల్ మీడియాలో అసత్యాలు ప్రచారం చేసే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య హెచ్చరించారు.

## సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు దేశ ప్రజలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. సమానత్వం సామాజిక న్యాయం, హక్కుల కోసం అంబేద్కర్ చేసిన పోరాటం అమోఘమని అన్నారు. ప్రస్తుతం దేశంలో సామాజిక



అసమానతలు ఇంకా కొనసాగుతున్నాయని అంబేద్కర్ చూపిన బాటలో పోరాటాలు కొనసాగించాల్సిన అవసరం ఉందని, రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి సిపిఐ కార్యకర్త సిద్ధంగా ఉండాలని సిపిఐ నేతలు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు చిలివేరు అంజయ్య, కలకొండ సంజీవ, పట్టణ సహాయ కార్యదర్శి పందుల యాదగిరి, సర్పంచ్ ముత్యాల అంజయ్య, తోకల రాంరెడ్డి,ఈద మల్లయ్య, ఎర్రోళ్ల లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చూపిన బాటలో నడవాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం :** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రపంచ మేధావి భారతరత్న డా.భీమ్‌రావు అంబేద్కర్ 135వ జయంతి అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ సిపిఐ, కాంగ్రెస్, బిఆర్ఎస్, ప్రజా సంఘాలు ప్రతినిధులు పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. సామాజిక న్యాయం సమానత్వం విద్య ద్వారా సాధికారత సాధించాలని ఆయన ఆలోచనలు నేటికీ సజీవంగానే ఉన్నాయని తెలిపారు. దళితుల బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చూపిన మార్గంలో నడవవలసిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. యువత ఆయన చూపిన సిద్ధాంతాలను ఆచరణలోకి తీసుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య,స్థానిక సర్పంచ్ ఉపల విజయలక్ష్మి లింగస్వామి, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, బి ఆర్ఎస్ మండల అధ్యక్షుడు నరి నరసింహ, బిసి సంఘం నాయకుడు గణం నరసింహ, సిపిఐ జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, బల్లెం రామస్వామి, మందుగుల శీను,సర్పంచ్ ముత్యాల అంజయ్య, మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గాలిబ్, గుండమల సతీష్, ధరణి సాయిలు, మహేశ్వరం సంజీవ, యువజన సంఘాల నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

### విద్వేషపూరిత ఆలోచనలతో బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు

# రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నాయ్

**రాష్ట్ర యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్న వాగ్దానాన్ని నెరవేర్చడంలో టిఎంసి విఫలం : రాహుల్‌గాంధీ**



**రాయ్‌గంజ్/మాల్దా:** ఎన్నికలు జరగనున్న పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ మంగళవారం రెండు విధాలుగా విమర్శల వర్షం కురిపించారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లు తమ విద్వేషపూరిత ఆలోచనలతో రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నాయని ఆరోపించారు. అదే విధంగా రాష్ట్ర యువతకు ఉద్యోగాలు కల్పిస్తామన్న వాగ్దానాన్ని నెరవేర్చడంలో అధికార టిఎంసి విఫలమైందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం రాయ్‌గంజ్, మాల్దాలలో ఎన్నికల ర్యాలీలలో రాహుల్ ప్రసంగించారు. మమతా బెనర్జీ ప్రభుత్వం వాగ్దానం చేసిన నిరుద్యోగ భృతి కోసం బెంగాల్‌లో 84 లక్షల మంది యువత దరఖాస్తు చేసుకున్నారని గాంధీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఐదు లక్షల మందికి ఉద్యోగాలు ఇస్తామని వాగ్దానం చేశారు. కానీ 84 లక్షల మంది యువత నిరుద్యోగ భృతి కోసం దరఖాస్తు చేసుకున్నారన్నారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లను లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు లక్ష్యంగా చేసుకుని ఆ రెండు సంస్థలు తమ విద్వేషపూరిత ఆలోచనలతో రాజ్యాంగాన్ని నాశనం చేస్తున్నాయని, ఓట్ల దొంగతనానికి పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (సర్)ను గాంధీ 'రాజ్యాంగ విరుద్ధంగా అభివర్ణించారు. బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్‌లకు అవకాశం దొరికినప్పుడల్లా రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఆరోపణలు చేస్తున్నాయని ఆయన ఆరోపించారు. ఎన్నికల్లో గెలవడానికి బిజెపి మతం, కులం పేరిట ఒక వర్గాన్ని మరో వర్గానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతోందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత, సర్ కింద ఓటర్ల జాబితా నుండి తప్పుగా తొలగించబడిన వారి పేర్లను తిరిగి చేర్చుతామని రాహుల్ హామీనిచ్చారు. దేశవ్యాప్తంగా బిజెపిని తృణమూల్ కాంగ్రెస్ ఎదుర్కోలేదని పేర్కొంటూ, కాషాయ శిబిరానికి వ్యతిరేకంగా నిలబడి ఓడించగల ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని ఆయన అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో నిరుద్యోగానికి టిఎంసియే కారణమన్నారు. టిఎంసి బెంగాల్‌లోని అన్ని పరిశ్రమలను మూసివేసి, సిండికేట్ల ద్వారా రాష్ట్రాన్ని నడుపుతోందని విమర్శించారు. కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం బెంగాల్‌కు రావలసిన రూ. 2 లక్షల కోట్లు ఇవ్వలేదని, అలాగే ఎంఎన్‌ఆర్‌ఇజిఎ కింద రాష్ట్రానికి నిధులు కూడా అందకుండా చేసిందని ఆరోపిస్తూ, అవినీతి విషయంలో టిఎంసి కూడా ఏమాత్రం వెనుకబడి లేదని కాంగ్రెస్ నాయకుడు అన్నారు. భారతదేశం, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరిన నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై పరోక్ష విమర్శలు చేశారు. ఇది చిన్న, మధ్య తరహా పరిశ్రమల మూసివేతకు దారితీస్తుంది, తద్వారా భారతదేశంలో ఉద్యోగ నష్టానికి కారణమవుతుందన్నారు. వివాదాస్పద ఎప్‌స్టీన్ ఫైల్స్‌కు సంబంధించిన 35 లక్షల పత్రాలు ఇంకా బహిర్గతం కాలేదని, వాటికి సంబంధించిన కీలకం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేతిలో ఉందని గాంధీ పేర్కొన్నారు. భారత–అమెరికా వాణిజ్య ఒప్పందంపై ప్రధానమంత్రిని తీవ్రంగా విమర్శిస్తూ, 'ప్రధాని మోదీ నియంత్రణ ట్రంప్ చేతుల్లో ఉంది' అని గాంధీ వ్యాఖ్యానించారు. ఈ ఒప్పందం బెంగాల్‌తో సహా దేశ ప్రజలకు, కార్మికులకు, రైతులకు, చిన్న వ్యాపారులకు హాని కలిగిస్తుందని ఆయన ఆరోపించారు. ప్రధాని మోదీ దేశ వ్యవసాయ రంగాన్ని అమెరికాకు తెరిచి చూపారని, తద్వారా అమెరికా తన వ్యవసాయ ఉత్పత్తులను భారతదేశంలో విక్రయించుకునేందుకు అనుమతి ఇచ్చారని ఆయన ఆరోపించారు. భారతదేశ వ్యవసాయ రంగం సర్వనాశనమవుతుంది. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందంలో మోదీ భారతదేశాన్ని అమ్మేశారు. ఆయన 'దేశభక్తుడు' కాదు, 'దేశద్రోహి' రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. వాషింగ్టన్ ఒత్తిడికి తలొగ్గి భారతదేశ ఇంధన భద్రతను అమెరికా చేతికి అప్పగించారని కూడా కాంగ్రెస్ నాయకుడు మోదీ ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ఒక దేశ బలం దాని డేటా భద్రతపైనే ఆధారపడి ఉంటుందని, కాబట్టి డేటా భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొంటూ... మోదీ ప్రభుత్వం భారతదేశ డేటాను అమెరికాకు అప్పగించిందని గాంధీ ఆరోపించారు. దీనివల్ల జాతీయ భద్రతకు తీవ్రమైన హాని కలిగిందని ఆయన అన్నారు. అమెరికా నుండి రూ. 9.5 లక్షల కోట్ల విలువైన వస్తువులను కొనుగోలు చేస్తామని మోదీ ప్రభుత్వం అమెరికాకు హామీ ఇచ్చిందని ఆరోపించారు. అమెరికన్ వస్తువులు సునామీలా భారతదేశంలోకి ప్రవేశిస్తే, మన దేశంలోని చిన్న, మధ్య తరహా పరిశ్రమలు మూతపడిపోతాయన్నారు. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఇప్పటికే రాష్ట్రంలోని పరిశ్రమలను మూసివేయించినందున, దీనివల్ల బెంగాల్‌కు రెట్టింపు నష్టం వాటిల్లుతుంది' అని ఆయన వ్యాఖ్యానించారు.

### 'సర్'లో తార్కిక వ్యత్యాసం

# ఇసి గుర్తింపు పొందిన పదం కాదు

**బిహార్‌లో కాకుండా పశ్చిమ బెంగాల్‌లో బిజెపికి లబ్ధి చేకూర్చేందుకు దానిని వర్తింపచేస్తున్నారు : మమతా బెనర్జీ**



**కోల్‌కతా:** ఎస్‌ఐఆర్ ప్రక్రియలో ఉపయోగించే 'తార్కిక వ్యత్యాసం' అనే పదం ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారికంగా గుర్తింపు పొందిన పదం కాదని, బిహార్‌లో కాకుండా పశ్చిమ బెంగాల్‌లో బిజెపికి లబ్ధి చేకూర్చేందుకు దీనిని ఎంపిక చేసిన విధంగా వర్తింపజేస్తున్నారని టిఎంసి అధినేత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. పశ్చిమ మేదినీపూర్ జిల్లాలోని మంగళవారం పింగ్లాలో జరిగిన బహిరంగ సభలో మమతా బెనర్జీ ప్రసంగిస్తూ ప్రజలను ఓటు వేయకుండా అడ్డుకునేందుకు భద్రతా దళాలు ప్రయత్నిస్తే, మహిళలు వారికి వ్యతిరేకంగా దృఢంగా నిలబడాలని బెనర్జీ పిలుపునిచ్చారు. తాను ఎవరినీ హింసకు పాల్పడమని కోరడం లేదని ఆమె స్పష్టం చేశారు. 'ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం తార్కిక వ్యత్యాసం వంటి పదం అధికారికంగా గుర్తింపు పొందలేదు. బిహార్‌లో కాకుండా పశ్చిమ బెంగాల్‌లో బిజెపికి లబ్ధి చేకూర్చేందుకు దీనిని ఎంపిక చేసిన విధంగా వర్తింపజేస్తున్నారు' అని అన్నారు. బిజెపి వంటి అసహ్యకరమైన పార్టీని తాను ఎప్పుడూ చూడలేదని బెనర్జీ అన్నారు. 'శాంతిభద్రతలను కాపాడటమే కేంద్ర పోలీసుల పని. దానికి మాకేమీ అభ్యంతరం లేదు. కానీ, వారు ప్రజలను ఓటు వేయకుండా అడ్డుకుంటే? బూట్లు వేసుకుని, ఆయుధాలు పట్టుకున్న వారికి వ్యతిరేకంగా మహిళలు చేతుల్లో చీపుర్లు పట్టుకుని దృఢంగా నిలబడాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎవరిపైనా దాడి చేయమని గానీ, అల్లర్లు రెచ్చగొట్టమని గానీ మిమ్మల్ని కోరడం లేదు, కానీ మీ హక్కులను కాపాడుకోవడానికి మీరు చేయగలిగినదంతా చేయాలి' అని బెనర్జీ అన్నారు. 'మీ హక్కులను కాపాడటానికి నేను సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించాను, ఆ తర్వాతే 32 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాలో చేర్చారు' అని ఆమె తెలిపారు. తరువాత, పూర్బ మేదినీపూర్ జిల్లాలోని తమ్లుక్‌లో జరిగిన మరో ర్యాలీలో మాట్లాడుతూ, పశ్చిమ బెంగాల్‌కు ఇంత పెద్ద సంఖ్యలో కేంద్ర బలగాలను ఎందుకు తీసుకువచ్చారని బెనర్జీ ప్రశ్నించారు. వారు బిజెపికి సన్నిహితంగా ఉన్న అధికారులను తీసుకువచ్చి, ఐసిలను మార్చేశారు... ఇక్కడ శాంతిని కాపాడటమే మీ ఏకైక లక్ష్యం అయితే, మీరు పశ్చిమ బెంగాల్ పోలీసులను ఉపయోగించుకోవచ్చు కదా అని ప్రశ్నించారు. అలా చేయకుండా, వారి అధికారాలన్నీ లాగేసుకుని బయటి నుంచి కేంద్ర బలగాలను ఎందుకు తీసుకువచ్చారు? ఏ ప్రకృతి వైపరీత్యం లేదా అల్లర్ల సమయంలోనూ ప్రజలు కేంద్ర బలగాలను చూడరు అని ఆమె ఆరోపించారు. ఏదైనా పోలీసు అధికారి తమను హింసిస్తే వారిపై ఫిర్యాదు చేయాలని ముఖ్యమంత్రి ప్రజలను కోరారు. పోలీసులు మిమ్మల్ని హింసించినప్పుడల్లా ఫిర్యాదు చేయండి అని ఆమె అన్నారు. బిజెపికి వ్యతిరేకంగా ఓటు వేయాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తూ 'బిజెపి మీ నుండి అన్నీ లాక్కుంది... దానికి వ్యతిరేకంగా ఓటు వేయడమే మీరు ప్రతీకారం తీర్చుకోవడానికి ఉన్న ఏకైక మార్గం. ఉత్తర ప్రదేశ్, బిహార్‌లతో ప్రత్యక్ష రైలు అనుసంధానం ఉన్న ప్రాంతాల్లో బిజెపి సభలు నిర్వహిస్తోందని, తద్వారా ఆ రాష్ట్రాల నుండి ప్రజలను రప్పించి సభా ప్రాంగణాలను నింపాలని వారు భావిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఎన్నికలకు ముందు బూత్ ఏజెంట్లను అరెస్టు చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయని ఆమె ఆరోపించారు. బలమైన రాజకీయ పోరాటం ద్వారా ఎన్నికల్లో బిజెపిని టిఎంసి ఓడిస్తుందని బెనర్జీ పేర్కొన్నారు.

## పెట్రో ధరల పెంపునకు రంగం సిద్ధం?

**న్యూఢిల్లీ:** దేశంలో పెట్రో ధరల పెంపునకు కేంద్రం రంగం సిద్ధం చేస్తున్నట్లు కనిపిస్తోంది. పశ్చిమబెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత ధరలు పెంచవచ్చని తెలుస్తోంది. అందుకే ఇప్పటి నుంచే చమురు కంపెనీలు భారీగా నష్టం ఎదుర్కొంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. అంతర్జాతీయంగా చమురు ధరలు పెరిగిన నేపథ్యంలో ప్రభుత్వరంగ చమురు కంపెనీలు భారీ నష్టాలు చవిచూస్తున్నాయి. ధరలు పెరిగినా దేశీయంగా ధరలు పెంచకపోవడంతో లీటర్ పెట్రోల్‌పై రూ.18, లీటర్ డీజిల్‌పై రూ.35 చొప్పున నష్టాలు చవిచూస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దశాబ్దం క్రితమే చమురు ధరలను డీరెగ్యులేట్ చేసినప్పటికీ ప్రభుత్వరంగ చమురు సంస్థలైన ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్... 2022 ఏప్రిల్ నుంచి పెట్రోల్, డీజిల్ ధరలను స్థిరంగా కొనసాగిస్తున్నాయి. రష్యాఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో అంతర్జాతీయంగా బ్యారెల్ చమురు ధర 100 డాలర్లు దాటింది. తాజాగా ఇరాన్‌అమెరికా యుద్ధ ప్రభావంతో ఓ దశలో బ్యారెల్ చమురు 120 డాలర్లకు చేరుకుంది. దీంతో మూడు చమురు కంపెనీలు కలిపి రోజుకు రూ.2400 కోట్ల మేర నష్టాలు భరించాల్సి వచ్చింది. అయితే, ప్రభుత్వం మధ్యలో జోక్యం చేసుకోవడం చమురు సంస్థలకు కొంత ఊరట కలిగింది. పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూ.10 చొప్పున ఎక్సైజ్ సుంకం తగ్గించడంతో ఈ నష్టం రోజుకు రూ.1600 కోట్లకు తగ్గింది. జనవరి, ఫిబ్రవరి నెలల్లో చమురు కంపెనీలకు వచ్చిన లాభాలు మార్చి నెలలో ఒక్క దెబ్బకు తుడిచిపెట్టుకుపోయినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దీంతో జనవరి మార్చి త్రైమాసికంలో నష్టాలు ప్రకటించే అవకాశం ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధర 135165 డాలర్ల మధ్య ఉంటే లీటరు పెట్రోల్‌పై రూ.18, లీటరు డీజిల్‌పై రూ.35 చొప్పున నష్టాలు చూవిచూస్తాయని మాక్వరీ గ్రూప్ పేర్కొంది. ముడిచమురు ధర 10 డాలర్లు పెరిగితే చమురు మార్కెటింగ్ కంపెనీలు లీటరుకు రూ.6 చొప్పున నష్టపోతాయని తెలిపింది. పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిశాక పెట్రోల్ ధరలు పెంచే అవకాశం ఉందని అభిప్రాయపడింది.

### మహిళా కోటాను అమల్లోకి తెస్తే

## భారత ప్రజాస్వామం మరింత బలోపేతం

**ప్రధాని నరేంద్ర మోదీ ఆశాభావం**



**న్యూఢిల్లీ :** మహిళా కోటాను 2029 లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల నుంచి అమల్లోకి తెస్తే భారత ప్రజాస్వామ్యం మరింత బలంగా, చైతన్యవంతంగా మారుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్న ప్రస్తుత తరుణంలో, చట్టసభల్లోనూ వారి భాగస్వామ్యాన్ని పెంచడం సముచితమని ఆయన పేర్కొన్నారు. ఈమేరకు సందేశంతో దేశంలోని మహిళలకు ప్రధాని మంగళవారం ఓ లేఖ రాశారు. దీన్ని తన వ్యక్తిగత ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలో మోదీ పోస్ట్ చేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే చట్టాన్ని 2029 నుంచే అమల్లోకి తేవాలనే తమ ప్రభుత్వ ప్రతిపాదనను యావత్ భారత్‌లోని మహిళలు అభినందిస్తున్నారని ఆయన చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రతిపాదనను వీలైనంత త్వరగా అమల్లోకి తేవాలనే బలమైన నిబద్ధతతో తమ ప్రభుత్వం ఉందని మోదీ స్పష్టం చేశారు. నారీశక్తి వందన్ అధినియం చట్టానికి సంబంధించిన సవరణలు ఏప్రిల్ 16 నుంచి జరగనున్న 3 రోజుల పార్లమెంటు ప్రత్యేక సెషన్‌లో తప్పకుండా ఆమోదాన్ని పొందాలన్నారు. ఒక వేళ ఇందులో ఏదైనా జాప్యం జరిగితే, అది దురదృష్టకర ఘట్టంగా, భారత మహిళలకు తీరని అన్యాయంగా మిగిలిపోతుందని ప్రధాని వ్యాఖ్యానించారు. 'చట్టసభల్లోనూ రిజర్వేషన్లు పొందడం అనేది భారతీయ వనితల హక్కు. దాన్ని పొందేందుకు ఇంకా ఆగమని వాళ్లకు మనం చెప్పలేం. దేశంలోని చట్టసభల్లో (లోక్‌సభ, అసెంబ్లీలు) మహిళలు బలమైన వాణిని వినిపించే అవకాశాలు ఏర్పడితే, దేశ ప్రజాస్వామిక వాణి సైతం మరింత బలాన్ని సంతరించుకుంటుంది. ఏప్రిల్ 16 నుంచి జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సెషన్ సందర్భంగా రాజ్యాంగ సవరణలను ఆమోదించేందుకు నేను యావత్ దేశంలోని కోట్లాది మహిళల ఆశీర్వాదాలు కోరుతున్నాను. దీనిపై మీరంతా మీ స్థానిక ఎంపీలకు లేఖలు రాయండి. ఈ చారిత్రక పార్లమెంటు సెషన్‌లో తప్పకుండా పాల్గొనమని వారిని కోరండి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'ఇప్పటికే భారతీయ విద్యా, సాహిత్య, కళా, సంగీత, సినిమా, నృత్య, వారసత్వ విభాగాల్లో మహిళల భాగస్వామ్యం చాలా పెరిగింది. ఈ పురోగతిని తలచుకుంటే నాకు ఎంతో సంతోషం కలుగుతుంది. మహిళలకు చట్టసభల్లోనూ రిజర్వేషన్లు కల్పించే రాజ్యాంగ సవరణల ఆమోదానికి మరో రెండు రోజుల్లో పార్లమెంటు సెషన్ వేదికగా చారిత్రక చర్చ మొదలవుతుంది. ఇందుకోసం నేను ఎంతో ఉత్సాహంగా ఎదురు చూస్తున్నాను. దీనిపై మహిళలంతా హర్షాతిరేకాలు వెలిబుచ్చుతున్నారు. వికసిత భారత్ నిర్మాణానికి దోహదపడే బలమైన అవకాశాన్ని మహిళలకూ మనం కల్పించాలి. ఇప్పటికే చాలా రంగాల్లో మహిళామణులు దేశానికి విశిష్ట సేవలను అందిస్తున్నారు. చాలా స్టార్టప్‌లలో సారథ్య హోదాల్లో మహిళలు ఉన్నారు. 21వ శతాబ్దంలో మానవాళి పురోగతికి దిశానిర్దేశం చేస్తున్న సైన్స్, ఆవిష్కరణల విభాగాల్లోనూ వనితలు సత్తా చాటుతున్నారు. ఈతరం యువతులు క్రీడల్లోనూ సత్తా చాటుతూ తామేంటో నిరూపిస్తున్నారు. భారత మహిళా అథ్లెట్లు గెలిచే మెడల్స్ సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. మహిళలు ఆత్మనిర్భరతను ఎలా సాధించాలి, వారి సాధికారత కోసం ఏమేం చేయాలి అనేది చాలా స్వయం సహాయక బృందాలు, లఖ్‌పతీ దీదీల విజయాలతో నిరూపితమైంది' అని లేఖలో ప్రధాని మోదీ పేర్కొన్నారు.

## అంబేద్కర్‌కు మోదీ, ఖర్గే నివాళి



**న్యూఢిల్లీ:** డాక్టర్ వీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పార్లమెంట్ ఆవరణలో ఉన్న విగ్రహానికి ప్రధాని నరేంద్రమోదీ, ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే , రాజ్యసభ చైర్మన్ సిపి రాధాకష్ణన్, కేంద్రమంత్రులు, అధికారులు నివాళులర్పించారు. ఇదే సమయంలో పార్లమెంట్ వేదికగా ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. మోదీ మల్లికార్జున ఖర్గే మధ్య సరదా సంభాషణ జరిగింది. దీంతో ఇద్దరూ మనసారా నవ్వుకున్నారు. ఇందుకు సంబంధించిన దశ్యాలు వైరల్ అవుతున్నాయి. ఇటీవల జ్యోతిరావ్ పూలే జయంతి సందర్భంగా మోదీరాహుల్ గాంధీ మధ్య కూడా చాలాసేపు సంభాషణ జరిగింది. తల్లి సోనియాగాంధీ ఆరోగ్య విషయాలను మోదీ అడిగి తెలుసుకున్నారు. అధికారప్రతిపక్ష నేతల మధ్య సరదా సన్నివేశాలు సోషల్ మీడియాను ఆకట్టుకుంది. డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మోదీ ఎక్స్ వేదికగా నివాళులు అర్పించారు. దేశ నిర్మాణంలో అంబేద్కర్ కృషిస్ఫూర్తిదాయకమని కొనియాడారు. న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు బాబాసాహెబ్ జీవితం, కృషి తరతరాలకు స్ఫూర్తినిస్తున్నాయని ప్రశంసించారు. 'డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులు. దేశ నిర్మాణం దిశగా ఆయన చేసిన కృషి ఎంతో స్ఫూర్తిదాయకం. ఒక న్యాయబద్ధమైన, ప్రగతిశీల సమాజాన్ని నిర్మించేందుకు ఆయన జీవితం, కషి తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని ట్వీట్ చేశారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు ప్రముఖులు నివాళులు అర్పించారు.

## అరుణాచల్‌ప్రదేశ్ కాదు,మా 'జాంగ్నాన్'

- దక్షిణ టిబెట్‌లో ఈ ప్రాంతం ఒక అంతర్భాగం
- చైనా విదేశీమంత్రిత్వశాఖ ప్రకటన
- మేం ఎప్పుడూ భారత్ భూభాగంగా గుర్తించలేదు
- వారితో సంబంధాల్లో విధాన మార్పు లేదని స్పష్టీకరణ



**బీజింగ్:** చైనా సరిహద్దుల్లో ఉన్న భారత్ ఈశాన్య ప్రాంత దేశం అరుణాచల్ ప్రదేశ్‌లోని అనేక ప్రాంతాలకు సొంతపేర్లు పెట్టి భాషాపరమైన మార్పులు చేస్తున్న చైనా తన చర్యలను గట్టిగా సమర్థించుకుంది. ''అది అరుణాచల్ ప్రదేశ్ కాదు, మా భూభాగం, దాని పేరు జాంగ్నాన్, ఈ ప్రాంతం మా దక్షిణ టిబెట్‌లో అంతర్భాగం, మేం దీనిని ఏనాడూ భారత్ భూభాగంగా గుర్తించలేదు'' అని చైనా స్పష్టం చేసింది. భారత్‌తో సంబంధాల విషయంలో చైనా విధానంలో ఎలాంటి కొత్త మార్పులూ రాలేదని స్పష్టం చేసింది. అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రం తమదేనని, ఆ రాష్ట్రంలో నివసించేవారంతా చైనా ప్రజల పోలికలతో ఉంటారని, ఇక్కడి సంస్కృతి తమదేనని అనేక దశాబ్దాలుగా వాదిస్తున్న చైనా ఇటీవలికాలంలో తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. అరుణాచల్ ప్రదేశ్‌లో పలు ప్రాంతాలకు ఇటీవల చైనా నామకరణాలు చేయడాన్ని భారత్ తీవ్రంగా ప్రతిఘటించింది. నిరసన వ్యక్తం చేసింది. పేర్ల మార్పు ద్వారా దేన్నీ మార్చలేరని చైనానను విమర్శించింది. భారత్ చేసిన విమర్శలపై చైనా మంగళవారం దీటుగా స్పదించి తన చర్యలను సమర్థించుకుంది. కల్పితమైన పేర్లు పెట్టి వాస్తవాలను మార్చలేరంటూ చైనా మోసపూరిత విధానాలను భారత్ ఆదివారం ఒక ప్రకటనలో నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. భారత విదేశీ వ్యవహారల మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ చేసిన ఈ విమర్శలకు చైనా విదేశీమంత్రిత్వశాఖ ప్రతినిధి గుయో జియాకున్ మంగళవారం బీజింగ్‌లో మీడియా వద్ద స్పందిస్తూ, జాంగ్నన్ అనేది చైనా భూభాగమని,అరుణాచల్ ప్రదేశ్‌గా పిలిచే ఈ భూభాగాన్ని చైనా ఏనాడూ గుర్తించలేదని స్పష్టం చేశారు. అరుణాచల్ ప్రదేశ్‌లో ఆరు ప్రాంతాలకు చైనా భాషాపేర్లు పెట్టడాన్ని సమర్థించుకుంది. భారత్–చైనా మధ్య సంబంధాలు సాధారణంగా స్థిరంగా ఉన్నాయని, రెండు దేశాలమధ్యా సంబంధాలను మెరుగుపరచుకోవడానికే చైనా కట్టుబడి ఉందని, భారత్ విషయంలో చైనా అనుసరిస్తున్న విధానంలో ఎలాంటి మార్పూ లేదని గుయో జియాకున్ స్పష్టం చేశారు. ''భారత్–చైనా రెండూ సంబంధాలను మెరుగుపరుకునే దిశగా ముందుకు వెళతాయని ఆశిస్తున్నాం, ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదలకు ఎన్నో మార్గాలు ఉన్నాయి'' అన్నారు. ఈ ఏడాది మార్చి 26వ తేదీన చైనాకు చెందిన గ్జిన్‌జియాంగ్ ఉయ్‌గుర్ అటానమస్ రీజియన్‌లో ఒక కొత్త కౌంటీని సృష్టించింది. 'సెన్‌లింగ్' అనే పేరుతో నిర్మించిన ఈ కొత్త కౌంటీ అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీరు (పిఓకె)భూభాగాన్ని అనుకునే ఉన్న వ్యూహాత్మకమైన ప్రాంతం. ఈ ప్రాంతం భారత్–చైనా మధ్య వాస్తవాధీనరేఖ పశ్చిమరంగ సరిహద్దుకు అతి సమీపంలోనే ఉంది. ఈ సెన్‌లింగ్ కౌంటీ కారాకోరం పర్వత ప్రాంతాల్లో ఉంది. గ్జిన్‌జియాంగ్ రాష్ట్రంలో చైనా కొత్తగా సృష్టించిన మూడో కౌంటీ ఇది. ఈ కౌంటీలో అత్యధిక ప్రజలు ఉయ్‌గుర్ ముస్లింలే.అరుణాచల్ ప్రదేశ్‌లో ఉన్న అనేక ప్రాంతాలకు 2017 నుండీ చైనా కొత్తపేర్లు పెట్టడం ప్రారంభించింది. ఈ పేర్లను గడచిన ఎనిమిది సంవత్సరాలుగా ప్రకటిస్తూ వస్తోంది. కానీ భారత్ మాత్రం ఈ కల్పిత పేర్లను తిరస్కరిస్తూ వస్తోంది. ఈ మారుపేర్ల ద్వారా వాస్తవాలను మరుగుపరచలేరని పేర్కొంటున్నది.




# ప్రభుత్వ విఫల విధానాలే కారణం

**నోయిడా నిరసనలపై కాంగ్రెస్**

**న్యూఢిల్లీ:** ప్రభుత్వ 'విఫల విధానాల' వల్ల దేశంలో కార్మికులు తీవ్ర ఒత్తిడికి గురవుతున్నారని, వారిలో తీవ్ర నిరాశ నెలకొందని మంగళవారం కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేసింది. నోయిడాలో కార్మికుల నిరసన హింసాత్మకంగా మారిన నేపథ్యంలో ఈ వ్యాఖ్యలు చేసింది. ఈ ఘటనపై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ వీధుల్లో జరిగిన సంఘటనలు ఈ దేశ కార్మికుల 'తుది ఆక్రందన' అని అన్నారు. అమెరికా సుంకాల యుద్ధాలు, ప్రపంచ ద్రవ్యోల్బణం, దెబ్బతిన్న సరఫరా గొలుసుల భారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'పారిశ్రామిక మిత్రుల'పై కాకుండా నేరుగా రోజువారీ కూలీపైనే పడిందని ఆయన విమర్శించారు. ఈ దేశానికి వెన్నెముక అయిన ప్రతి కార్మికుడికి తాను అండగా నిలుస్తానని, మోదీ ప్రభుత్వం వారిని 'భారంగా చూడటం మొదలుపెట్టిందని' ప్రతిపక్ష నాయకుడు అన్నారు. 'నిన్న నోయిడా వీధుల్లో జరిగిన సంఘటనలు ఈ దేశ కార్మికుల తుది ఆక్రందన... నిరంతర వేడుకోళ్లతో అలసిపోయిన ఒక స్వరం' అని రాహుల్ గాంధీ 'ఎక్స్' లో హిందీలో ఒక పోస్ట్‌లో పేర్కొన్నారు. నోయిడాలో పనిచేసే ఒక కూలీ నెలకు రూ.12,000 వేతనం సంపాదిస్తున్నప్పటికీ, నెలకు రూ.4 వేల నుంచి రూ.7 వేల వరకు అద్దె భారాన్ని ఎదుర్కొంటున్నాడని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు అన్నారు. వారికి కేవలం రూ.300 వార్షిక పెంపు అందేలోపే, వారి ఇంటి యజమాని అద్దెను అప్పటికే రూ.500 పెంచేశారని ఆయన ఎత్తి చూపారు. 'వారి వేతనాలు పెరిగేలోపే, ఈ అదుపులేని ద్రవ్యోల్బణం వారి జీవితాలను ఉక్కిరిబిక్కిరి చేసి అప్పుల ఊబిలోకి నెట్టివేస్తుంది. ఇదే 'వికసిత్ భారత్'లోని కఠోర వాస్తవం' అని తెలిపారు. 'ఒక మహిళా కార్మికురాలు అన్నట్లుగా, 'గ్యాస్ ధరలు పెరుగుతూనే ఉన్నాయి. కానీ మా వేతనాలు పెరగడం లేదు. ఈ గ్యాస్ సంక్షోభం నడుమ తమ ఇళ్లలో స్టవ్‌లు వెలిగించుకోవడానికి ఈ వ్యక్తులు బహుశా ఒక్క సిలిండర్‌ను రూ.5 వేల వరకు వెచ్చించి కొనవలసి వచ్చింది' అని అన్నారు. ఇది కేవలం నోయిడాకు మాత్రమే పరిమితమైన సమస్య కాదు. భారతదేశానికి మాత్రమే ప్రత్యేకమైన సమస్య కూడా కాదు. ప్రపంచ వ్యాప్తంగా ఇంధన ధరలు ఆకాశాన్నంటుతున్నాయి. పశ్చిమాసియాలోని సంఘర్షణ కారణంగా సరఫరా గొలుసులు దెబ్బతిన్నాయి' అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. 'అయితే అమెరికా సుంకాల యుద్ధాలు, ప్రపంచ ద్రవ్యోల్బణం, దెబ్బతిన్న సరఫరా గొలుసుల భారం మోదీజీ 'పారిశ్రామిక మిత్రుల' పై పడలేదు. అత్యంత తీవ్రమైన దెబ్బ రోజువారీ కూలీపైనే పడింది. అది ఆ రోజు తినడానికి ప్రతిరోజూ సంపాదించుకోవలసిన వారి పైనే' అని అన్నారు. 'ఏ యుద్ధంలోనూ పాలుపంచుకోని, ఎటువంటి విధానాలనూ రూపొందించని, కేవలం తన పనిని మాత్రమే చేసుకుపోయిన ఆ శ్రామికుడు మౌనంగా ఎటువంటి ఫిర్యాదు లేకుండా మరి తన న్యాయబద్ధమైన హక్కులను కోరినప్పుడు ప్రతిఫలంగా అతనికి లభించేదేమిటి? బలప్రయోగం, అణచివేత' అని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం తొందరపాటుతో, ఏకపక్షంగా నవంబరు 2025 నుంచి అమలులోకి వచ్చేలా నాలుగు కొత్త కార్మిక చట్టాలను అమలు చేయడం, తద్వారా ప్రామాణిక పని దినాన్ని 12 గంటలకు పొడిగించడం మరో కీలకమైన అంశమని ఆయన అన్నారు. 'ప్రతి రోజూ 12 గంటల పాటు నిలబడి పని చేస్తూ, తన పిల్లల పాఠశాల ఫీజులు కట్టడానికి అప్పు చేయవలసి వస్తున్న ఒక కార్మికుడి డిమాండ్ నిజంగా అసమంజసమైనదేనా? మరి ప్రతిరోజూ క్రమపద్ధతిలో అతని హక్కులను నిరాకరిస్తున్న వారు నిజంగా 'అభివద్ధి' ని అందిస్తున్నారా?' అని ప్రశ్నించారు. నోయిడా కార్మికులు రూ.20 వేల వేతనం డిమాండ్ చేస్తున్నారని పేర్కొంటూ, ఇది దురాశ కాదని, అది వారి హక్కు అని, వారి జీవితానికి అదే ఏకైక ఆధారం అని గాంధీ అన్నారు. ఈ దేశానికి వెన్నెముక అయిన ప్రతి కార్మికుడికి తాను అండగా నిలుస్తానని తెలిపారు. గాంధీ పోస్ట్‌ను ట్యాగ్ చేస్తూ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్ వ్యవహారాల ఇంఛార్జ్) జైరాం రమేశ్ మాట్లాడుతూ కార్మికులకు, కూలీలకు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏ ఒక రక్షణ కవచంలా పని చేస్తుందని పేర్కొన్నారు.

## బెంగాల్‌లో 'ఐప్యాక్ ప్రకంపనలు'

**కోల్‌కతా:** మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఐప్యాక్ సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ వినేష్ చందేల్‌కు ఢిల్లీ ప్రత్యేక న్యాయస్థానం కస్టడీ విధించింది. 10 రోజుల ఇడి కస్టడీకి అప్పగిస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో వినేష్‌ను విచారించిన అనంతరం సోమవారం సాయంత్రం ఇడి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఈ పరిణామాలు చర్చనీయాంశమయ్యాయి. బెంగాల్‌లో చోటుచేసుకున్న బొగ్గు కుంభకోణంతో రాజకీయ కన్సల్టెన్సీ సంస్థ 'ఐప్యాక్' సహ వ్యవస్థాపకుడు వినేష్ చందేల్‌కు సంబంధం ఉన్నట్టు ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. దీని ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ఇడి... చందేల్‌ను విచారించి అరెస్ట్ చేసింది. 2021 నుంచి తృణమూల్ కాంగ్రెస్ పార్టీకి ఐప్యాక్ సేవలందిస్తోంది. చందేల్ అరెస్ట్‌పై ఐప్యాక్ సంస్థ ఇంతవరకు స్పందించలేదు. బెంగాల్‌లోని ఈస్టర్న్ కోల్ ఫీల్డ్ మైన్స్‌లో వందల కోట్ల రూపాయల విలువైన బొగ్గు చోరీకి గురైనట్లు 2020లో సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఇందులో నగదు అక్రమ చలామణి జరిగినట్లు తేలడంతో... ఈ ఏడాది జనవరిలో ఇడి దర్యాప్తు చేపట్టి ఐప్యాక్ కార్యాలయంపై దాడులు నిర్వహించింది. మరో సహ వ్యవస్థాపకుడు, డైరెక్టర్ ప్రతీక్‌జైన్ నివాసంలోనూ ఇడి అధికారులు పెద్దఎత్తున సోదాలు నిర్వహించారు.

## మూడు ఉచిత సిలిండర్లు



**మహిళలకు రూ.2 వేలు: బిజెపి**

**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిజెపి మంగళవారం ఎన్నికల ప్రణాళిక విడుదల చేసింది. మహిళలకు నెలకు రూ.2 వేలు, ఆర్థిక సాయం కింద ప్రతి ఇంటికి ఒకేసారి రూ.10 వేలు, పొంగల్, దీపావళి, తమిళ కొత్త సంవత్సరం రోజున ఉచితంగా ఎల్‌పిజి సిలిండర్లు, తదితర హామీలను మ్యానిఫెస్టోలో పేర్కొంది. తమిళనాడు బిజెపి నేతల సమక్షంలో కేంద్రమంత్రి జెపి నడ్డా దీనిని విడుదల చేశారు. బిజెపి ఎన్నికల ప్రణాళికలో అనేక హామీలు ఉన్నాయి. ప్రతి కుటుంబంలో మహిళా పెద్దకు నెలకు రూ.2,000 ఆర్థికసాయం, ఏడాదికి మూడు ఉచిత ఎల్‌పిజి సిలిండర్లు (పొంగల్, దీపావళి, తమిళ కొత్త సంవత్సరం రోజున), ఆర్థికసాయం కింద ప్రతి ఇంటికి ఒకేసారి రూ.10 వేలు అందిస్తామని హామీ ఇచ్చింది. మహిళలకు ఇస్కూటర్ల కొనుగోలుపై రూ.25 వేల రాయితీ, జల్లికట్టు ఎద్దులు పెంచేవారికి నెలకు రూ.2 వేల సాయం, జల్లికట్టులో పోటీపడి మరణించిన వారి కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా, మహిళలకు రూ.8000 విలువైన కూపన్, తొలిసారి ఇల్లు కొనుగోలు చేసే మహిళలకు 3 శాతం స్టాంప్ డ్యూటీ రాయితీ కల్పిస్తామని భరోసా ఇచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు, విశ్వవిద్యాలయాల్లో సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, ప్రధాన దేవాలయాల్లో స్థానిక నివాసితుల కోసం ప్రతిరోజూ రెండు గంటల దర్శన సమయాల కేటాయింపు వంటి హామీలు ప్రకటించింది.

## ఇసి మాట తప్పింది ఇప్పటికింతే – సుప్రీంకోర్ట్

పశ్చిమ బెంగాల్‌లో 'ఓటర్ల జాబితా ప్రక్షాళన' అని చెప్పబడుతున్న ఎస్‌ఐఆర్(సర్) నిర్వహించిన తీరు అడుగడుగునా భారత ఎన్నికల కమిషన్ పక్షపాత ధోరణిని, సుప్రీంకోర్టు నిస్సహాయతను వెల్లడి చేస్తున్నది. సర్ రెండవ దశలో ఇసి 9 రాష్ట్రాలు, 3కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాలు ప్రక్షాళన చేసింది. మొత్తంమీద ఈ రాష్ట్రాలు, యుటిల్లో ఓటర్ల సంఖ్య 10.2శాతం తగ్గింది. 'సర్'కు ముందు 50.99 కోట్లుగా ఉన్న ఓటర్ల సంఖ్య 45.81కోట్లకు తగ్గింది. తొలిసారి బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు స్వల్ప వ్యవధిలో ఇసి నిర్వహించిన 'సర్' అత్యంత వివాదాస్పదమైంది. ఇసి బిజెపి ఆదేశాల ప్రకారం దానికి అనుకూలంగా ఓటర్ల జాబితాలను తారుమారు చేస్తున్నదని ప్రతిపక్షాలు ఆరోపించాయి.

ఎన్నికల్లో అధికారం మళ్లీ ఎన్‌డిఎ కూటమికే దక్కింది. అంతకు ముందు హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కూడా నిర్దిష్టమైన కొన్ని నియోజకవర్గాల్లో అవసరం మేరకు బిజెపి వ్యతిరేక ఓటర్లను వేలసంఖ్యలో తొలగించటం, బిజెపికి అనుకూలంగా ఇతర ప్రాంతాల ఓటర్లను చేర్చటానికి ఎన్నికల కమిషన్ బిజెపికి సహకరించిందని ప్రతిపక్షం ఆరోపించింది. భారత ఎన్నికల కమిషన్ ముఖ్య కమీషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై పార్లమెంటు ఉభయ సభల్లో 193 మంది ప్రతిపక్ష ఎంపిలు అభిశంసన తీర్మానానికి ఇచ్చిన నోటీసును ఉభయ సభల అధ్యక్షులు తిరస్కరించి ఉండవచ్చుగాక. కాని ఆయన తీరుపై ప్రతిపక్షాల్లో, వారిని అనుసరించే కోట్లాదిమంది ప్రజల్లో సందేహాలు నివృత్తికావు.

'సర్' రెండవ దశను ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, తమిళనాడు, రాజస్థాన్, చత్తీస్‌ఘడ్, కేరళ, పుదుచ్చేరి, అండమాన్–నికోబార్ దీవులు, లక్షదీప్, గుజరాత్, మధ్యప్రదేశ్, గోవాల్లో నిర్వహించినప్పటికీ అది పశ్చిమ బెంగాల్‌లోనే ఎందుకింత వివాదాస్పదంగా, ఇసి, రాష్ట్ర ప్రభుత్వం మధ్య తీవ్రమైన పోరాటంగా పరిణమించిందన్నది ఆలోచించాల్సిన అంశం. బిహార్, బెంగాల్‌లలో అధికారం చేజిక్కించుకోవటం బిజెపి టార్గెట్. బిహార్‌లో జెడియు నేత నితీశ్‌కుమార్‌ను అడ్డంపెట్టుకుని ఎన్‌డిఎ అధికారం నిలుపుకోగా, ఐదునెలల్లోనే ఆయన్ను ముఖ్యమంత్రి పదవినుంచి తొలగించి బిజెపి తొలిసారి ముఖ్యమంత్రి పీఠాన్ని సొంతం చేసుకుంటున్నది. పశ్చిమ బెంగాల్‌లో మమతాబెనర్జీ తృణమూల్ కాంగ్రెస్‌ను అధికారంనుంచి తొలగించేందుకు బిజెపి పదేళ్లుగా చేస్తున్న తీవ్ర ప్రయత్నాలు ఫలించలేదు. ఈ పర్యాయం 'చావో–రేవో' పోరాటం చేస్తున్న బిజెపి, 'చొరబాటుదారుల'నే ఆరోపణతో బెంగాలీ ముస్లింలను సైతం బంగ్లాదేశీయులుగా ఆరోపించి వారి ఓట్లు తొలగించేందుకు ఎన్నికల కమిషన్‌ను ప్రయోగించింది.'సర్' మొదలుపెట్టిన నాటినుంచీ 90.83 లక్షల ఓటర్ల పేర్లు జాబితాలనుంచి తొలగించబడ్డాయి. సుప్రీంకోర్టు తన ముందుకొచ్చిన కేసుల ఆధారంగా ఇసి అతిక్రమణలను నిరోధించటానికి ప్రయత్నిస్తూనే ఉంది. ఎన్నికల కమిషన్ రాజ్యాంగం ద్వారా ఏర్పడిన స్వయం ప్రతిపత్తిగల స్వతంత్ర సంస్థ అయినందున సుప్రీంకోర్టు జోక్యానికి ఉన్న పరిమితులను గ్రహించాలి. అందువల్ల ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ అధ్యక్షతనగల త్రిసభ్య ధర్మాసనం తన అధికారాలకులోబడి ఇసిని అదుపు చేసే ప్రయత్నం చేసింది. ఇసి బెంగాల్‌కు ప్రత్యేకించి 'లాజికల్ డిస్క్రిపెన్సీ' అని కేటగిరిని తెచ్చి – తల్లిదండ్రులు – సంతానం పేర్లలో వ్యత్యాసాలు, వయస్సు తేడా తక్కువగా ఉండటం వంటి కారణాలతో 60.06 లక్షల ఓటర్ల పేర్లు పక్కనపెట్టింది. సుప్రీంకోర్టు ఆదేశంపైనే వారు 'న్యాయాధికారుల' స్క్రూటిని అవకాశం పొందారు. 33 లక్షల మంది ఓటు హక్కు పొందారు. కాగా తిరస్కరించబడిన వారికోసం 19అప్పిలేట్ కోర్టులు ఏర్పడినాయి. వాటిముందు 33లక్షల దరఖాస్తులున్నాయి. ఈలోపు పుణ్యకాలం – రెండు దశల పోలింగ్‌కు నామినేషన్ల దాఖలు గడువు ముగిసింది. ఇ.సి. ఓటర్ల జాబితాలను స్తంభింపజేసింది. ఏప్రిల్ 13న విచారణలో సుప్రీంకోర్టు ధర్మాసనంలోని జస్టిస్ జయ్‌మాల్య బాగ్చి, ఓటు హక్కు రాజ్యాంగ హక్కు మాత్రమేగాక సెంటిమెంటల్ కూడా అని వ్యాఖ్యానించారు. ఆ సున్నితత్వం ఇసికి లేకపోయింది. 2002 ఎన్నికల జాబితాలో ఉన్న ఓటర్లు ఆటోమేటిక్‌గా కొనసాగుతారని ఇసి ఇచ్చిన హామీని తప్పిందని గుర్తు చేశారు. ఏ రాష్ట్రంలో లేని 'లీగల్ డిస్క్రిపెన్సీ' బెంగాల్‌లో ప్రవేశపెట్టటంలో ఇడి ఉద్దేశాన్ని ప్రశ్నించారు. కాబట్టి అప్పిలేట్ క్రమం బలంగా ఉండాలన్నారు. ఓటరు జాబితాలో ఒకసారి పేరు లేకపోవటం అంతటితో ముగింపు కాదని, సరైన డాక్యుమెంట్లతో మళ్లీ చేరవచ్చునని ఇంతకు ముందే ఇదే బెంచి వ్యాఖ్యానించింది.

ఎన్నికల కమిషన్ రాష్ట్ర ప్రభుత్వ అధికార యంత్రాంగాన్ని దాదాపు పూర్తిగా స్వాధీనం చేసుకుంది. అదే సమయంలో అవినీతి పేరుతో ఇడి దాడులు కొనసాగుతున్నాయి. ఐ ప్యాక్ డైరెక్టర్ వినేశ్ చందేల్‌ను బొగ్గు కుంభకోణం కేసులో ఇడి సోమవారం అరెస్టు చేసింది. ప్రభుత్వాన్ని ఓడించేందుకు బిజెపి కేంద్రనాయకత్వం – నరేంద్రమోదీ, అమిత్ షా చేస్తున్న సర్వ ప్రయత్నాలను ఎండగడుతూ మమతా బెనర్జీ ఒంటరి పోరాటం చేస్తున్నది. ఎన్నికల కమిషన్‌ను కేంద్రం దుర్వినియోగం చేయటం ఆమె ప్రచారాస్త్రాల్లో ప్రధానాంశం. ఓట్ల తొలగింపు అంశమే ఆమెకు మేలు చేస్తుందని ఊహాగానాలు. రాజ్యాంగ సంస్థలు పక్కదారిపడినప్పుడు ప్రజలు గుణపాఠం చెప్పాలి. ఏమి జరుగుతుందో మే 4 న చూదాం!



## ఇయు నమూనా పరిశీలించండి

**నియోజకవర్గాల పునర్విభజనపై రాష్ట్రాలు, పార్టీలతో విస్తృత సంప్రదింపులు జరపాలి. జనాభా నియంత్రణ చర్యలను విజయవంతంగా అమలు చేసినందుకు దక్షిణ రాష్ట్రాలను రాబోయే పునర్విభజన ప్రక్రియ శిక్షిస్తుంది. 'కఠినమైన ప్రజాస్వామ్య ప్రాతినిధ్యం...ఒక వ్యక్తి, ఒక ఓటు... చిన్న రాజకీయ సంస్థలకు అర్థవంతమైన వాణి ఉండేలా చూడాల్సిన అవసరం మధ్య భారతదేశానికి కూడా అవసరం. దీని ముఖ్య అర్థం, అధిక జనాభా కలిగిన ప్రాంతాలకు ఎక్కువ స్థానాలు లభించినప్పటికీ, జనాభా పెరిగే కొద్దీ పౌరులకు, ప్రతినిధులకు మధ్య ఉండే నిష్పత్తి పెరుగుతుంది.అధిక, తక్కువ వద్ధి రేటు కలిగిన రాష్ట్రాలకు, అలాగే పెద్ద, చిన్న రాష్ట్రాలకు అన్నింటికీ న్యాయబద్ధంగా ఉండే ఒక 'గణిత సూత్రాన్ని' ప్రభుత్వం రూపొందించాలి.**

– లోక్‌సభ ఎంపీ థరూర్

## సత్యం-శివం-సుందరం.. న్యాయం నిలిచిన క్షణం!

రాజ్య యంత్రాంగం పౌరుల రక్షణ కోసం ఏర్పడినప్పుడు, అదే వ్యవస్థలపై హింస ఆరోపణలు వచ్చినపుడు న్యాయవ్యవస్థ ఎలా స్పందించాలి అన్నది ప్రజాస్వామ్యానికి మూలప్రశ్నగా నిలుస్తుంది. 2021 సెప్టెంబర్ 26న పశ్చిమ బెంగాల్‌లో మదన్ ఘోరా కస్టడీలో మరణించిన ఘటన ఈ చర్చను మళ్లీ ముందుకు తెచ్చింది. లభ్యమైన దర్యాప్తు, నివేదికల ప్రకారం, ప్రారంభ దశలో మరణాన్ని సహజంగా చూపించే ప్రయత్నాలు ఉన్నాయని ప్రస్తావనకు వచ్చినప్పటికీ, పోస్ట్‌మార్టం నివేదికలు, గాయాల స్వభావం, ఇతర భౌతిక ఆధారాలు హింసాత్మక కోణాన్ని సూచించాయి. భారత సుప్రీంకోర్టు 1997లో ఇచ్చిన డి.కె. బసు మార్గదర్శకాలు కస్టడీలో వ్యక్తుల హక్కుల రక్షణకు రూపొందించబడ్డాయి; ఈ కేసులో ఆ మార్గదర్శకాల అమలు అంశం కోర్టు పరిశీలనకు వచ్చింది. అదే సమయంలో, నిందితుల వాదనలు, వారి తరఫున వినిపించిన వివరణలు కూడా విచారణలో భాగంగా పరిగణించబడ్డాయి. అందుబాటులో ఉన్న సాక్ష్యాల ఆధారంగా తీసుకున్న నిర్ణయం న్యాయవ్యవస్థ నిష్పాక్షికతను ప్రతిబింబిస్తూ, చట్టం ముందు ఎవరూ అతీతులు కాదనే సూత్రాన్ని బలపరుస్తుంది.

కస్టడియల్ హింస సమస్య ఒకే దేశానికి పరిమితం కాకుండా ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడిన మానవ హక్కుల సమస్యగా నిలిచింది. 2020 మే 25న అమెరికాలో జార్జ్ ఫ్లాయిడ్ మరణం అనంతరం ప్రపంచవ్యాప్తంగా నిరసనలు చెలరేగాయి. ఈ ఘటనపై విచారణలో 2021 ఏప్రిల్ 20న మిన్నియాపాలిస్ కోర్టు మాజీ పోలీసు అధికారి డెరెక్ చౌవిన్‌కు 22.5 సంవత్సరాల జైలు శిక్ష విధించబడింది. ఇదే తరహాలో, ఫిలిప్పీన్స్‌లో 2017లో కియాన్ డెలోస్ శాంటోస్ హత్య కేసులో 2018లో పోలీసులకు శిక్షలు విధించబడ్డాయి. ఐక్యరాజ్యసమితి మానవ హక్కు ల మండలి నివేదికలు కస్టడియల్ హింసను గ్లోబల్ సమస్యగా గుర్తించాయి. మరోవైపు, పోలీసులు పనిచేసే పరిస్థితులు, ఒత్తిళ్లు, వనరుల కొరత వంటి అంశా లు కూడా వాస్తవాలుగా నిపుణులు ప్రస్తావిస్తున్నారు. అయినప్పటికీ, అధికారం దుర్వినియోగం జరిగితే చట్టం కఠినంగా స్పందిస్తుందనే సూత్రాన్ని కేసులు స్పష్టంగా తెలియజేస్తున్నాయి.

**ఫోరెన్సిక్ ఆధారాల పాత్ర ఎంత కీలకం?**

నేర విచారణలో శాస్త్రీయ ఆధారాల ప్రాముఖ్యత ఇటీవలి కాలంలో గణనీయంగా పెరిగింది. లభ్యమైన దర్యాప్తు ఆధారాల ప్రకారం, మదన్ ఘోరా ఘటనలో సెల్ టవర్ లొకేషన్ డేటా, కాల్ డేటా రికార్డులు, పోస్ట్‌మార్టం నివేదికలు వంటి అంశాలు విచారణలో ప్రాముఖ్యత సాధించినట్లు రికార్డులు సూచిస్తున్నాయి. భారతదేశంలో ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్‌లు అందించే నివేదికలు కోర్టు విచారణలో బలమైన సాక్ష్యాలుగా పరిగణించబడుతున్నాయి. అంతర్జాతీయంగా కూడా సిసిటివి ఫుటేజ్, డిజిటల్ ఫుట్‌ప్రింట్స్, కాల్ రికార్డులు వంటి ఆధారాలు నేర నిరూపణలో విస్తృతంగా వినియోగంలో ఉన్నాయి. అయితే, ఆధారాల సేకరణలో ప్రమాణాలు, విధానాలు కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. సరైన విధానాలు పాటించకపోతే ఆధారాల విశ్వసనీయతపై సందేహాలు తలెత్తవచ్చు.

**న్యాయవ్యవస్థపై విశ్వాసమే.. ప్రజాస్వామ్యానికి పునాది**

ఇలాంటి తీర్పులు ప్రజల్లో న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని బలపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. కెన్యాలో 2016లో జరిగిన విల్లీ కిమానీ హత్య కేసులో 2023లో పోలీసులకు శిక్షలు విధించబడటం కూడా అంతర్జాతీయ స్థాయిలో ఇదే ధోరణిని సూచిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా కోర్టులు మానవ హక్కుల పరిరక్షణలో చురుకుగా వ్యవహరిస్తున్నాయి. అదే సమయంలో, విచారణల ఆలస్యం, సాక్ష్యాల సేకరణలో లోపాలు వంటి సమస్యలు కూడా చర్చకు వస్తున్నాయి. న్యాయవ్యవస్థ, పోలీస్ వ్యవస్థల్లో సంస్కరణలు అవసరమని నిపుణులు సూచిస్తున్నారు. ప్రజల్లో న్యాయంపై విశ్వాసం పెరగాలంటే పారదర్శకత, వేగవంతమైన విచారణలు, సమగ్ర సాక్ష్యాల సేకరణ అవసరం. న్యాయం ఆలస్యమైనా అది నిలబడుతుంది, చట్టం ముందు అందరూ సమానమే. సత్యం, శాస్త్రీయత, న్యాయం కలిసి పనిచేసినప్పుడు మాత్రమే ప్రజాస్వామ్యం బలపడుతుంది.

**ఫిరోజ్ ఖాన్,** 9640466464

## అమల్లోకి నూతన లేబర్ కోడ్‌లు

# భారతదేశంలో మొదలైన పారిశ్రామిక అశాంతి

**డాక్టర్ జ్ఞాన్ పాఠక్**

భారత కేంద్ర ప్రభుత్వం 2026 ఏప్రిల్ 1వ తేదీ నుండి నూతన కార్మిక చట్టాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో భాగంగా కొన్ని నిబంధనలను నెమ్మదిగా ప్రవేశపెడుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం (ఏప్రిల్ 13) నాడు ఉత్తరప్రదేశ్ రాష్ట్రం నోయిడాలో పారిశ్రామిక అశాంతి చెలరేగింది. ఆ తర్వాత అది ఢిల్లీ నేషనల్ క్యాపిటల్ రీజియన్(ఎన్‌సిఆర్)లో హర్యానాలోని ఫరీదాబాద్, మానేసర్ (గురుగ్రామ్), రాజస్థాన్‌లోని భివాడి, ఢిల్లీ, అనేక ఇతర ప్రదేశాలకు వ్యాపించింది. జీతాలు పెంచాలని డిమాండ్ చేస్తూ నిరసనలకు దిగిన కార్మికులు పారిశ్రామిక ప్రాంతా ల్లో రోడ్లను దిగ్బంధించడమే కాకుండా హింస, వాహనాలకు నిప్పు పెట్టడం, పోలీసులతో ఘర్షణలు, రాళ్ల దాడి, ఫ్యాక్టరీల విధ్వంసం వంటి ఘటనలు చోటుచేసుకున్నాయి. పలుచోట్ల నిరసనకారులను అదుపు చేసేందుకు పెద్ద ఎత్తున పోలీసులను మోహరించగా, వారు లాఠీచార్జి, బలప్రయోగానికి కూడా పాల్పడ్డారు. పరిస్థితిని అదుపులో ఉంచేందుకు తాము కనీస బలప్రయోగాన్ని మాత్రమే చేస్తున్నామని పోలీసులు తెలిపారు.







నోయిడాలో కార్మికుల నిరసన చెలరేగిన తరువాత, కార్మికులను రెచ్చగొట్టేందుకు ప్రయత్నిస్తున్న 'అసాంఘిక' శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అధికారులను ఆదేశించారు. 'దాదాపుగా అంతరించిపోయిన నక్సలిజంను పునరుద్ధరించే కుట్ర' పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. 'కార్మికుల పేరుతో అల్లర్లు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, పారిశ్రామిక ప్రాంతా ల్లో భద్రతను పెంచాలి' అని కూడా ఆయన అన్నారు. స్థానిక అధికారులు, పారిశ్రామిక యూనిట్లతో చర్చలు జరపాలని రాష్ట్ర కార్మిక శాఖను కోరారు. అయితే, ప్రతి కార్మికుడికి గౌరవప్రదమైన జీతం, సురక్షితమైన పని వాతావరణం, ప్రాథమిక సౌకర్యాలు లభించాలని సిఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. పారిశ్రామిక యూనిట్లు కార్మిక చట్టాలను పాటించాలని, కార్మికులు లేవనెత్తిన సమస్యలను పరిష్కరించాలని ఆయన పిలుపునిచ్చారు.

నోయిడాలో కార్మికుల నిరసనల సందర్భంగా హింసను ప్రేరేపించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తులను పోలీసులు గుర్తిస్తున్నారని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఉత్తర ప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్(డిజిపి) రాజీవ్ కృష్ణ హెచ్చరించారు. ఈ అశాంతిలో పాల్గొన్న 'రెచ్చగొట్టే శక్తులు', 'బయటి శక్తుల' కోసం గాలిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఫ్యాక్టరీ కార్మికుల నిరసనలకు చొరబాటు సంబంధాలు ఉన్నాయేమోనని ఉత్తర ప్రదేశ్ ఉగ్రవాద వ్యతిరేక స్క్వాడ్ (ఎటిఎస్) దర్యాప్తు ప్రారంభించింది. నిరసనల సమయంలో జరిగిన దహనకాండ తీరు, ముఖ్యంగా వాహనాలకు నిప్పు పెట్టిన విధానం, అశాంతిని రెచ్చగొట్టడానికి పాకిస్తానీ హ్యాండ్లర్ల ఆదేశాల మేరకు ఉపయోగించినట్లు ఆరోపించబడుతున్న పద్ధతులతో సరిపోలుతుందా లేదా అని ఎటిఎస్ పరిశీలిస్తోంది.

నోయిడాలో కార్మికులు చేస్తున్న హింసాత్మక నిరసనలకు బిజెపి ప్రభుత్వ 'ఏకపక్ష విధానాలే' కారణమని సమాజ్‌వాదీ పార్టీ అధినేత, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్ ఆరోపించారు. జీతభత్యాలు పొందే ఉద్యోగులను, కార్మికులను నిర్లక్ష్యం చేస్తూ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. 'పెట్టుబడిదారులను పోషిస్తూ, కార్మికులను దోపిడీ చేసే' విధానాల వల్లే వేతనాల పెంపుకోసం జరుగుతున్న ఆందోళన తీవ్రరూపం దాల్చిందని ఆయన అన్నారు.

పరిస్థితిని సరిగ్గా నిర్వహించనందుకు ఉత్తరప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజయ్ రాయ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. నోయిడాలోని మదర్‌సన్ కంపెనీ బయట దృశ్యాలు 'ఆందోళనకరంగా' ఉన్నాయని ఆయన అన్నారు. తన 'ఎక్స్' పోస్ట్‌లో 'ద్రవ్యోల్బణం ప్రజల నడుములు విరిచేస్తున్నప్పుడు, వేతనాల పేరుతో కార్మికులు దోపిడీకి గురవుతున్నప్పుడు, యువత వీధుల్లోకి రాక తప్పదు' అని ఆయన పేర్కొన్నారు. 'ప్రకటనలు ఖాళీ కడుపులను నింపలేవు. బాష్ప వాయువు గోళాలు ఆకలికి సమాధానం ఇవ్వలేవు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను విస్మరించడం ఆపి, అణచివేతకు బదులుగా ఒక పరిష్కారాన్ని కనుగొనండి.' అని కూడా అన్నారు.

మెరుగైన వేతనం కోసం నిరసన తెలుపుతున్న వందలాది మదర్‌సన్ కార్మికులు ఫ్యాక్టరీలోకి చొరబడి, సీనియర్ సిబ్బందిని ప్రాంగణం విడిచి వెళ్లనివ్వకపోవడం గమనార్హం.

వేతనాల పెంపు, ఇతర ప్రయోజనాలు కోరుతూ పలు పారిశ్రామిక యూనిట్లకు చెందిన కార్మికులు మధ్యాహ్నం పూట నిరసన తెలుపుతుండగా, నోయిడా ఫేజ్–2లో ఈ ఆందోళన హింసాత్మకంగా మారింది. వారు ఒక పోలీస్ వ్యాన్‌ను, ఇతర వాహనాలను ధ్వంసం చేశారు. ఆ తర్వాత ఈ నిరసనలు నోయిడాలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించాయి. ఉదయం నుంచే ఈ నిరసనల కారణంగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వేతనాల పెంపు, మెరుగైన పని పరిస్థితుల కోసం కార్మికులు గత కొన్ని రోజులుగా నిరసన తెలుపుతున్నారు. వారికి హామీలు ఇచ్చినా, అవి అమలు కాలేదు.

వీక్లీ ఆఫ్‌లు, రెట్టింపు ఓవర్‌టైమ్ వేతనం, బోనస్‌లు, మెరుగైన పని ప్రదేశ భద్రత వంటి చర్యలను అధికారులు ఒకరోజు ముందు ఏప్రిల్ 12న మాత్రమే ప్రకటించారు. అంతకుముందు, నోయిడా జిల్లా మేజిస్ట్రేట్ మేధా రూపమ్ వదంతులను నమ్మవద్దని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఆమె ఒక విజ్ఞప్తిని విడుదల చేశారు. 'కార్మిక సోదర సోదరీమణులారా, దయచేసి మీ పని ప్రదేశాలకు శాంతియుతంగా చేరుకుని మీ పనిని పూర్తి చేయండి. జిల్లాలో సామరస్యం, శాంతిభద్రతలను కాపాడటానికి సహకరించండి. వదంతులను పట్టించుకోవద్దు.' అని పేర్కొన్నారు. కార్మికుల సహాయంకోసం ఆమె కంట్రోల్ రూమ్ నంబర్లను కూడా విడుదల చేశారు.

ఏప్రిల్ 1 నుండి అమల్లోకి వచ్చే విధంగా ఏప్రిల్ 9న హర్యానా ప్రభుత్వం 35 శాతం కనీస వేతనాన్ని పెంచుతున్నట్లు ప్రకటించిన తర్వాత నోయిడాలో నిరసనలు ప్రారంభమయ్యాయి. ఈ ప్రకటనకు ముందు, హర్యానాలోని గురుగ్రామ్‌లోని మానేసర్‌లో కార్మికులు కనీస వేతనాల పెంపును డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 3న తమ ఆందోళనను ప్రారంభించారు. మానేసర్ తర్వాత, తమ కనీస వేతనాలను పెంచాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నోయిడా కార్మికులు తమ నిరసనలను ప్రారంభించారు.

నోయిడా నిరసనల ప్రభావం త్వరలోనే ఢిల్లీకి వ్యాపించి, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. కార్మికుల ముసుగులో అసాంఘిక శక్తులు ఢిల్లీలోకి ప్రవేశించకుండా నిరోధించడానికి ఢిల్లీ పోలీసులను హై అలర్ట్‌లో ఉంచారు. సరిహద్దుల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. రోడ్లపై బారికేడ్లు ఏర్పాటు చేసి, వాహనాలను తనిఖీ చేస్తున్నారు. తాము పూర్తి అప్రమత్తతతో ఉన్నామని, అన్ని కీలక ప్రదేశాలలో తగినంత బలగాలను మోహరించామని ఢిల్లీ పోలీసులు తెలిపారు.

నిరసన త్వరలోనే తీవ్రరూపం దాల్చింది. నోయిడాలోని సెక్టార్–62, చిల్లా సరిహద్దు వద్ద ఉదయం రద్దీ వేళల్లో కార్మికులు రహదారిని దిగ్బంధించడంతో పరిస్థితి విషమించింది. దీంతో చిల్లా సరిహద్దు (ఢిల్లీ) నుంచి వచ్చే నోయిడా లింక్ రోడ్‌లో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

ఉత్తర ప్రదేశ్‌కు చెందిన కార్మిక సంఘాలు ఢిల్లీ నోయిడా సరిహద్దు సమీపంలో గుమిగూడి ప్రదర్శన నిర్వహించాయి. ఈ సందర్భంగా రహదారిలోని కొన్ని భాగాలను దిగ్బంధించి, వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగించారు. ఈ నిరసనలు పొరుగున ఉన్న ఫరీదాబాద్‌కు కూడా వ్యాపించడంతో, కీలక మార్గాల్లో భారీ ట్రాఫిక్ అంతరాయాలు ఏర్పడ్డాయి. నోయిడాలో జరుగుతున్న నిరసనల దృష్ట్యా ఘాజియాబాద్ పోలీసులను కూడా హై అలర్ట్‌లో ఉంచారు.

రాజస్థాన్‌లోని భివాడిలో సుప్రజిత్ ఇంజనీరింగ్ లిమిటెడ్ కార్మికులు చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారి, రహదారిని దిగ్బంధించడం ప్రారంభించారు. దీంతో పోలీసులు లాఠీచార్జికి పాల్పడ్డారు. పలువురు కార్మికులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

**(ఐపిఎ సర్వీస్)**

## భారత రాజకీయ దిశను శాసించే ఐదు రాష్ట్రాల ఎన్నికలు

భారత ప్రజాస్వామ్య చరిత్రలో కొన్ని ఎన్నికలు కేవలం ప్రభుత్వాలను మార్చడానికి మాత్రమే పరిమితం కావు. అవి దేశం వెళ్లే దిశను, రాజకీయ సిద్ధాంతాల బలాబలాలను, భవిష్యత్తు తరాల పాలనా విధానాన్ని నిర్ణయిస్తాయి. ప్రస్తుతం ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు అటువంటి కీలక ఘట్టానికే సంకేతంగా నిలుస్తున్నాయి. తమిళనాడు, పశ్చిమ బెంగాల్, కేరళ, అస్సాం, పుదుచ్చేరి ఎన్నికల ఫలితాలు కేవలం ఆయా రాష్ట్రాలకే పరిమితం కాకుండా 2029 సార్వత్రిక ఎన్నికలకు బలమైన పునాదిని వేయనున్నాయి. 2024 లోక్‌సభ తీర్పు తర్వాత మారుతున్న రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఈ ఐదు రాష్ట్రాల తీర్పు దేశరాజకీయాల్లో అత్యంత కీలకమైన మలుపుగా మారింది. ఇది కేవలం ఒక ప్రాంతీయ పోరు కాదు, జాతీయ స్థాయిలో అధికారం ఎటువైపు మొగ్గుతుందో తేల్చే ఒక అగ్నిపరీక్ష.

ఈ ఐదు రాష్ట్రాల పోరును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా అత్యంత వ్యూహాత్మకంగా, వ్యక్తిగత ప్రతిష్ఠగా భావిస్తున్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బిజెపి సొంతంగా మెజారిటీ సాధించలేకపోయిన నేపథ్యంలో ఈ రాష్ట్రాల్లో విజయం సాధించడం ద్వారా తమ నాయకత్వ పటిమ తగ్గలేదని నిరూపించుకోవాల్సిన అవసరం ఏర్పడింది. దీనికోసం కేంద్ర పాలక పక్షం తన శక్తినంతటినీ ధారపోస్తోంది. డజనుకు పైగా ముఖ్యమంత్రులు, వందలాదిమంది పార్లమెంట్ సభ్యులు, వేలాదిమంది పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో మోహరించడం ఈ పోరు ఎంత తీవ్రంగా ఉందో స్పష్టం చేస్తోంది. ఇది కేవలం అధికారం కోసం జరుగుతున్న పోరాటం మాత్రమే కాదు, మోదీ–షా ద్వయం ఎన్నికల వ్యూహరచన సామర్థ్యానికి ఇదొక పెద్ద పరీక్షగా పరిణమించింది.

**తూర్పు భారతంపై పట్టు.. బెంగాల్, అస్సాం సవాళ్లు**

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్‌ను ఢీకొట్టడం బిజెపికి పర్వతారోహణ వంటి సవాలుగా మారింది. 2021లో ఓటమి ఎదురైనప్పటికీ బిజెపి తన పట్టును కోల్పోకుండా ఈసారి వందకు పైగా స్థానాలను సాధించి దీదీ కోటను బద్దలు కొట్టాలని చూస్తోంది. బెంగాల్ రాజకీయాల్లో హింస, సిద్ధాంతపరమైన విభేదాలు, స్థానిక సమస్యల మధ్య బిజెపి తన జాతీయ అజెండాను ఎంతవరకు ప్రజల్లోకి తీసుకెళ్లగలదన్నది ఇక్కడ ఆసక్తికరం. మరోవైపు అస్సాంలో వరుసగా మూడవసారి విజయం సాధించి ఈశాన్య రాష్ట్రాల్లో తన తిరుగులేని ఆధిపత్యాన్ని నిరూపించుకోవాలని ఎన్‌డిఎ భావిస్తోంది. ఈ రెండు రాష్ట్రాల్లో వచ్చే ఫలితాలు బిజెపికి జాతీయ స్థాయిలో మద్దతును కూడగట్టడంలో, పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

**దక్షిణాది కోటల్లో చొరబాటు**

బిజెపికి ఎప్పుడూ ఒక అజేయమైన అడ్డుగోడగా నిలిచే దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కేరళలపై ఈసారి మునుపెన్నడూ లేనివిధంగా దృష్టి సారించారు.




ద్రావిడ సిద్ధాంతాలకు నిలయమైన తమిళనాడులో ఎఐఎడిఎంకెతో బలమైన కూటమి కట్టి, ఎం.కె. స్టాలిన్ నేతృత్వంలోని డిఎంకె ప్రభావాన్ని తగ్గించాలని గట్టి ప్రయత్నాలు జరుగుతున్నాయి. కేరళలో కూడా పాగా వేయడం ద్వారా తనపై ఉన్న ఉత్తరాది పార్టీ అనే ముద్రను చెరిపివేసి నిజమైన జాతీయ ఆధిపత్యాన్ని సాధించాలని బిజెపి ఆరాటపడుతోంది. కేరళలో కనీసం అర డజను స్థానాలను గెలవడం ద్వారా తన ఉనికిని చాటుకోవాలని వారు కనీస లక్ష్యంగా పెట్టుకున్నారు. దక్షిణాదిలో సాధించే ప్రతి చిన్న విజయం కూడా ఆ పార్టీకి భవిష్యత్తులో కేడర్‌ను విస్తరించుకోవడానికి పెద్ద ఊరటనిస్తుంది. ఈ ఎన్నికల తీర్పు ఆధారంగా దేశ రాజకీయ భవిష్యత్తు రెండు భిన్నమైన మార్గాల్లో వెళ్లే అవకాశం ఉంది. ఒకవేళ బిజెపి ఈ రాష్ట్రాల్లో ఘనవిజయం సాధిస్తే అది 2029 సార్వత్రిక ఎన్నికలకు ఒక విజయ యాత్రలా మారుతుంది. మోదీ అజేయ నాయకత్వంపై నమ్మకం పెరగడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం మరింత శక్తివంతంగా మారుతుంది.

ఆర్థిక రంగం లో భారీ సంస్కరణలు, సాంస్కృతిక జాతీయవాదం మరియు కేంద్రీకృత పాలన వైపు దేశం మరింత వేగంగా అడుగులు వేస్తుంది. దీనివల్ల ప్రతిపక్షాలు మరింత బలహీనపడి ప్రాంతీ య పార్టీలు తమ ఉనికిని కాపాడుకోవడానికి రక్షణలో పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. అధికార యంత్రాంగంపై పట్టు పెరిగి పాలనలో ఒక రకమైన నిర్ణయాత్మక ధోరణి కనిపిస్తుంది. అయితే ఫలితాలు వ్యతిరేకంగా వస్తే అది బిజెపికి భారీ రాజకీయ నష్టాన్ని కలిగిస్తుంది. 2024లో ఎదురైన స్వల్ప ఎదురుదెబ్బల తర్వాత ఇది రెండో పెద్ద దెబ్బ అవుతుంది. అప్పుడు బిజెపి తన కేంద్రీకృత నాయకత్వ శైలిని పక్కన పెట్టి సంకీర్ణ రాజకీయాలకు తలొగ్గాల్సి ఉంటుంది.

చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ వంటి మిత్రపక్షాల ప్రాధాన్యత పెరిగి కేంద్ర ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయంలో ప్రాంతీయ ఆకాంక్షలకు ఎక్కువ విలువ ఇవ్వాల్సి వస్తుంది. సిద్ధాంతాల కంటే సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలే ప్రధాన ఎజెండాగా మారుతాయి. ఇది దేశ రాజకీయాల్లో ఒక కొత్త రకమైన చర్చకు దారితీస్తుంది, అధికార వికేంద్రీకరణ వైపు మొగ్గు చూపుతుంది. రాష్ట్రాల హక్కులు, సమాఖ్య వ్యవస్థ పై చర్చ మళ్ళీ తెరపైకి వస్తుంది.

మొత్తానికి 2026 ఎన్నికలు భారత రాజకీయ ముఖచిత్రాన్ని సమూలంగా మార్చే శక్తిని కలిగి ఉన్నాయి. ఇవి కేవలం సీట్ల గణాంకాలు లేదా ఓట్ల శాతానికి సంబంధించినవి కావు. ఇవి దేశం యొక్క భవిష్యత్తు రాజకీయ గమనాన్ని నిర్ణయించే మైలురాళ్లుగా నిలుస్తాయి. మోదీ సారథ్యంలోని బిజెపి తన ప్రభావాన్ని సుస్థిరం చేసుకుంటుందా లేక ప్రాంతీయ శక్తులు తమ కోటలను కాపాడుకుని కొత్త రాజకీయ శకానికి నాంది పలుకుతాయా అన్నది ఈ ఫలితాలే తేలుస్తాయి.

దేశ ప్రజల తీర్పు ఎలా ఉన్నా అది 2029 వైపు వెళ్లే ప్రయాణంలో అత్యంత కీలకమైన, నిర్ణయాత్మకమైన మలుపుగా చరిత్రలో నిలిచిపోతుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల నాడిని పట్టుకోవడంలో ఏ పక్షం విజయం సాధిస్తుందో వేచి చూడాలి.

**వెంకగారి భూమయ్య,**
9848559863

# విద్యతోనే సామాజిక మార్పు

- అంబేద్కర్ ఆశయాలు.. స్ఫూర్తిదాయకం
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం




**ప్రజాపక్షం/కరీంనగర్:** బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేద్దామని చొప్పదండి ఎమ్మెల్యే, జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రం లోని కోర్టు చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే సహా కలెక్టర్ చిత్రా మిశ్రా, సీపీ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, సుడా చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, ఉన్నత అధికారులు, వివిధ సంఘాల నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడారు. అంబేద్కర్ చిన్నతనం నుంచి ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని, ఖండాలు సముద్రాలు దాటి ఉన్నత విద్య అభ్యసించారని పేర్కొన్నారు. ప్రపంచంలోనే మేధావిగా పేరుగాంచారన్నారు. సుమారు 30 డిగ్రీలు పూర్తి చేసిన అంబేద్కర్.. నా సేవలు నా దేశానికే ఉపయోగపడాలనే ఉద్దేశంతో భారతదేశానికి వచ్చి సేవలందించారన్నారు. విదేశాల రాజ్యాంగాలను అధ్యయనం చేసి, అన్ని వర్గాలకు మేలు చేసేలా భారతదేశ రాజ్యాంగం రూపొందించడంలో కీలకపాత్ర పోషించారని వివరించారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ ద్వారానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని గుర్తు చేశారు. పిల్లలను కూడా అంబేద్కర్ మాదిరి ఉన్నత చదువులు చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు. కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ, అంబేద్కర్ ఆలోచనలు,ఆశయాలకు అనుగుణంగా మనం పనిచేయాలని కలెక్టర్ సూచించారు. వ్యక్తిగత ఎదుగుదల కంటే సామాజిక ప్రయోజనాలే గొప్ప అని చాటిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. మనం అనుభవిస్తున్న రాజ్యాంగ ఫలాలకు అంబేద్కర్ కృషే కారణమన్నారు. ప్రజలు , సంఘాల నాయకులు ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకురావాలని, క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంబేద్కర్ జీవిత చరిత్ర చదవాలని యువతకు సూచించారు. సిపి గౌస్ ఆలం మాట్లాడుతూ అంబేద్కర్ చెప్పిన మాటలు educate organize నిరంతరం గుర్తుంచుకోవాలన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతోనే మనం ఈ స్థాయికి చేరుకున్నామని పేర్కొన్నారు. తాను ప్రభుత్వ విద్యాసంస్థల్లో, స్కాలర్షిప్ తో చదివి ఈ స్థాయికి చేరినట్లు సీపీ గుర్తు చేసుకున్నారు. జ్ఞానం, చదువే అన్ని సమస్యలకు పరిష్కారమని బలంగా నమ్మిన అంబేద్కర్ ఆ రోజుల్లోనే లండన్ వెళ్లి ఉన్నత చదువులు చదివారని వివరించారు. ఆయన చదివిన చదువుకు ఎంతో సంపాదించే వారని.. కానీ దేశం కోసం తన జీవితం త్యాగం చేసిన మహనీయుడని పేర్కొన్నారు. సుమారు 50 వేల పుస్తకాలు ఉన్న అతని ఇంటిని దేశంలోనే పెద్ద ప్రైవేట్ లైబ్రరీగా చెప్పుకుంటారని అన్నారు. కేంద్ర న్యాయ, కార్మిక మంత్రిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ, అంబేద్కర్ స్ఫూర్తితో మనం ఎడ్యుకేషన్ పై దృష్టి సారించాలని పేర్కొన్నారు. బలహీన వర్గాల అభివృద్ధికి, సామాజిక సమస్యల పరిష్కారానికి చదువే మూలమని అన్నారు. అంబేద్కర్ మాటలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని సూచించారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అంబేద్కర్ అందరివాడని.. ఆయన ఆలోచనలను మనం ఆచరించి చూపాలని పిలుపునిచ్చారు. ఆనవాయితీ ప్రకారం భీమ్ యాత్రను ప్రారంభించారు. ఎమ్మెల్యేను సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, ఆర్డిఓ మహేశ్వర్, మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్, వివిధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే ధ్యేయం

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/ముత్తారం :** రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తామని ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. అలాగేరైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం ఆయన పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని మచ్చు పేట గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు.ప్రభుత్వం రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని, సాగునీటి సరఫరా ఎరువుల లభ్యతపై కూడా ప్రత్యేక దృష్టి సారించామని మంత్రి ఈ సందర్భంగా వివరించారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎం డ నుండి రక్షణ కోసం నీడ, త్రాగునీరు వంటి కనీస సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ధాన్యం విక్రయించిన రైతులకు గడువులోగా వారి బ్యాంకు ఖాతాల్లో సొమ్ము జమ అయ్యేలా చూడాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ సిలువేరి జ్యోతి లక్ష్మ ణ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి, చొప్పరి సదానందం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలా జీ,స్థానిక ప్రజా ప్రతినిధులు,మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ నాయకులు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రపంచ మేధావి అంబేద్కర్

ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**ప్రజాపక్షం/జగిత్యాల టౌన్ :** ప్రపంచ మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు.జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్, జిల్లా ఎస్పి అశోక్ కుమార్ , మాజీ మంత్రి జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్ పర్సన్ వసంత, మున్సిపల్ చైర్ పర్సన్ వాణి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ జ్యోతి, అదనపు కలెక్టర్లు లత, రాజ గౌడ్ తదితరులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి గజమాల వేసి మాట్లాడారు.డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన రాజ్యాంగం ప్రపంచంలోనే గొప్పదని పేర్కొన్నా రు. సమానత్వం, స్వేచ్ఛ, సౌభ్రాతృత్వం అనే మూల విలువలను రా జ్యాంగం ద్వారా దేశ ప్రజలకు అందించారని తెలిపారు. రాజ్యాంగం ద్వారానే ఏర్పడిన ప్రభుత్వాలు అభివృద్ధి మరియుసంక్షేమ పథకాలు అందరికీ చేరేలా చర్యలు తీసుకుంటున్నాయని చెప్పారు. ప్రజలందరూ కలిసిమెలిసి ఉండి రాజ్యాంగ విలువలకు కట్టుబడి రాజ్యాంగం అందించిన అవకాశాలను ఉపయోగించుకొని వ్యక్తిగతంగా ఎ దిగి జగిత్యాల జిల్లాను అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచాలని కోరా రు.జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్,జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారి రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ కిషోర్, పిడిఫ్ సురేష్, డిపిఆర్ఓ నరేష్, జిల్లా స్థాయి అధికారులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, కౌన్సిలర్లు,స్థానిక ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్ లు, వివిధ శాఖల అధికారులు ప్రతినిధులు,ప్రజలు మరియు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు



**ప్రజాపక్షం/గొల్లపల్లి :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలంలోని చందోలు గ్రామంలో మంగళవారం రోడ్డు భద్రత కార్యక్రమంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అరైవ్ అలైవ్ కార్యక్రమంలో ఎస్సై ఎం కృష్ణసాగర్ రెడ్డి రోడ్డు భద్రతపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పిస్తూ రహదారి ప్రమాదాలను అరికట్టేందుకు వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.రోడ్డుపైన ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనం నడపాలని మద్యం తాగి వాహనం నడుపరాదని సూచించారు.ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత పట్ల అవగాహన ,కలిగి ఉండాలని ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూసుకోవాలని తెలియజేశారు.అనంతరం గ్రామస్తులు, అధికారులతో కలిసి రోడ్డు భద్రత నియమాలను కచ్చితంగా పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.అదేవిధంగా రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేశారు . సర్పంచ్‌తో పాటు వివిధ విభాగాల ఉద్యోగులు,మహిళలు సభ్యులుగా ఉండేలా రోడ్ సేఫ్టీ కమిటీ ఏర్పాటు చేశారు.అనంతరం చెందోలి గ్రామ శివారులో జీబ్రా క్రాసింగ్ కు మరమ్మతు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జక్కుల పావని దస్తగిరి ,ఉప సర్పంచ్ దొనకొండ గంగాధర్ , పంచాయతి కార్యదర్శి, వార్డు సభ్యులు,ఇతర సిబ్బంది,ఆశావర్కర్లు, కారోబార్ పోలీస్ సిబ్బంది గ్రామస్తులు,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం

లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాల పంపిణీ

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం తిమ్మాపూర్ తండా గ్రామానికి చెందిన భూక్య లావణ్య, శేఖర్ దంపతుల ఇందిరమ్మ ఇల్లును కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ రావు మంగళవారం ప్రారంభించారు.గ్రామంలోని మరో 5 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు,వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, సర్పంచులు శ్రవణ్, బండి రాజేష్, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ శ్రీకాంత్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దుదిగా గంగాధర్, ఎలిసే రాజు, కనుక జగన్, వెల్పుల శ్రీనివాస్, తిమ్మని రాములు,తదితర నాయకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## 'అరైవ్ అలైవ్' పోస్టర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కరీంనగర్:** అంతకుముందు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా అరైవ్ అలైవ్ కార్యక్రమ పోస్టర్ ను సిపి గౌస్ ఆలం, కలెక్టర్ చిత్ర మిశ్రా, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మీ కిరణ్, ఉన్నత అధికారులతో కలిసి వేదికపై ఆవిష్కరించారు.తలకు తగిలిన గాయాలతోనే ఎక్కువ మంది చనిపోతున్నారని.. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ క్షతగాత్రుల ప్రాణాలు కాపాడిన వారికి పీఎం రహవీర్ సింగ్ పథకం కింద అందించే బహుమతి పై అవగాహన కల్పించారు. రోడ్ సేఫ్టీ ప్రతిజ్ఞ చేయించారు.



## ఓటు అనే ఆయుధాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**ప్రజాపక్షం / చందుర్తి :** దేశం లోని ప్రతి ఒక్కరికి ఓటు అనే ఆయుధాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్ అని ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.మంగళవారం చందుర్తి మండల కేంద్రం లో దళిత సంఘాల ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా రక్తదానం చేసిన వారిని అభినందించి ప్రశంస పత్రాలు అందజేశారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు. మండల కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణకు రూపాయలు 2 లక్షలు మంజూరి చేస్తున్నట్లు తెలిపారు.మండల కేంద్రం లోని 450 ట్యాంకు ద్వారా ఆశిరెడ్డి పల్లి కొత్త చెరువుకు నీటిని విడుదల చేసి రైతులకు పెద్ద పీట వేస్తామన్నారు.ఈ కార్యక్రమం లో పలువురు ప్రజాప్రతినిధులు , నాయకులు , అధికారులు , గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




## రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు

రాష్ట్ర ఐటి, పరిశ్రమలు శాఖా మంత్రి శ్రీధర్ బాబు



**ప్రజాపక్షం/పెద్దపల్లి :** రాజ్యాంగ విలువల పరిరక్షణ లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర ఐ.టి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు.మంగళవారం పెద్దపల్లి పట్టణంలో బస్టాండ్ చౌరస్తా వద్ద నిర్వహించిన 135వ అంబేద్కర్ జయంతి వేడుకలలో రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు,ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణా రావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ల తో కలిసి పాల్గొన్నారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ 135వ అంబేద్కర్ జయంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో నివాళులు అర్పించడం జరుగుతుందని అన్నారు.స్వాతంత్రం వచ్చిన తరువాత భారతదేశానికి రాజ్యాంగం రచించడంలో డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ గా అంబేద్కర్ కీలక పాత్ర పోషించారని అన్నారు.కుల మతాలకతీతంగా ప్రపంచమే కొనియాడే విధంగా భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని మంత్రి తెలిపారు. రాజ్యాంగ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని ఉద్దేశంతో తమ నాయకుడు రాహుల్ గాంధీ నిత్యం పనిచేస్తున్నారని,ఆయన ఆదేశాల మేరకు తాము నిరంతరం పనిచేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రాబోయే తరాలకు అంబేద్కర్ స్ఫూర్తి అందే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రతి వర్గానికి తమ హక్కులు తెలియజేసే స్వాతంత్రాన్ని అందించిన రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించారని అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రభుత్వం పాలన కొనసాగిస్తుందని మంత్రి తెలిపారు. పేదలు ఆత్మగౌరవంతో జీవించాలని లక్ష్యంతో ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టామని అన్నారు. అదనపు కలెక్టర్ డి.వేణు, డిసిపి రాంరెడ్డి,గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, నాయకులు,పాల్గొన్నారు.

## 'కెజిబివి' కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

మెనూ తప్పనిసరిగా పాటించాలి



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్:** సిద్దిపేట అర్బన్ మండలంలోని మిట్టపల్లిఎల్లుపల్లి గ్రామ శివారులోని కస్తుర్బా గాంధీ బాలికల పాఠశాల(కెజిబివి)ను మంగళవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమవతి ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. వంట గదిలో వండిన ఆహార పదార్థాలను పరిశీలించగా అన్నం, పెరుగు,గుడ్డు,పప్పు,పప్పుచారు మాత్రమే వండినట్లు గ్రహించి అవి కూడా నాణ్యతను పాటించకుండా పప్పుకూర పలుచగా,సాంబార్ ఇలానే ఉంటుందా అని వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ పాటించకుండా ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అడుగగా కూరగాయల ఏజెన్సీ వారు ఇందాకే కూరగాయలు అందించారని,రోజూ మెనూ పాటిస్తున్నామని వంట సిబ్బంది కలెక్టర్‌కు తెలిపారు. ప్రస్తుతం కూరగాయలు వచ్చాయి కదా పిల్లలకు మరో కూర రుచికరంగా వండి భోజనం పెట్టాలని సిబ్బందిని ఆదేశించారు. పిల్లలకు మరో కూర వండి వడ్డించే వరకు గంట సేపు కెజిబివిలోనే ఉండి భోజనం పెట్టించారు. మెనూ తప్పనిసరిగా పాటించాలని రుచికరంగా వండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని వంట ఉపాధ్యాయులను హెచ్చరించారు.

## భారత రాజ్యాంగ పరిరక్షణకు పోరాడుదాం

లాల్ నీల్ జెండాలు ఏకం కావాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి :** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని మంగళవారం నాడు స్థానిక భాస్కరరావు భవన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ,దళిత హక్కుల పోరాట సమితి(డిహెచ్‌పిఎస్) నగర సమితిల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా హాజరైన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్, ఎఐటియుసి కేంద్ర ఉప ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కామ్రేడ్ కె స్వామి,డిహెచ్‌పిఎస్ నాయకులు ఎర్రల రాజయ్య లు హాజరై అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం తెల్ల దొరల నిరంకుశత్వానికి దోపిడీకి బలైన భారత పౌరులు స్వతంత్ర అనంతరం కూడా నల్లదొరల దోపిడీకి బలికాకుండా స్వతంత్ర ఫలాలు అందరికీ అందాలన్న ఉద్దేశంతో భారత రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు భారత పౌరులంతా రుణపడి ఉండాలని అన్నారు. సిపిఐ ప్రజా సంఘాల నాయకులు తాళ్లపల్లి మల్లయ్య, ఎజ్జా రాజయ్య, ఆసాలనవీన్,ఆసాల రమ, శనిగరపు తిరుమల, దుబాసి రేణుక, అబ్దుల్ కరీం, జగదీశ్వర్ , బూడిద మల్లేష్ గంగారపు చంద్రయ్య, జగన్,చిలుముల రాజయ్య,కుమార స్వామి, పాల్గొన్నారు.



## అంబేద్కర్ ఆశయాలు నేటికీ మార్గదర్శకం

మాజీ మంత్రి హరీష్‌రావు

**ప్రజాపక్షం/ సిద్దిపేట :** అంబేద్కర కేవలం ఒక వర్గానికి పరిమితం కాదని అందరి వాడని, కొంత మంది కావాలని అంబేద్కర్‌ను ఒక వర్గానికి ఆ ఆపాదించే కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. భారతదేశం ప్రపంచంలో అతి పెద్ద ప్రజస్వామ్యదేశంగా ఎదుతుందని అంటే అది అంబేద్కర్ రచించిన స్ఫూర్తి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం తడ్కపల్లి, రూరల్ మండలం బంజెరుపల్లిలో అంబేద్కర్ విగ్రహాలను మాజీ మంత్రి హరీష్‌రావు ఆవిష్కరించారు. ఏగ్రామానికి ఎవ్వరు వచ్చిన మొదట ఆహ్వానం పలికేది అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ స్ఫూర్తిని రగిలించే విధంగా గ్రామంలో ఆయన జయంతిరోజున విగ్రహం ఏర్పాటు చేయటం చాల సంతోషకరమన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఎదుగుతుందంటే అది అంబేద్కర్ రచించిన స్ఫూర్తి అన్నారు. అమెరికా లాంటి దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావలంటే దశాబ్దాల కాలం పట్టిందని, మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. నేటి యువత అంబేద్కర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. పేదరికం చదువుకు అడ్డుకాకుడదని అంబేద్కర్‌ను చూసి నేర్చుకోవాలన్నారు. అంబేద్కర్ మంచి జీవితం అనుభవించాలంటే విదేశాల్లో ఎక్కడైన స్థిరపడేవారని కాని దేశంలోని అణగారిన వర్గాల కోసం పోరాడి విజయం సాధించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి ఆశయాలను రాష్ట్రంలో ముందుకు తీసుకోవాల్సింది పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి ఏమిచేయలేక చేతులు ముడుచుకొని కూర్చుందన్నారు. చదువుకున్న పిల్లలకు 10 తరగతి పాసయితే 10వేలు, ఇంటర్ పాసయితే 25వేలు, డిగ్రీ పాసయితే 2లక్షలు ఇస్తానని చెప్పి ఎస్సీ,ఎస్టీ విద్యార్థులను నమ్మించి మోసం చేశారన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఈ రెండున్నర ఏండ్లలో ఎస్సీ,ఎస్టీ బిసి విద్యార్థులకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. దేశంలోని 28 రాష్ట్రాల్లో సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన ఒకే నాయకుడు కెసిఆర్ అన్నారు. హైదరాబాద్‌లో నడిబొడ్డున అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే కెసిఆర్ పెట్టింఆరనని తాళం వేసినట్లు తెలిపారు. కనీసం అంబేద్కర్‌కు దండ కూడ వేయని సంకుచిత మనస్తత్వం ఉన్న వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువత ఆన్‌లైన్ గేమ్‌లాడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్.మత్తు పదార్థాలు. వ్యసనాలకు దూరంగా ఉండాలని హరీష్‌రావు సూచించారు.పోరాటమే లేకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహాలకు మాజీ మంత్రి హరీష్‌రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.



## ఎక్మో యంత్రం ద్వారా మహిళ.. ప్రాణాలను నిలబెట్టిన యశోద బృందం

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** సోమాజిగూడలోని యశోద హాస్పిటల్ వైద్యుల బృందం మంచిర్యాలకు చెందిన మౌనిక (29) సంవత్సరాల మహిళ ప్రాణాలను అత్యాధునిక జీవనాధార చికిత్స ఎక్మో ద్వారా విజయవంతంగా రక్షించినట్లు మంగళవారం కరీంనగర్ యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో క్రిటికల్ కేర్ వైద్యుడు డా.ఎం.కార్తీక్ తెలిపారు. రాత్రి సమయంలో అత్యంత విషమ పరిస్థితిలో ఆసుపత్రికి తీసుకువచ్చిన ఆమెకు పరిస్థితి తీవ్రతను గుర్తించిన క్రిటికల్ కేర్ బృందం, కార్డియోథొరాసిక్ పల్మనాలజీ విభాగాల వైద్యులతో కలిసి డా.ఎం.వి రావు మార్గదర్శకత్వంలో వెంటనే ఎక్మో చికిత్సను ప్రారంభించామన్నారు. ఎక్మో అనేది గుండె, ఊపిరితిత్తుల పనిని తాత్కాలికంగా భర్తీ చేసే ప్రత్యేక జీవనాధార యంత్రమని, ఇది శరీరం నుంచి రక్తాన్నీ తీసి ఆక్సిజన్ ను జోడించి కార్బన్ డయాక్సైడ్ తొలగించి మళ్లీ శరీరంలోకి పంపుతుందన్నారు. దీనివల్ల గుండె, ఊపిరితిత్తులు విశ్రాంతి తీసుకుని కోలుకునే అవకాశం లభిస్తుందని, అదే సమయంలో యాంటీ బయోటిక్స్ వంటి చికిత్సలు అసలు ఇన్ఫెక్షన్ ను తగ్గిస్తాయని పేర్కొన్నారు. ఊపిరితిత్తుల మార్పిడి సమయంలో గానీ, ఊపిరితిత్తులు చేయలేని పని ఎక్మో చేస్తుందని తెలిపారు. ఎక్మో యంత్రం రోగి ప్రాణాలను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషించిందన్నారు. ఆరు రోజుల తరువాత రోగి గుండె పనితీరు మెరుగుపడడంతో ఎక్మో తొలగించి రోగి కోలుకున్నాక డిశ్చార్జ్ చేశామని తెలిపారు. తీవ్రమైన పరిస్థితుల్లో ఉన్న రోగులను ఎక్మో సౌకర్యం ఉన్న ఆసుపత్రులకు సమయానికి తరలించడం ఎంత ముఖ్యమోతెలుసుకోవాలని ఆయన పేర్కొన్నారు.



# సన్‌రైజర్స్‌కు రెండో విజయం..!

పంతొమ్మిదో సీజన్‌లో వరస ఓటములకు సన్‌రైజర్స్ హైదరాబాద్ గుడ్‌బై చెప్పేసింది. సొంత గడ్డపై అదరగొట్టిన ఆరెంజ్ ఆర్మీ టాపర్ రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తుగా ఓడించింది. ఇషాన్ కిషన్(91) బ్యాటుతో విధ్వంసం సృష్టిస్తే.. కుర్ర పేసర్లు ప్రఫుల్ హింగే(4–34), షకీబ్ హుస్సేన్(4–24)లు రాజస్థాన్ బ్యాటర్లను బెంబేలెత్తించారు. ప్రఫుల్ ఒకే ఓవర్లో మూడు వికెట్లతో టాప్‌ఆర్డర్‌ను కూల్చగా.. టెయిలెండర్లను హుస్సేన్ మడతపెట్టేశాడు. అంతే.. సన్‌రైజర్స్ జట్టు ఉప్పల్ మైదానంలో సగర్వంగా, సంబురంగా గెలుపు తోవ తొక్కింది. ఐపిఎల్‌లో బ్యాటర్లనే నమ్ముకొనే సన్‌రైజర్స్ హైదరాబాద్‌ను ఈసారి బౌలర్లు గెలిపించారు. ఈసీజన్‌లో ఓడిన మూడు మ్యాచుల్లో బౌలర్లే విలన్లు.. కాగా ఉప్పల్‌స్టేడియంలో మాత్రం పోటీ పడి వికెట్లు తీసి రాజస్థాన్ రాయల్స్‌కు తొలి ఓటమి రుచి చూపించారు. 217 పరుగుల ఛేదనలో తొలి ఓవర్‌లోనే ప్రఫుల్ హింగే (4–34) మూడు వికెట్లతో చరిత్ర సృష్టించాడు. మొదటి బంతికే వైభవ్ సూర్యవంశీ(0)ని బోల్తా కొట్టించాడీ కుర్రాడు. పెద్ద షాట్ ఆడాలనుకున్న వైభవ్ బంతిని వికెట్ల వెనకాల గాల్లోకి లేపగా.. వికెట్ కీపర్ సలీల్ అరోరా ఒడుపుగా అందుకున్నాడు. ఆ షాక్ నుంచి తేరుకునేలోపే ధ్రువ్ జరెల్(0)ను బౌల్డ్ చేశాడీ పేసర్. అంతేనా.. అరంగేట్రం మ్యాచ్ ఆడుతున్న ప్రిటోరియస్(0)ను ఔట్ చేసి రాజస్థాన్‌ను గట్టి దెబ్బ కొట్టాడు ప్రఫుల్. ఆ తర్వాతి ఓవర్‌లో యశస్వీ జైస్వాల్(1)ను షకీబ్ హుస్సేన్ ఔట్ చేయడంతో 2 పరుగులకే రాజస్థాన్ నాలుగు కీలక వికెట్లు కోల్పోయింది. ఇక ఆ జట్టు చిత్తుగా ఓడడం ఖాయమనుకున్న వేళ రవీంద్ర జడేజా (48), డొనొవాన్ ఫెరీరా(69) క్రీజులో పాతుకుపోయారు. సన్‌రైజర్స్ బౌలర్లను విసిగిస్తూ.. సింగిల్స్, డబుల్స్ దొంగిలించారు. కుదురుకున్నాక గేర్ మార్చిన ఫెరీరా ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడ్డాడు. సెంచరీ భాగస్వామ్యం నెలకొల్పిన ఈ జోడీని ఫెరీరాను బౌల్డ్ చేసి విడదీశాడు హుస్సేన్. కాసేపటికే మలింగ ఓవర్‌లో జడ్డూ వెనుదిరిగాడు. మరోసారి బంతి అందుకున్న హుస్సేన్ రెండు వికెట్లు తీసినా.. ఆఖర్లో తుషార్ దేశ్‌పాండే(25) సిక్సర్లతో హోరెత్తించాడు. కానీ, మలింగ ఓవర్లో షాట్ గురి తప్పగా ఇషాన్ చేతికి చిక్కాడు. దాంతో.. రాజస్థాన్ 159కి కుప్పకూలగా 57 పరుగుల తేడాతో సన్‌రైజర్స్ గెలుపొందింది.







## వరల్డ్‌కప్ హీరో శాంసన్‌కు ఐసిసి అవార్డు

పొట్టి వరల్డ్‌కప్‌లో పిడుగువల్లే విరుచుకపడిన సంజూ శాంసన్‌కు తగిన గుర్తింపు దక్కింది. సంచలన ఇన్నింగ్స్‌తో భారత్ మూడోసారి టి–20 ప్రపంచకప్ గెలవడంలో కీలకమైన సంజూకు ఐసిసి అవార్డు లభించింది. స్వదేశంలో జరిగిన టోర్నీలో హ్యాట్రిక్ అర్ధ శతకాలతో భారత్‌ను విజేతగా నిలిపిన సంజూ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్' అవార్డుకు ఎంపికయ్యాడు. మార్చి నెలకు ఐసిసి జరిపిన ఓటింగ్‌లో టీమిండియా పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రాను వెనక్కి నెట్టేసి శాంసన్ ఈ గౌరవాన్ని అందుకున్నాడు. మహిళల విభాగంలో అమేలియా కేర్ అవార్డును ఎగరేసుకుపోయింది. భారత్, శ్రీలంక వేదికగా జరిగిన పొట్టి ప్రపంచకప్‌లో చిరస్మరణీయ ఆట ఆడిన సంజూ శాంసన్‌ను ఐసిసి అవార్డు వరించింది. క్వార్టర్ ఫైనల్ లాంటి మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై 97.. ఆపై ఇంగ్లండ్ మీద 89, ఫైనల్లో న్యూజిలాండ్‌పై అర్ధ శతకంతో రెచ్చిపోయిన సంజూ.. ఐసిసి ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డు గెలుపొందాడు. తనకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు రావడం పట్ల శాంసన్ సంతోషం వ్యక్తం చేశాడు.

## ఆరెంజ్ ఆర్మీకి గుడ్‌న్యూస్... కమిన్స్ వచ్చేస్తున్నాడు!

పంతొమ్మిదో సీజన్‌లో రెండో విజయంలో ప్లే ఆఫ్స్ రేసులోకి దూసుకొచ్చింది సన్‌రైజర్స్ హైదరాబాద్. బ్యాటర్లే కాదు మేమూ జట్టును గెలిపించగలమని అరంగేట్రం మ్యాచ్‌లోనే కుర్రాళ్లు నిరూపించడంతో జోరు మీదున్న ఆరెంజ్ ఆర్మీకి మరో గుడ్‌న్యూస్. మాజీ కెప్టెన్, వెటరన్ పేసర్ ప్యాట్ కమిన్స్ త్వరలోనే స్క్వాడ్‌తో కలువనున్నాడు. ఫిట్‌నెస్ పరీక్షల అనంతరం నేరుగా భారత్‌కు వచ్చేయనున్నాడు ప్యాటీ. ఐపిఎల్ కోసం మార్చి 27న భారత్‌కు వచ్చేసిన కమిన్స్ అనుకోకుండా టోర్నీ మధ్యలోనే స్వదేశం వెళ్లాడు. ప్రస్తుతం ఆస్ట్రేలియాలోనే ఉన్న ప్యాటీ.. బుధవారం ఫిట్‌నెస్ పరీక్షలకు హాజరు కానున్నాడు. ఒకవేళ ఫిట్‌నెస్ టెస్టులో గట్టెక్కితే అతడు మళ్లీ స్క్వాడ్‌లో చేరతాడని సన్‌రైజర్స్ యాజమాన్యం ఆశలు పెట్టుకుంది. అన్నీ అనుకున్నట్టు జరిగితే ఏప్రిల్ 17న కమిన్స్ హైదరాబాద్‌కు వస్తాడు. మరుసటి రోజు ఉప్పల్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ మ్యాచ్‌కు ఈ వెటరన్ పేసర్ అందుబాటులో ఉండే అవకాశముంది.



# మహిళ

## ఆధునిక భారతదేశంలో మహిళల విద్య

ఆధునిక భారతదేశంలో మహిళల విద్య గణనీయంగా అభివృద్ధి చెందింది. ప్రభుత్వ సంస్కరణలు మరియు విద్యా కార్యక్రమాల వల్ల మహిళల అక్షరాస్యత శాతం పెరిగింది. 2021 జనగణన నివేదిక ప్రకారం మహిళల అక్షరాస్యత శాతం సుమారు 91.95% వరకు చేరుకుంది. ప్రస్తుతం మహిళలు హెచ్‌ఆర్, బ్యాంకింగ్, వ్యవసాయం, సాంకేతిక రంగం వంటి అనేక రంగాల్లో పనిచేస్తున్నారు. మహిళలను చదివించడం వల్ల దేశ ఆర్థిక, సామాజిక, అభివృద్ధి రంగాలకు పెద్దఎత్తున మద్దతు లభిస్తుంది. అయితే ఇంకా కొన్ని అడ్డంకులు కొనసాగుతునే ఉన్నాయి. వాటిలో సాంస్కృతిక పరిమితులు, ఆర్థిక సమస్యలు, విద్యా మౌలిక వసతుల లోపం వంటికి కీలకం. ఇంకా కొన్ని ప్రాంతాల్లో పాత విద్యా విధానాలు కొనసాగడం వల్ల ఆధునిక అవసరాలకు అనుగుణంగా విద్య పొందడం కష్టమవుతోంది.

### భారతదేశంలో మహిళల ఉన్నత విద్య చరిత్ర

భారతదేశంలో మహిళల ఉన్నత విద్య అభివృద్ధి చాలా సంక్లిష్టంగా జరిగింది. లింగ అసమానత, సామాజిక వివక్ష మహిళల ఉన్నత విద్యకు పెద్ద అడ్డంకిగా నిలిచాయి. 1849లో కలకత్తా (నేటి కోల్‌కతా)లో 'నేటివ్ ఫిమేల్ స్కూల్' అనే మొదటి బాలికల పాఠశాల స్థాపించబడింది. తరువాత ఈ పాఠశాల 'బెథునే స్కూల్'గా మారింది. 1879లో ఇది 'బెథునే కాలేజ్'గా రూపాంతరం చెంది, ఆసియాలోనే పురాతన మహిళా కళాశాలగా నిలిచింది.1878లో యూనివర్సిటీ ఆఫ్ కలకత్తా మహిళలను డిగ్రీ కోర్సుల్లో చేర్చిన మొదటి భారతీయ విశ్వవిద్యాలయంగా నిలిచింది. 1882లో కాదంబిని గంగూలీ, చంద్రముఖి బోస్ కళకత్తా విశ్వవిద్యాలయం నుండి బ్యాచిలర్ ఆఫ్ ఆరట్స్ పట్టా పొందిన మొదటి మహిళలు అయ్యారు. 1913లో బరోడా కాలేజీలో ప్రవేశం పొందిన మొదటి మహిళగా హంస మెహతాగుర్తింపు పొందింది. 1916లో ధోండో కేశవ్ కార్వే స్థాపించిన 'శ్రీమతి నథీబాయి దామోదర్ థాకెర్సే మహిళా ర్సిటీ మన భారతదేశపు మొదటి మహిళా విశ్వవిద్యాలయంగా చరిత్రలో నిలిచింది.

### మహిళల విద్య కోసం పోరాడిన నాయకులు

భారతదేశంలో మహిళల విద్యను ప్రోత్సహించడానికి అనేక సామాజిక సంస్కర్తలు కృషి చేశారు. 1848లో జ్యోతిరావు పూలే, సావిత్రీ పూలే బాలికల కోసం దేశపు మొదటి పాఠశాలను ప్రారంభించారు. తూర్పు భారతదేశంలో రాజా రామ్‌మోహన్ రాయ్, ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్, రాంగోపాల్ ఘోష్, రాజా దక్షినారంజన్ ముఖర్జీ, మదన్ మోహన్ తర్కాలంకర్ వంటి ప్రముఖ సంస్కర్తలు మహిళల విద్యను ప్రోత్సహించారు. మదన్ మోహన్ తర్కాలంకర్ 1849లో బాలికల కోసం పాఠశాల స్థాపించడంలో కీలక పాత్ర పోషించారు.1849 నాటికి మద్రాస్ ప్రాంతంలో మిషనరీ పాఠశాలల్లో 8,000కు పైగా బాలికలు చదువుకుంటున్నట్లు రికార్డులు సూచిస్తున్నాయి.



### బ్రిటిష్ కాలంలో మహిళల విద్య

బ్రిటిష్ పాలన సమయంలో మహిళల విద్యకు క్రమంగా ప్రాధాన్యం లభించింది. 1854లో ఈస్ట్ ఇండియా కంపెనీ మహిళల విద్య, ఉద్యోగ అవకాశాలను అధికారికంగా గుర్తించింది. 1821లో తిరునల్వేల్లిలో మొదటి బాలికల బోర్డింగ్ పాఠశాలను స్థాపించారు. 1840లో స్కాటిష్ చర్చి సొసైటీ సుమారు 200 మంది హిందూ బాలికలతో ఒక పాఠశాలను ప్రారంభించింది. అయితే, ఆ కాలంలో విద్య ప్రధానంగా ఉన్నత వర్గాలు, ధనిక కుటుంబాలకే అందుబాటులో ఉండేది. అయినప్పటికీ మహిళల అక్షరాస్యత శాతం క్రమంగా పెరిగింది. 1882లో మహిళల అక్షరాస్యత శాతం 0.2% మాత్రమే ఉండగా, 1947లో అది 6%కు పెరిగింది.



### ప్రాచీన భారతదేశంలో మహిళల విద్య

ప్రాచీన భారతదేశంలో మహిళలకు చదువు మరియు రచనా స్వేచ్ఛ ఉండేది. ఆ కాలంలో మహిళల విద్యకు చాలా ప్రాధాన్యం ఇచ్చేవారు. అనేక మంది మహిళా పండితులు, ఉపాధ్యాయులు కూడా ఉన్నారు. మహిళల విద్యను ప్రధానంగా రెండు విద్యా విధానాలుగా విభజించారు. ఒకటి 'బ్రహ్మవాదినులు' కాగా, మరొకటి 'సద్యోద్వాహలు'.(తత్వశాస్త్రం, ధర్మశాస్త్రాలను జీవితాంతం అధ్యయనం చేసే మహిళలను బ్రహ్మవాదినులు అని పిలిచేవారు. అదే విధంగా వివాహం వరకు చదువుకునే విద్యార్థినులను సద్యోద్వాహలుగా పేర్కొనేవారు. వీరికి జీవన విలువలు, తత్వశాస్త్రం, సామాజిక ఆలోచనలు బోధించేవారు. కానీ, క్రమంగా పితృస్వామ్య ధోరణి విపరీతంగా పెరిగిపోవడంతో మహిళల హక్కులకు కోతలుపడ్డాయి. ఆ క్రమంలోనే మహిళలు విద్యకు దూరమయ్యారు. కుల, మతాచారాల నుంచి ఆచార వ్యవహారాల వరకూ ఎన్నో పేర్లతో మహిళలను విద్యకు నోచుకోకుండా చేయడం ఒక విధానంగా మారింది.

### స్వతంత్ర భారతదేశంలో మహిళల విద్య



స్వాతంత్ర్యం వచ్చిన ప్రారంభ సంవత్సరాల్లో మహిళల విద్యపై తగినంత దృష్టి పెట్టలేదు. తరువాత విద్యా అభివృద్ధి కోసం యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) ఏర్పాటైంది. అయితే మొదట్లో యుజిసి కూడా మహిళల అక్షరాస్యతను పెద్దగా పెంచలేకపోయింది. 1958లో మహిళల విద్యను ప్రోత్సహించడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటైంది. తరువాత మహిళలకు సమాన అవకాశాలు కల్పించడానికి అనేక విద్యా విధానాలు రూపొందాయి. అనేక కమిటీలు ఏర్పాటు చేశారు. 1964లో విద్యా కమిషన్ మహిళల విద్యను ప్రోత్సహించడం,పేదరికాన్ని తగ్గించడంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది.

# అంబేద్కర్ రాజ్యాంగమే మార్గదర్శకం

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/భువనగిరి :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే దేశానికి మార్గదర్శకం అని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ యాదాద్రి జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నెల్లికంటి సత్యం మాట్లాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ చేసిన పోరాటం నేటితరానికి ఆదర్శమన్నారు. రాజ్యాంగ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని తెలిపారు. పజల హక్కులను కాపాడుకోవడంలో అంబేద్కర్ ఆలోచనలు మార్గదర్శకమని నెల్లికంటి సత్యం తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి ఇమ్రాన్, ఎఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, నాయకులు బద్ధం వెంకట్ రెడ్డి, ముంతాజ్ బేగం, లక్ష్మి, నిర్మల, రాజు, చింటూ, శ్యామ్, రాజశేఖర్, రమేష్ పాల్గొన్నారు.

**ఆదిలాబాద్ రూరల్ :** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆశయసాధనకు కృషిచేయాలని సిపిఐ ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సిపిఐ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితిసభ్యురాలు ముడుపు నళినిరెడ్డి, నాయకులు కుంటాల రాములు, అమీనా ఖాన్, కంలే రామదాస్, మహబూబ్ ఖాన్, అరుణ్ కుమార్, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

**వరంగల్ :** బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్ సిపిఐ వరంగల్ జిల్లా కార్యదర్శి షేక్ బాష్ మియా అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా సిపిఐ వరంగల్ జిల్లా పార్టీ కార్యాలయం శివ నగర్ తమ్మెర భవన్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండు లక్ష్మ ణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు గుండె బద్రి, వీరగోని శంకరయ్య, జిల్లా సమితి సభ్యులు జన్ను రవి, పరికిరల రమేష్, మస్క సుదీర్, రాచర్ల రాజేందర్, లావుడ్య దస్రు, ఎండి యాకుబ్, చిట్యాల సువర్ణ, శ్వేత, సంద్ర కుమార్, చిరంజీవి, సారంగం, శంషోద్దీన్, హరిబాబు, వెంకటాద్రి పాల్గొన్నారు.



భువనగిరిలో...

### రాజ్యాంగంపై దాడులను తిప్పి కొట్టాలి

**మంచిర్యాల:** ప్రజాస్వామ్యాన్ని కాపాడేది రాజ్యాంగమేనని, దానిపై జరిగే దాడులను తిప్పి కొట్టాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు కలవేణ శంకర్ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లాకేంద్రంలోని ఐబి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మ ణ్‌తో కలిసి కలవేణ శంకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కోసం అంబేద్కర్ తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మేకల దాసు, ఇప్పకాయల లింగయ్య, పట్టణ కార్యదర్శి కలిందర్ అలీ ఖాన్, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి దేవి పోచన్న, చాడ మహేందర్‌రెడ్డి, మారుపెల్లి రవి, పొనగంటి యోసేపు తదితరులు పాల్గొన్నారు.

**సూర్యాపేట టౌన్ :** ప్రజాస్వామ్యాన్ని కాపాడేది రాజ్యాంగమే దానిపై దాడులను అడ్డుకుందామని సిపిఐ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లాకేంద్రంలో ఖమ్మం క్రాస్ రోడ్డులో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఎఐవైఎఫ్ పట్టణ కార్యదర్శి ఎడెల్లి శ్రీకాంత్ పాల్గొన్నారు.

**జనగామ :** అంబేద్కర్ ఆశయాలే భారత్‌ను ఐక్యంగా ఉంచుతాయని మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జనగాం జిల్లా కార్యదర్శి సిహెచ్ రాజారెడ్డి అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలు సిపిఐ ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య, నాయకులు మోటే శ్రీశైలం, చామకూర యాకుబ్, యాదలక్ష్మి, చామకూర తిరుమలేశా, అనుకొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### రాజ్యాంగ పరిరక్షణే సరైన నివాళి-

**ఖమ్మం :** బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడమే అంబేద్కర్‌కు మనమిచ్చే సరైన నివాళిఅని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు బాగం హేమంతరావు తెలిపారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని జెడ్పీసెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి బాగం పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి దండి సురేష్, నగర కార్యదర్శి ఎస్‌కె జానిమియా, నాయకులు ఎండి. సలాం, సింగు నర్సింహరావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివ రెడ్డి, నాయకులు గాదె లక్ష్మీ నారాయణ, తాటి నిర్మల, వరదా నర్సింహారావు, పోటు పూర్ణ చంద్రరావు, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**భద్రాద్రి కొత్తగూడెం :** అంబేద్కర్ ఆశయాలు సమాజానికి దిక్సూచి అని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్‌పాషా అన్నారు. కొత్తగూడెం పట్టణంలోని పోస్టాఫీస్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన జయంతి వేడుకలు సాబీర్‌పాషా మాట్లాడారు. అంబేద్కర్ విగ్రహానికికొత్తగూడెం మేయర్ మూడ్ గణేష్‌తో కలిసి సాబీర్‌పాషా పూల మాలలు నివాళి అర్పించారు. .సిపిఐ జిల్లా కార్యాలయం శేషగిరి భవన్‌లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, గనిగళ్ల వీరస్వామి, వంగ వెంకట్, నేరెళ్ల రమేష్, కే రత్నకుమారి, నేరెళ్ల శ్రీనివాస్, గుమ్మడెల్లి దుర్గయ్య, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, ధర్మరాజు, రామ్‌చందర్ పాల్గొన్నారు.

**కోరుట్ల :** అంబేద్కర్ జయంతి సందర్భంగా కోరుట్ల పట్టణంలోని సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జగిత్యాల జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, ఎఐటియుసి జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు, సి.ప్రభాకర్ స్మారక గ్రంథాలయం కమిటీ నేతలు రాస భూమయ్య, పాతర్ల విజయ్ సుతారి గంగమని, వికె ఓం ప్రకాష్, చెన్న మమత, ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ సమీర్, న్యాయవాదులు రాస గౌతమ్, మర్రి పెల్లి గంగాధర్ ఉపాధ్యాయులు బి.అశోక్, వృద్ధుల సంక్షేమ సంఘం అధ్యక్షులు రాచకొండ పెద్ద దేవయ్య పాల్గొన్నారు.

**మహబూబ్‌నగర్ :** సిపిఐ మహబూబ్‌నగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాకి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్, జిల్లా నాయకులు కొండపల్లి రాము, పి.సురేష్, కె.పద్మావతి, మహేష్ బాబు, సత్యనారాయణ రెడ్డి, భార్గవి, శ్రీనివాసులు, ఎఐఎస్‌ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, సి.రాజు, అధ్యక్ష,కార్యదర్శులు, లక్ష్మ ణ్, రాజశేఖర్, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి గౌలి ఆనంద్, ఇందిరా అక్క, విగ్నేష్, సుందర్ రాజు, ఏఐఎస్‌ఎఫ్ నాయకులు, పవన్‌కుమార్‌రెడ్డి, శేఖర్, భరత్, తదితరులు పాల్గొన్నారు.



మంచిర్యాలలో...



ఆదిలాబాద్‌లో...



వరంగల్‌లో...



జనగామలో...



మహబూబ్‌నగర్‌లో...



సూర్యాపేటలో...



భద్రాచలంలో...



కోరుట్లలో...



ఖమ్మంలో...

# అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందినవారు

### ఎంపి డాక్టర్ కడియం కావ్య



**ప్రజాపక్షం/హనుమకొండ:** భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గారి 135వ జయంతి సందర్భంగా హనుమకొండలోని అంబేద్కర్ విగ్రహానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మీడియాతో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అన్ని వర్గాలకు చెందిన మహానుభావుడని పేర్కొన్నారు. దేశంలోని అన్ని కులాలు, మతాలు, వర్గాలకు సమాన హక్కులు కల్పించేందుకు ఆయన కృషి చేశారని తెలిపారు.అయితే కేంద్ర బీజేపీ అంబేద్కర్‌ను ఒక వర్గానికి పరిమితం చేసే ప్రయత్నం చేస్తుందని ఎంపీ విమర్శించారు. ఇటువంటి చర్యలు సమాజంలో విభజనకు దారి తీస్తాయని హెచ్చరించారు. రానున్న 16, 17, 18 తేదీల్లో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న మహిళా బిల్లుపై కేంద్ర ప్రభుత్వం పారదర్శకత పాటించడం లేదని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆరోపించారు. బిల్లులోని అంశాలపై ఎంపీలకు పూర్తి సమాచారం ఇవ్వకుండా ముందుకు సాగడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతాలు, కులాల పేరుతో ప్రజలను విభజించి పాలించాలని చూస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎస్సీ/ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్టాల్ ను వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య పిలుపునిచ్చారు.

**ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన మహనీయులు అంబేద్కర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

దళిత క్రిస్టియన్లకు రిజర్వేషన్లు వర్తించవు అని సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పునర్ సమీక్షించుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు. భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో కొందరు రాజ్యాంగానికి తూట్లు పొడవాలని, దళితుల రిజర్వేషన్లను కలరాసే ప్రయత్నం చెస్తున్నారని ఆరోపించారు. అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దళితులకు, బడుగు బలహీన వర్గాలకు కల్పించిన రిజర్వేషన్లు లేకపోతే ఇప్పుడు ఎక్కడ ఉండేవాళ్ళమో తలచుకుంటేనే భయంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, దళిత సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్య ఫౌండేషన్ సేవలు ఆదర్శనీయం

### ఎంపి డాక్టర్ కడియం కావ్య



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** విద్యఫౌండేషన్, వరంగల్ ఆధ్వర్యంలో సంస్థ 12వ వార్షికోత్సవ వేడుకలు హనుమకొండ లష్కర్ బజార్ లో గల ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. తొలుత కార్యక్రమంలో అతిథులచే అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలను అలంకరించి, జ్యోతి ప్రజ్వలన చేశారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్ల మహేందర్ అధ్యక్షోపన్యాసం చేస్తూ దివ్యాంగ, అనాథ విద్యార్థుల విద్యాభివృద్ధికోసం గత 12 సంవత్సరాలుగా కృషి చేస్తున్నదని అన్నారు. గౌరవ అతిథిగా విచ్చేసిన హనుమకొండ జిల్లా విద్యాశాఖాధికారి ఎల్వీ. గిరిజా గౌడ్ మాట్లాడుతూ ప్రతియేట 10వ తరగతిలో మెరిట్ సాధించిన దివ్యాంగ, అనాథ విద్యార్థులకు విద్య ఫౌండేషన్ ప్రతిభా పురస్కారాలు ను అందజేస్తూ స్ఫూర్తివంతమైన కార్యక్రమాలను నిర్వహిస్తున్న ఫౌండేషన్‌కు అభినందలు తెలియజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య మాట్లాడుతూ నిరంతరం సమాజంలో ఉంటేనే వివిధ సమస్యలపై అవగాహన ఏర్పడుతుందని, అప్పుడే వాటిపై పోరాడి విజయం సాధించగలమని, సమాజంలో ఇప్పటికి అనేక అసమానతలు కొనసాగుతున్నాయనీ, ముఖ్యంగా మహిళలు సంఘటిత శక్తిగా మారినప్పుడే దేశం అభివృద్ధిపథంలో నడుస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమ్యూనిటి మొబలైజ్ అధికారి ఎన్నంశెట్టి సుమాదేవి, ఫౌండేషన్ గౌరవ సలహాదారులు గురిజాల తిరుపతిరెడ్డి, పొట్లపల్లి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ కేశిరెడ్డి మాధవి లు అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం 10వ తరగతిలో ప్రతిభ కనపరిచిన 20 మంది విద్యార్థులకు అతిథులచే విద్య ఫౌండేషన్ ప్రతిభా పురస్కారాలు అందించారు.

## అంబేద్కర్ కొందరి వాడు కాదు.. అందరి వాడు: ఝాన్సీ రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తి:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు అని టిపిసిసి ఉపాధ్యక్షురాలు, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిర్వహించిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిధిగా పాల్గొని పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి మహోత్తర విలువలను అందించిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. విద్య, ఐక్యత, చైతన్యం ద్వారానే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం అంబేద్కర్ అవార్డు గ్రహీత చిర్ర మల్లయ్యను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి, సుధీర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, మాచర్ల ప్రభాకర్, ఆకుల సురేందర్ రావు, రెంటాల గోవర్ధన్ రెడ్డి, ఊళ్లేంగుల యాదగిరి, పాల్వంచ కోటేశ్వర్, ఎండి నయిమ్, కాంచానపల్లి వనజరాణి, కుంట రమేష్, ఎండి ఉస్మాన్, మచ్చ రమేష్,మహేందర్ రెడ్డి, ప్రవీణ్, చిర్ర శ్రీధర్, పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత సూచనలు పాటించండి



**ప్రజాపక్షం/గూడూరు:** అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని రోడ్డు భద్రత సూచనలు పాటిస్తూ సేరక్షితంగా ఇంటికి చేరాలని జిల్లా ఎస్పి శబరిష్ అన్నారు. మంగళవారం గూడూరు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో డాక్టర్ భీమ్రావ్ రామ్‌జీ అంబేద్కర్ 135 వ జయంతి వుడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం మండల అధ్యక్షుడు సింగుడాల వీరస్వామి సమర్థవంతంగా నిర్వహించారు. ఈవేడుకలకు ముఖ్య అతిథిగా మహబూబాబాద్ జిల్లా ఎస్పి శబరీష్ హాజరై అంబేద్కర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు.అనంతరం జిల్లా ఎస్పి శబరీష్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగా రూపకల్పనలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ముఖ్యంగా షెడ్యూల్డ్ కూలాలు షెడ్యూల్డ్ తెగల హక్కుల పరిరక్షణ మహిళలకు ఓటు హక్కు ఆస్తిలో సమాన హక్కులు కల్పించడం వంటి అనేక ప్రగతిశీల చట్టాలను రాజ్యాంగంలో పొందుపరిచారని పేర్కొన్నారు.అదనంగా ప్రజల భద్రత దృష్ట్యా ప్రతి ఒక్కరూ టూవీలర్ నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరూ పాత్ర అత్యంత కీలకమని జిల్లా ఎస్పి శబరీస్ పేర్కోన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా డిఎస్పి తిరుపతిరావు గూడూరు సిఐ వర్సు వినయ్ కుమార్ ఎస్ఐ గిరిధర్‌రెడ్డి వ్యవసాయ శాఖ అధికారి అబ్దుల్ మాలిక్ సర్పంచ్ వాంకుడోత్ సనీత కోమ్మాలు నాయక్ ఉపసర్పంచ్ చంటి స్వామి కత్తి స్వామి నూనవత్ రమేష్ నాయక్ వెంకన్న శ్రీపాల్ రెడ్డి పాల్గోన్నారు.

## ఇంటర్ ఫలితాలలో ప్రతిభ చాటిన మనస్వినికి ఘన సత్కారం



**ప్రజాపక్షం/ములుగు:** ములుగు మండలంలోని ఇంచెర్ల గ్రామానికి చెందిన బాలిని యుగంధర్ రమ్య దంపతుల కుమార్తె పద్మశాలి ముద్దుబిడ్డ బాలిని మనస్వినికి ఇంజర్మీడియట్ పరీక్షల్లో 990 మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా(పోపా) పద్మశాలి ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏళ్ళ మధుసూదన్ మాట్లాడుతూ టిజిఎస్‌డబ్ల్యూఆర్ఈ, ఐఎస్, గర్ల్స్ సిఈఓ మడికొండ సోషల్ వెల్ఫేర్ ప్రభుత్వ కళాశాలలో చదువుకున్న బలిని మనస్విని ప్రయివేట్ కళాశాలకు ధీటుగా చదివి 990 మార్కులు సాధించింది. పద్మశాలి సమాజానికి చెందిన విద్యార్థులు విద్యలో మరింత ముందు వెళ్ళి అత్యుత్తమ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. మనస్విని సాధించిన ఈ విజయం గ్రామానికి, సమాజానికి గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చుంచు రమేష్, ట్రెజరర్ ఆడేపు రాజు, నక్క అశోక్, తల్లిదండ్రులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనే కాంగ్రెస్ లక్ష్యం: కుడా చైర్మన్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు హనుమకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా డీసీసీ అధ్యక్షులు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నేతృత్వంలో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి.ముందుగా డీసీసీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, అనంతరం పబ్లిక్ గార్డెన్‌కు చేరుకుని అక్కడ ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలోని అణగారిన వర్గాల గొంతుక అంబేద్కర్ అని, ఆయన చూపిన బాటలో నడవడమే మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతంలోనూ అంబేద్కర్ సిద్ధాంతాలను అమలు చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కే.ఆర్. నాగరాజు, రాజయ్య, టీపీసీసీ మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ పింగిలి వెంకట్రామ్ నరసింహ రెడ్డి, వివిధ కుల సంఘాల పెద్దలు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## నెక్కొండ మార్కెట్ యార్డు తాత్కాలికంగా మూసివేత

**ప్రజాపక్షం/నెక్కొండ:** నెక్కొండ మండలంలోని 39 గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించిన కీలక ప్రకటన వెలువడింది. నెక్కొండ మార్కెట్ యార్డులో మొక్కజొన్నలను ఆరబెట్టేందుకు అలాగే లారీల రాకపోకలకు సరిపడ స్థలం లేకపోవడంతో యార్డ్ గేట్‌కు తాళం వేసినట్లు అధికారులు తెలిపారు. స్థలాభావం కారణంగా ప్రస్తుతం మార్కెట్ యార్డులో కార్యకలాపాలు నిలిపివేయబడిన నేపథ్యంలో రైతులు తమ పంటలను తాత్కాలికంగా మార్కెట్‌కు తీసుకురాకుండా ఉండాలని సూచించారు. ఈ పరిస్థితి దృష్ట్యా మూడు రోజుల తర్వాత శుక్రవారం నుండి మార్కెట్ యార్డును తిరిగి ప్రారంభించనున్నట్లు తెలిపారు. మార్కెట్‌కు వచ్చిన వెంటనే సంబంధిత రిజిస్టర్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని పిఏసిఎస్ సిఈఓ మోడెం సురేష్ వెల్లడించారు.

## బి.ఆర్ ఆశయాలు కొనసాగించాలి

### ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, యువతి అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలిలని, భారత రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని, కుల వివక్షత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పిలుపునిచ్చారు. అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాల సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని కోర్టు సెంటర్లో భారత రత్న బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్ రావు, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం, ఇతరులకు తెలియజేయడం, తోటి రోడ్డు వినియోగదారులను గౌరవించడం, ప్రమాదాలను నివారించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేయించారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి, రోడ్డు భద్రతకు సహకరించాలని ఈసందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల్లో రహదారి భద్రతపై అవగాహన పెంపొందించడమే ప్రధాన లక్ష్యమని, రోడ్డు ప్రమాదములు జరుగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని, రోడ్డుపై ప్రయాణించినపుడు ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘన గాని, ప్రేరేపించడం గాని లేకుండా ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణం చేయడానికి సహకరిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేస్తున్నామని అన్నారు. యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా తల్లిదండ్రులను గౌరవిస్తూ మంచి ఉన్నతమైన చదువులు చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు, ఈ జయంతి వేడుకలలో అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, మహబూబాబాద్ పట్టణ మున్సిపల్ చైర్పర్సన్ గుగులోతు జ్యోతి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, కౌన్సిలర్లు, కుల సంఘాల నాయకులు ప్రజాప్రతినిధులు మహిళా ఉద్యోగులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలతో సమసమాజ నిర్మాణం

### కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా



**ప్రజాపక్షం/జనగామ:** అంబేద్కర్ ఆశయాలతోనే సామానత్వ సమాజ నిర్మాణం జరుగుతుందని జనగామ జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా అన్నారు. ప్రపంచ మేధావి, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం జిల్లా షెడ్యుల్ కులాల అభివృద్ధి శాఖ, బిఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్ ఉత్సవాల కమిటి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. అంబేద్కర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ కడకంచి బాలమణి, డిసిపి రాజమహేంద్ర నాయక్, అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, ఎసిపి పండరి చేతన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, డాక్టర్ సిహెచ్ రాజమౌళి, పగిడిపాటి సుగుణాకర్‌రాజుతోల పాటు ఉత్సవాల కమిటీ నాయకులు పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. జిల్లా కలెక్టర్ అక్కడే మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ అనగారిన వర్గాల అభివృద్ధి కోసం అహర్నిషలు పనిచేశారన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ చూపిన మార్గంలో నడిచి సమానత్వ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. హక్కుల కోసం అడగడానికి, కోట్లాడడానికైనా సిద్ధమన్నారు. జనగామలో భారత రాజ్యాంగం అమలు కావడంతో లేదని, జనగామ రాజ్యాంగం అమలు అవుతుందన్నారు. ఓ దళిత మహిళకు ఓ కలెక్టర్ స్థలం చూపించి టీ కొట్టు పెట్టిస్తే ఇంకో కలెక్టర్ తీసేస్తున్నారని మండిపడ్డారు. అడుగడుగునా ఉన్న బెల్ట్ షాపులతో ప్రజలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా నష్టపోతున్నారని, వాటిని వెంటనే తొలగించాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసులు తొలగించకుంటే తానే ఉద్యమమం చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మాధవిలత, మున్సపల్ కమీషనర్ మహేశ్వర్‌రెడ్డి, సిఐ సత్యనారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ భూష పర్వతాలు దళిత సంఘాలు, ఉత్సవాల కమిటి నాయకులు గద్దల నర్సింగరావు, పాల్గొన్నారు.

## మైనింగ్ స్టాఫ్ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### ఎఐటియుసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** పెండింగ్‌లో ఉన్న మైనింగ్ స్టాఫ్ సమస్యలను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్ పాషా డిమాండ్ చేశారు. సోమవారం భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని ఏఐటీయూసీ కొమురయ్య భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సమయానికి రావలసిన ప్రమోషన్లు నిలిచిపోవడం, ప్రమోషన్ పొందిన వారికి బేసిక్ ఫిక్సేషన్ చేయకపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.సీనియర్ మైనింగ్ సర్దార్లుగా పని చేస్తున్నవారికి కాలపరిమితి పూర్తయినప్పటికీ ఓవర్‌మెన్ ప్రమోషన్లు ఇవ్వకపోవడం అన్యాయమని పేర్కొన్నారు. అంతర్గతంగా ఎస్ఎఫ్/ఎంఎస్ తీసుకున్న ఉద్యోగులకు సీ గ్రేడ్ ప్రమోషన్లు ఇవ్వకపోవడం కూడా సరికాదని తెలిపారు. ఓపెన్ కాస్ట్ మైన్స్‌లో ఉన్న మైనింగ్ స్టాఫ్ ఖాళీలను తక్షణమే భర్తీ చేసి, అండర్ గ్రౌండ్ మైన్స్‌లో తగిన సిబ్బందిని నియమించాలని యాజమాన్యాన్ని కోరారు. యాజమాన్యం ఇదే విధంగా కాలయాపన కొనసాగిస్తే, రాబోయే రోజుల్లో మైనింగ్ సిబ్బంది ఆందోళనలకు సిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు. అలాగే మెడికల్ అన్‌ఫిట్ అయిన కార్మికులకు సూటబుల్ జాబ్స్ ఇవ్వాలని, కోల్ ఇండియా తరహాలో చార్జ్ అలవెన్స్ అమలు చేయాలని యాజమాన్యాన్ని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, నూకల చంద్రమౌళి,సోతుకు ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్‌ఆవిష్కరణ




**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో భాగంగా అగ్నిమాపక వారోత్సవాల వాల్ పోస్టర్‌ను స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ సంకీర్త్ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అగ్నిమాపక అధికారి కె.వి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ వారోత్సవాల్లో భాగంగా వివిధ అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. మొదటి రోజు స్థానిక అగ్నిమాపక కేంద్రంలో స్టాల్ ఏర్పాటు చేసి అగ్నిమాపక అమర వీరులకు మౌనం పాటించి నివాళులు అర్పించినట్లు తెలిపారు. రెండవ రోజు ప్రజా ప్రదేశాల్లో అగ్ని ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. మూడవ రోజు గృహాల్లో జరిగే ఎల్పిజి మరియు విద్యుత్ అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తామని, నాలుగవ రోజు ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ కోట రాజబాబు, అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, నరేష్, ఇందిరా, శ్రీనివాస్, రవి, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

## మానవ హక్కుల మహోన్నత ప్రదాత అంబేద్కర్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్:** హనుమకొండ : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ మానవ హక్కుల మహోన్నత ప్రదాత అని, ఆయన స్ఫూర్తితో పాలకులు అవలంభిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై మరియు సమాజంలో ఉన్న అసమానతలపై పోరాటాలు చేయాలని సిపిఐ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్ పిలుపునిచ్చారు. మంగళవారం నాడు గుండ్ల సింగారంలోని సురవరం సుధాకర్ రెడ్డి కాలనీలో సిపిఐ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బీ.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం సిపిఐ మండల కార్యదర్శి ఎన్ ఎ స్టాలిన్ మాట్లాడుతూ చరిత్ర పూటల్లో శాశ్వత విజేత అంబేద్కర్ అని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న మహారాష్ట్రలో జన్మించారని, అంబేద్కర్ చిన్ననాటి నుంచి సమాజంలో అనేక వివక్షలకు గురైయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్, గ్రామ పెద్దలు గాదె మొగిలి, కట్కూరి కృష్ణ లు, సిపిఐ నాయకులు పానుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, మామునూరి దామోదర్, తాటికొండ ప్రశాంత్, గుండు సందీప్, గుంటి రజిత, పాల్గొన్నారు.

**ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..**

భారత రాజ్యాంగ శిల్పి, మహనీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏఐఎస్ఎఫ్ హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి భాషబోయిన సంతోష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ కలలుగన్న సమాజం అంటే కేవలం రాజకీయ స్వాతంత్ర్యంతో పరిమితం కాకుండా, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, విద్యా సమానత్వం నెలకొనే సమగ్ర ప్రజాస్వామ్య వ్యవస్థ అని స్పష్టం చేశారు. ఆయన ఆలోచనలు నేటికీ ప్రాసంగికంగా నిలిచినవని, ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చూపిన మార్గం శాశ్వత దిశానిర్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జక్కుల భాను ప్రసాద్, కాకతీయ యూనివర్సిటీ సెక్రటరీ బొజ్జ జ్యోతి, జాయింట్ సెక్రటరీ బండి లావణ్య, సహాయ కార్యదర్శి చిప్పలపల్లి వంశీ కుమార్, సునర్కని నవీన్, కొండపర్తి రాకేష్, అబ్రబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళి



**ప్రజాపక్షం/వరంగల్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వరంగల్ కాశిబుగ్గలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో డాక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రజాపాలనప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యాచరణలోని అరైవ్ అలైవ్ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, కలెక్టర్ పాల్గొని రోడ్డు భద్రతపై అవగాహన కల్పించే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం కాకతీయ మెడికల్ కళాశాల ఎన్ఆర్ఐ హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్లు వైవి గణేష్, సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, జిల్లా అధికారులు, సంఘాల నాయకులు పాల్గొన్నారు

## వాడవాడలా అంబేద్కర్ జయంతి

నివాళి అర్పించిన మంత్రి పొంగులేటి



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండలం పరిధిలోని పలు గ్రామాలలో వీధులలో అంబేద్కర్ 135వ జయంతిని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కల్లూరులో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనాల కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అదేవిధంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ప్రశ్నించే స్వేచ్ఛ, ఆర్థిక, సామాజిక, సాంఘిక, రాజకీయ సమానత్వం ఏర్పడితే అంబేద్కర్ ఆశయాలు ఆశలు నెరవేరుతాయి అని, ఇదే మన పాలకుల మహానయుడికి ఇచ్చే నిజమైన నివాళులు అని పేర్కొన్నారు. గ్రామాలలో ఉన్న నాయకులు, కార్యకర్తలు ఆయన చిత్రపటాలకు నివాళులర్పించి ఆయన లక్ష్యాలను, ఆశయాలను ముందుకు తీసుకు పోదామని ప్రయత్నాలు చేశారు. కల్లూరు లోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ అంబేద్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. గ్రామపంచాయతీ కార్యాలయాలలో చిత్రపటాలకు కార్యదర్శులు సర్పంచ్‌ల ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాగమయి, మున్సిపాలిటీ ఛైర్మన్ మోహన్ నాయక్ తో పాటు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందరరావు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిరసన



**ప్రజాపక్షం/వైరా:** వైరా మండలం గొల్లపూడి గ్రామంలో జగ్గయ్యపేట జాతీయ రహదారిపై కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలంటూ రైతులు రాస్తారోకో నిర్వహించారు. పలు పార్టీలు సంఘీభావం తెలిపారు. అష్ణగుర్తి, గొల్లెనపాడు, పాలడుగు, రెబ్బవరం, గొల్లపూడి గ్రామాల రైతులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. అఖిలపక్షం ఆధ్వర్యంలోజరిగిన రాస్తారోకో కొనుగోలు కేంద్రాలు లేక రైతులు పంట అమ్మకాలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాణాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు ఎలాంటి నిబంధనలు లేకుండా కొనుగోలు చేపట్టాలని కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆరుకాలం రైతులు పండించిన పంటకు కాంక్షలు పెట్టడంతో పాటు రైతులను తీవ్ర ఇబ్బందులు గురి చేస్తున్నారని మాటలకే పరిమితమవుతున్నారు తప్ప కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరోపక్క వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఎప్పుడు వర్షాలు వస్తాయో పండిన పంట ఎక్కడ నీటపాలవుతుందని ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ఏఆర్పటు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ఎకరాకు 26 క్వింటాళ్ల పరిమితి నిబంధన రద్దు చేయాలని కొనుగోలు కేంద్రాలు లేక దళారులకు తక్కువ ధరలకు మొక్కజొన్న విక్రయించాల్సి వస్తుందని అన్నారు. రాస్తారోకో కారణంగా సుమారు 2 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్, ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్‌తో పాటు ఫోన్‌లో రైతులతో మాట్లాడుతూ రెండు మూడు రోజుల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## నిరాధార ఆరోపణలు సరికాదు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ఆధునీకరణ పనులకు సంభందించి నిరాధార ఆరోపణలు సరికాదని మార్కెట్ కమిటీ ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు తెలిపారు. మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గుండాల కృష్ణ, కార్పోరేటర్ పసుమర్తి రామ్మోహన్‌రావు మార్కెట్ అభివృద్ధి పనులపై చేసిన ఆరోపణలలో ఎటువంటి నిజం లేదని అవి నిరాధారమైనవన్నారు. మంగళవారం మార్కెట్ కమిటీ కార్యలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఛైర్మెన్ హన్మతరావు మాట్లాడుతూ 1937వ సంవత్సరంలో అపరాలతో మార్కెట్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయన్నారు. 1964లో మిర్చి, పత్తి తో పాటు వివిధ రకాల పంటల క్రయ విక్రయాలు ప్రారంభమయ్యాయన్నారు. ప్రస్తుతం మార్కెట్‌లో కార్యకలాపాలు సాగించేందుకు రైతులకు వ్యాపారులకు ఇబ్బందిగా ఉండడంతో మార్కెట్‌ను అధునికరించేందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యలు చేపట్టారన్నారు. ఎటువంటి ప్రణాళిక లేకుండా మార్కెట్‌ను ఆధునికరిస్తున్నారని, 40 అడుగుల రోడ్లను 25 అడుగులు చేస్తున్నారని, వాస్తు దోశం ఉందని ఆరోపించారని అందులో ఎటువంటి వాస్తవం లేదన్నారు. 15.05 ఎకరాలలో 155 కోట్లతో ఆధునీకరణ చేపట్టారన్నారు. 2017లో మార్కెట్‌లో జరిగిన విధంగా మరలా జరగకుండా ఉండేందుకు సకల సౌకర్యాలు కల్పించే విధంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చర్యలు చేపట్టారన్నారు. ప్రస్తుతం రూ.114 కోట్లతో 7 షెడ్ల నిర్మాణం మొదటి దశలో జరుగుతుందన్నారు. అందులోనే 300 పడకలతో రైతులు విశ్రాంతి తీసుకునేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా నిరాధార ఆరోపణలు మాని అభివృద్ధికి సంభందించి సలహాలు సూచనలిస్తే స్వీకరిస్తామన్నారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా మార్కెట్‌ను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ తల్లాడ రమేష్, డైరెక్టర్లు సత్యనారాయణ, ప్రసాద్, బాబూరావు, చిట్టిబాబు, నాగేశ్వరరావు పాల్గోన్నారు.

## మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/చింతకాని :** చిన్నమండవ గ్రామంలో మార్క్‌ఫెడ్ సౌజన్యంతో నాగులవంచ సహకార సంఘం ఆధ్వర్యంలో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కొనుగోలు కేంద్రాన్ని మత్కేపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు చిన్నమండవ సర్పంచ్ పర్చా రామచంద్రరరావు తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ రైతులు దళారులని నమ్మి మోసపోకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొని మద్దతు ధర పొందాలని సూచించారు. కౌలు రైతులు తమ వివరాలను మండల వ్యవసాయాధికారి వద్ద నమోదు చేసుకొని పంట కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ సహకార సంఘ సిఈవో యాలముడి శ్రీనివాసరావు, మాధవి, ఏఈవో, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# ఎన్నికలతోనే సరిపెడతారా...యాది మరిచారా..!

రైతు భరోసాపై రైతుల్లో గుబులు

**ప్రజాపక్షం/ఖమ్మం:** ఆర్థిక సంక్షోభంలో ఉన్నా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని ప్రభుత్వం పెద్దలు చెప్తున్న మాటలను నమ్మాల్సిందే. కానీ ఇచ్చిన హామీలను ఒక్కోటి వదిలేసుకుంటూ పోతే ప్రశ్నించక తప్పకపోవచ్చు. యాది మరిచారా.. లేక ఖజానాలో డబ్బులు లేకపోవడంతో వదిలేశారో కానీ రైతు భరోసా పూర్తి స్థాయిలో రైతుల ఖాతాల్లో జమకాలేదు. ఈ వ్యవసాయ సీజన్‌కు సంబందించి వేసంగి పంటకు ప్రభుత్వం ఎకరానికి మాత్రమే రైతు ఖాతాల్లో జమ చేసింది. ఎంత భూమి ఉన్నా ఎకరానికి (ఆరువేలు) జమ చేశారు. ఎకరం పైన ఎంత భూమి ఉన్నా రైతు భరోసా జమ చేయకపోగా, జమ చేస్తారో లేదో తెలియని స్థితి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రైతుబందు పథకాన్ని రైతు భరోసా పథకంగా పేరు మార్చి ఎకరానికి 15వేలు ఇస్తామని ప్రకటించారు. రైతుబందు ఎవరికి ఇవ్వాలి ఎలా ఇవ్వాలి కౌలురైతుల సంగతేంటి. భూ పరిమితి విధించాలా ఇలా అనేక అంశాలపై సమాలోచనలు జరపటంతో పాటు జిల్లా కేంద్రాల్లో సమావేశాలు నిర్వహించి రైతులు, రైతు సంఘాలు, రాజకీయ పార్టీల నుంచి అభిప్రాయాలు స్వీకరించారు. ఈ ప్రక్రియల నడుమ ఒక సీజన్ రైతు బరోసా అటకెక్కింది. చివరకు ఎంత భూమి ఉన్నా సాగులో ఉన్న ప్రతి ఎకరానికి రైతు భరోసా వర్తింపచేస్తామన్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది వేసంగి ( రెండవ పంట రభీ) కి సంబందించి నవంబర్, డిసెంబర్ మాసాల్లో రైతు భరోసా జమ చేయాల్సి ఉన్నా చేయలేదు. ఎన్నోసార్లు తేదీలు ప్రకటించినా, ఆచరణలో అమలు చేయలేదు. ఎట్టకేలకు మార్చిలో ఎకరాకు ఆరు వేల రూపాయల చొప్పున ఒక్క ఎకరానికి రైతు భరోసా ఇచ్చి ఆ తర్వాత ప్రభుత్వం చప్పుడు చేయడంలేదు. ఏప్రియల్ మాసం ముగిస్తే రభీ సీజన్ ముగిసినట్లే. సీజన్‌తో పాటు రైతు భరోసా కూడా ముగుస్తుందా, లేక జమ చేస్తారా అన్నది తేలాల్సి ఉంది. రైతు బందుకు సంబందించి ప్రభుత్వ పెద్దలు ఎటువంటి ప్రకటన చేయకపోవటంతో ఎకరంతో ఈ సారికి సర్దుకొమంటారేమోనన్న మీమాంస రైతుల్లో కలుగుతుంది. మే, జూన్ మాసాలలో ఖరీఫ్ (వానాకాలం పంట)కు రైతు భరోసా జమ చేయాల్సి ఉన్నందున వేసంగి భరోసా పై రైతులకు అనుమానం కలుగుతుంది.




కొన్నిచోట్ల సన్నరకానికి బోనస్ కూడా జమకాలేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఆశించిన స్థాయిలో ప్రరంభించక పోవటంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రభుత్వ మద్ధతు ధర రూ.2400, క్వింటా ఉండగా ప్రైవేటు వ్యాపారులు క్వింటా కేవలం 1600 నుంచి 1700 చొప్పున మాత్రమే కొనుగోలు చేస్తున్నారు. రైతు భరోసాను పూర్తి స్థాయిలో జమ చేయటంతో పాటు రైతుల ఉత్పత్తికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాలు ప్రాంభించాలని రైతుతు కోరుతున్నారు.

## విద్య ద్వారానే అసమానతలు దూరం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** భారత రాజ్యాంగ రూపకర్తగా సామాజిక న్యాయం కోసం పోరాడిన మహానుభావుడిగా డా॥ బిఆర్ అంబేద్కర్ చిరస్థాయిగా నిలిచారని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపా. మంగళవారం జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా॥ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్‌లో ఆయన విగ్రహానికి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి కలెక్టర్ పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అంబేద్కర్ చూపించిన మార్గం సమానత్వం, విద్య, స్వాభిమాన అనే విలువలపై ఆధారపడి ఉందని ప్రతి ఒక్కరు ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టి సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. ఆర్థిక అసమానతలు తొలగాలంటే విద్య ద్వారానే సాధ్యమన్నారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జ్యోతి, కులసంఘాల నాయకులు , అధికారులు పాల్గోన్నారు.

## వడదెబ్బతో మహిళ మృతి



**ప్రజాపక్షం/కొణిజర్ల :** వడదెబ్బతో మహిళ మృతిచెందిన సంఘటన మండల పరిదిలోని తనికెళ్లలో చోటుచేసుకుంది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం ముత్యాల సత్యావతి (55) వ్యవసాయ పనులు నిమిత్తం తాలు మిరపకాయలు వేరేందుకు వెళ్తుండగా అనారోగ్యంగా అనిపించడంతో గత రెండు రోజులుగా ఇంటివద్దే ఉం టుంది. మంగళవారం ఉదయం ఒక్కసారిగా కుప్పకూలడంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్సపొందుతు మృతిచెందింది. భర్త ము త్యాల పెద్ద వెంకన్న, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## ప్రపంచానికి స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్

రాజ్యాంగాన్ని కాపాడుకుంటామని ప్రతీ ఒక్కరు ప్రతిన పూనాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా

**ప్రజాపక్షం/పాల్వంచ:** అవమానాలు పొందిన చోటనే సత్కారాలు పొంది ప్రపంచానికి స్ఫూర్తి ధాతగా, మహోన్నత నేతగా ఎదిగిన డాక్టర్ బిఆర్. అంబేద్కర్ ప్రపంచానికి స్ఫూర్తి ప్రధాత అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్‌పాషా అన్నారు. నవ భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బిఆర్. అంబేద్కర్ 135వ, జయంతి ఉత్సవాలను స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో ఎస్‌సి, ఎస్‌టి హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో సాబీర్‌పాషా మాట్లాడుతూ చిన్నతనంలోనే ఎదురైన కష్టనష్టాలను ఎదుర్కోవటంతో పాటు అవమానాలను చిరునవ్వుతో దిగమింగిన ధీశాలి అంబేద్కర్ అని కొనియాడారు. దేశంలో నిమ్నజాతులన్నింటికి దిశా నిర్ధేశంచేసి భారతరత్నగా ఎదిగారని స్పష్టం చేశారు. రాజ్యాంగం ద్వారానే సాంఘిక అసమానతలను రూపుమాపాలని అంబేద్కర్ తెలిపారని అన్నారు. అంబేద్కర్ భావజాలాన్ని విస్తృతంగా సమాజంలోకి తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. అయన ఆలోచనా విధానాన్ని అడ్డుకొనేందుకు మతోన్మాదులు కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ముఖ్యంగా దళితులు, స్త్రీలకు అంబేద్కర్ హక్కులను సాధించి పెట్టారని, కానీ వీరికి రాజ్యాధికారం దక్కితే తమ మాటలు సాగవని మతోన్మాద భావజాలం కలిగిన వారు అణగదొక్కే ప్రయత్నాలు చేస్తున్నారని మండి పడ్డారు. వీరి కుయుక్తులను తిప్పికొట్టి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కుల రహిత సమాజం కోసం కృషి చేశారని, సమాజంలో అంతరాని తనం, అస్పృశ్యత మొదలగు దురాచారాలకు వ్యతిరేకంగా చివరి వరకు పోరాడారని అన్నారు. అంటరాని తనం, వివక్షత దోపిడి లేని నూతన సమాజం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కొత్తగూడెం మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ మూడ్ గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు అడుసుమిల్లి సాయిబాబ, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, కార్పోరేటర్లు వీసంశెట్టి విశ్వేశ్వర్‌రావు, గుర్రం వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.



## మంజూరైన రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు

ఫలించిన ఎంఎల్‌ఏ కూనంనేని కృషి

ప్రతీ గింజకు మద్దతు ధర

మంత్రి తుమ్మలకు అభినందనలు

**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం :** నియోజకవర్గ పరిధిలోని మొక్కజొన్న రైతుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు చేసిన కృషి ఫలించింది. లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం, సుజాతనగర్, చుంచుపల్లి పరిసర ప్రాంతాలతో పాటు పాల్వంచ పరిసర గ్రామాల్లో రైతులకు అందుబాటులో ఉండేలా నియోజగవర్గంలో రెండు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతులు పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో సానుకూలంగా స్పందించి కేంద్రాలను కేటాయించిందని తెలిపారు. ఇందుకు సహకరించిన వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రైతులు దళారులను నమ్మి మోసపోకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పంట కోత దశకు వచ్చిన నేపథ్యంలో అధికారులు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా కేంద్రాలను యుద్ధ ప్రాతిపదికన ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రతీ గింజను మద్దతు ధరతో కొనుగోలు చేసేలా ఖచ్చితమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మంజూరైన కేంద్రాల పట్ల నియోజకవర్గ రైతాంగం, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అన్నదాతల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని కూనంనేని ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.



## అంబేద్కర్ ఆశయాలు యువతకు స్ఫూర్తి కావాలి: కలెక్టర్



**ప్రజాపక్షం/భద్రాద్రికొత్తగూడెం:** భారత రాజ్యాంగ నిర్మాత డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వ్యాపార సముదాయాల, సంఘాలు, ఎస్సి అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి, ఆయా ప్రాంతాల్లో ఉన్న విగ్రహాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు.

**జిల్లా కేంద్రంలో :** పోస్టాఫీస్ ప్రధాన కూడలిలో ఎస్సి కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ అంకిత్, ఎస్‌పి రోహిత్ రాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. దూరదృష్టితో ప్రజలు జీవన ప్రమాణాలు మెరుగుపడేలా తగిన జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు. విభిన్న కులాలు, మతాలు, భాషలు, సంస్కృతులు కలబోసిన దేశంలో ప్రజలంతా ఐఖ్యతగా నిలవడానికి రాజ్యాంగం ప్రధాన కారణం ఎస్‌పి రోహిత్ రాజ్ తెలిపారు. అనంతరం జెడ్‌పి కార్యాలయంలో కలెక్టర్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ మూడ్ గణేష్, జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాలరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జెడ్పి సిఇఓ నాగలక్ష్మి, ఎస్సీ సంక్షేమాధికారి శ్రీలత, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, మనోహర్, వైద్యాధికారి తుకారాం ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

**భద్రాచలం ఐటిడిఏలో :** ఐటిడిఏ కార్యాలయంలో అబేద్కర్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ రాహుల్ అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. పిఓ మాట్లాడుతూ అంటరాని తనాన్ని వ్యతిరేకిస్తూ దళితులు, మహిళలు, కార్మికులు, కర్షకులు, అనగారిన వర్గాల హక్కుల కోసం. సామాజిక, రాజకీయ, ఆర్థిక సాధికారత కోసం అలుపెరగని పోరాటాలు చేశారని చెప్పారు. బాబా సాహేబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ ఫలాలను అంతా అనుభవిస్తున్నామని, వాటిని సద్వినియోగం చేసుకుని జీవితాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్, డిడి అశోక్, ఆర్‌సిఓ అరుణతో పాటు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

**సబ్ కలెక్టరేట్‌లో :** భద్రాచలం సబ్ కలెక్టరేట్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మ్రినాళ్ శ్రేష్ట అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లర్పించారు. ఒకే వ్యక్తి ఒకే ఓటు సూత్రాన్ని స్థిరపరిచిన గొప్ప నాయకుడు అంబేద్కర్ అన్నారు. కుల మాతాలకు అతీతంగా అంబేద్కర్ ఆశయాల సాధన కోసం ప్రతీ ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.



## అంబేద్కర్ స్ఫూర్తితో యువత పోరాడాలి: ఎఐవైఎఫ్




**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** అంబేద్కర్ స్ఫూర్తితో నేటి విద్యార్థులు యువత సమస్యలపై పోరాడాలని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామక్రిష్ణ పిలుపునిచ్చారు. కుల వివక్షతకు వ్యతిరేకంగా కుల నిర్మూలనకై పోరాడడమే అంబేద్కర్‌కు నిజమైన నివాళి అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా॥ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం జెడ్‌పీ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణ మాట్లాడుతూ కుల వివక్షతకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారన్నారు. అన్ని వర్గాలకు హక్కులు కల్పిస్తూ రాజ్యాంగాన్ని రూపొందించిన మహనీయులన్నారు. అంబేద్కర్ కాల్చివేసిన మను స్మృతులను, మను ధర్మాశాస్రాన్ని తీసుకొచ్చి రాజ్యాంగానికి బిజెపి ప్రభుత్వం తూట్లు పొడుస్తుందన్నారు. దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చాకే దళితులపై అనగారిన వర్గాలపై ధాడులు పెరిగాయన్నారు. కులం మతం పేరుతో బిజెపి మతోన్మాదాన్ని రెచ్చగొట్టి పాలన సాగిస్తుందన్నారు. అంబేద్కర్ స్ఫూర్తి తో నేటి విద్యార్థులు, యువత సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కౌన్సిలర్ మామిళ్ల శ్రీనాథ్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు గణపారపు ఉపేందర్. జిల్లా సహాయ కార్యదర్శి చింతల రమేష్, రవి, జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ పాల్గోన్నారు.

## భద్రాద్రిలో 42.4 డిగ్రీల ఉష్ణోగ్రత

జిల్లాలో రోజురోజుకీ పెరుగుతున్న పగటి ఉష్ణోగ్రతలు

సింగరేణి ఏరియాలో మరీ అధికం




**ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం:** జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు క్రమేపీ పెరిగిపోతున్నాయి. భానుడు మండే అగ్నిగోళంగా తన ప్రతాపాన్ని తెల్లారుతుండగానే చూపిస్తున్నాడు. జిల్లాలోని అశ్వాపురం మండలంలో మంగళవారం అత్యధికంగా 42.4 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు కాగా, అత్యల్పంగా దమ్మపేట మండలంలో 38.4 డిగ్రీలు నమోదైంది. సింగరేణి ఏరియాలో ఉష్ణోగ్రత 41.6 డిగ్రీలే ఉన్నప్పటికీ ఎండ తీవ్రత మరింత అధికంగా ఉంది.జిల్లా వ్యాప్తంగా సాయంత్రం 5 గం. దాటితేనే గానీ ఎడ తీవ్రత తగ్గడం లేదు. ఇప్పుడు ఎండల తీవ్రత అంత ఘోరంగా ఉంటే రానున్న మే మాసాన్ని తలుచుకుని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. కాగా ప్రజలు ఎండ వేడిమి నుండి తప్పించుకునేందుకు రకారకాల ప్రత్యామ్నాయం వైపు చూపు మరల్చారు.

**అల్లాడుతూ :** అత్యవసర సమయాల్లో తప్ప మధ్యాహ్నం 12 తర్వాత బయటకు వచ్చే పరిస్థితి లేదు. తప్పని సరి పరిస్థితుల్లో వస్తే ముఖాలకు మాస్కులు ధరించి రావాల్సి వస్తోంది. పాద చారులు, వాహన దారులు గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఇదిలా ఉండగా వేడిని తట్టుకోలేక ప్రజలు చల్లని పానియాలపై దృష్టి సారించారు. వేసవిలో జ్యూస్ పాయింట్లకు తెగ గిరాకీ పెరిగిపోయింది. ఇదిలా ఉండగా విద్యుత్ మీటర్లు గిర్రుమని తిరుగుతున్నాయి. ప్రజలు కూలర్లు, ఏసీల నమ్ముకుని సేదతీరుతున్నారు. ఈ క్రమంలో ఒక్క నిమిషం విద్యుత్ కోత ఎర్పడినా తట్టుకోలేక పోతున్నారు.





**ఎండ–ఉక్కపోత:** జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో పగలు, రాత్రి తేడా లేకుండా ప్రజలు ఉక్కపోతలకు గురవుతున్నారు. గడిచిన పదిరోజుల క్రితం పగటి పూట ఎండ ఇరగదీసినా రాత్రి పూట ప్రజలు కొంత ఉపశమనం పొందారు. కానీ ఇప్పడు పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. పగటిపూట ఎండ దంచి కొడుతుండగా రాత్రిళ్లు ఉక్క పోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండ తీవ్రతకు దినసరి కూలీలు, ఫుట్‌పాత్ వ్యాపారులు, ట్రాఫిక్ పోలీసులు కార్మికులు నిరకయాతన పడుతున్నారు. రాబోయే మాసపు రోజుల్లో రాత్రిపూట కూడా వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆరెంజ్‌జోన్‌లో:** ఉష్ణోగ్రతల రిత్యా జిల్లాలోని 16 మండలాలు ఆరెంజ్ జోన్‌లో ఉన్నాయి. ఈ మండలాల్లో 40 డిగ్రీలకు పై బడిన ఎండ తీవ్రత ఉంది. ఆరెంజ్ జోన్‌లో ఉన్న మండలాల్లో అశ్వాపురం 42.4 డిగ్రీలు, దుమ్ముగూడెం 42.2, కరకగూడెం 42.1, మణుగూరు 42.1, భద్రాచలం 42, పినపాక 42,చుంచుపల్లి 41.6,లక్ష్మీదేవిపల్లి 41.6, (కోయగూడెం) 41.6, సుజాతనగర్ 41.5,చర్ల 40.5, 40.5, ఆళ్లపల్లి 40.4, చంద్రుగొండ 40.3, బూర్గంపాడు 40.1 ఉన్నాయి.

ప్రజాపక్షం
Telugu National Daily

ఖమ్మం
బుధవారం
15-04-2026
www.prajapaksham.in

దర్శకుడు అభిషేక్ నామా తాజాగా తెరకెక్కిస్తున్న సినిమా 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్', విరాట్ కర్ణా హీరోగా నటిస్తున్న చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇందులో పౌరాణిక కథ, చరిత్ర, యాక్షన్‌తో పాటు బలమైన ఎమోషన్స్, సాంస్కృతిక అంశాలు వున్నాయి.

# రీల్

## 'బావ బావ' అంటూ వెంట పడుతున్న దీప



రవితేజ సోదరుడి తనయుడు, నటుడు రఘు కుమారుడు మాధవ్ హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'మారెమ్మ'. ఈ చిత్రంతో మంచాల నాగరాజు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. మయూర్ రెడ్డి బండారు మోక్ష ఆరట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్, టీజర్ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మారెమ్మ ఫస్ట్ సింగిల్ 'బావ బావ' సాంగ్‌ని రిలీజ్ చేశారు. ప్రశాంత్ ఆర్ విహారి స్వరపరిచిన ఈ పాటలో పల్లెటూరి మట్టి వాసనతో పాటు మోడరన్ మ్యూజిక్ లేయర్స్ మిళితమై ఎంతో మధురమైన అనుభూతిని కలిగిస్తోంది ప్లజెంట్ ఫీల్‌ను అందించేలా ఈ పాట సాగే తీరు ఆకట్టుకుంటుంది. కమల్ ఎస్లవత్ లిరిక్స్ బావపై ఉన్న ఆప్యాయతను ఎంతో సింపుల్‌గా, హృదయానికి దగ్గరగా వ్యక్తపరుస్తాయి. శృతి రంజని తన స్వరంలో ఉన్న నేచురల్, రస్టిక్ టచ్‌తో పాటకు మరింత ప్రాణం పోసింది. మాధవ్, దీపా బాలు మధ్య కనిపించే సహజమైన కెమిస్ట్రీ ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. వారి యాక్టింగ్‌లో ఉన్న సహజత్వం, పల్లెటూరి అందమైన లోకేషన్స్ కలిసి విజువల్స్ ట్రీట్‌గా మార్చాయి. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ ప్రశాంత్ అంకిరెడ్డి అందించగా, సంగీతాన్ని ప్రశాంత్ ఆర్ విహారి సమకూర్చారు. ఎడిటర్‌గా దేవ్ రాథోడ్, ఆర్ట్ డైరెక్టర్‌గా రాజ్కుమార్ మురుగేసన్ పని చేస్తున్నారు. ఈ సినిమా విడుదల తేదీ త్వరలోనే ప్రకటించనున్నారు. మాధవ్, దీపా బాలు, వినోద్ కుమార్, వికాస్ వశిష్ట, దయానంద్ రెడ్డి, రూపా లక్ష్మి తదితరులు నటిస్తున్న ఈ సినిమాకు ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఉమేష్ విలాసాగరం, డిఒపి: ప్రశాంత్ అంకిరెడ్డి, ఎడిటర్: దేవ్ రాథోడ్, ఆర్ట్ డైరెక్టర్: రాజ్ కుమార్ మురుగేషన్, యాక్షన్ డైరెక్టర్: మాడిగొండ నటరాజ్, కొరియోగ్రాఫర్: సాగ్గీ సాగర్, సాహిత్యం: మిట్టపల్లి సురేందర్, కమల్ ఎస్లావత్.

## పిఠాపురంలో.. మే 1న రిలీజ్

సీనియర్ దర్శకులు మహేష్ చంద్ర దర్శకత్వంలో రూపొందిన 'పిఠాపురంలో & 'అలా మొదలైంది' చిత్రం మే 1 న విడుదల కానుంది. డాక్టర్ రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, అన్నపూర్ణమ్మ, సన్నీ అఖిల్, విరాట్, సాయి ప్రణీత్, శ్రీలు, ప్రత్యూష, రెహానా ఇందులో ప్రధాన తారాగణం. మహేష్ చంద్ర సినిమా టీం బ్యానర్‌పై దుండిగళ్ళ బాల కృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్. ఎం. మురళి (గోదావరి కిట్టయ్య) ఈ చిత్రాన్ని నిర్మించారు. దర్శకుడు మహేష్ చంద్ర మాట్లాడుతూ 'ఇటీవల విడుదల చేసిన ట్రైలర్‌కి , 2 పాటలకు సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమాలో ప్రేమ ఉంది. సునిశిత హాస్యం ఉంది. సెంటిమెంట్ ఉంది. తండ్రీకూతుళ్ల అనుబంధం ఉంది. తప్పటడుగులు వేస్తే యువతరం ఏం కోల్పోతుందో అనే హెచ్చరిక ఉంది. మొత్తంగా అటు పెద్దలకు ఇటు యువతకు మంచి సందేశం ఉంది. మన పక్కింట్లోనో, మన చుట్టూరా కనిపించే సహజమైన పాత్రలే ఈ సినిమాలో కనిపిస్తాయి. నిజంగా కెమెరా పెట్టి లైవ్ చేసినట్టుగా ఉంటుంది ఈ సినిమా. ఇలాంటి కాన్సెప్ట్‌లు ఎప్పుడూ ఎవర్ గ్రీన్. నాకు అప్పట్లో ' ప్రేయసి రావే'' ఎలా కెరీర్ టర్నింగ్ పాయింట్‌గా నిలిచిందో, ఇప్పుడు ఈ 'పిఠాపురంలో & అలా మొదలైంది' సినిమా నా కెరీర్‌ని టర్న్ చేస్తుందని బలంగా నమ్ముతున్నాను. ప్రముఖ శిల్పి రాజ్ కుమార్ వడయార్ ఇందులో ప్రముఖ పాత్రలో నటించారు. హాస్య బ్రహ్మ డా. బ్రహ్మానందం గారి వాయిస్ ఓవర్ ఈ చిత్రానికి ప్రత్యేక ఆకర్షణ ' అని తెలిపారు. డా. రాజేంద్రప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, జయవాహిని, అన్నపూర్ణమ్మ, దాసరి పద్మ, సన్నీ అఖిల్, విరాట్, సాయి ప్రణీత్, శ్రీలు, ప్రత్యూష, రెహానా, .జూనియర్ పవన్ కళ్యాణ్, ప్రసాద్, పాల్ రాము, జబర్దస్త్ శేషు ఇందులో ప్రధాన తారాగణం. ఈ చిత్రానికి కథ: ఆకుల సురేష్ పటేల్, స్టోరీ డెవలప్మెంట్ & డైలాగ్స్ : శ్రీరామ్ ఏదోటి, ఎడిటర్: సత్యనారాయణ, మ్యూజిక్ : జెసి క్రిష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: అంజి సంద్రాల, నిర్మాతలు: దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, మురళీ (గోదారి కిట్టయ్య), స్క్రీన్ ప్లే డైరెక్షన్: మహేష్ చంద్ర.



## 'కర్మస్థలం' పోస్టర్ విడుదల



రాయ్ ఫిలిమ్స్ సమర్పణలో అరవింద్ కృష్ణ, చంకీ పాండే, అర్చనా శాస్త్రి, ప్రిన్స్, దివి ప్రధాన పాత్రల్లో రాకీ షెర్మాన్ తెరకెక్కిస్తున్న చిత్రం 'కర్మస్థలం'. ఈ మూవీని రాయ్ ఫిలమ్స్ నిర్మిస్తున్నారు. సాయి కార్తీక్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఈ సినిమాని తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల చేయనున్నారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక తాజాగా ఈ సినిమా నుంచి అరవింద్ కృష్ణ పాత్రకు సంబంధించిన లుక్‌ను విడుదల చేశారు. అరవింద్ కృష్ణ ప్రస్తుతం సూపర్ హీరో పాత్రలతో ఆడియెన్స్‌ను ఆకట్టునేందుకు రెడీ అవుతన్నారు. ఇలాంటి టైంలో ఓ యోధుడిలా 'కర్మస్థలం'లో కనిపించబోతోన్నారు. విజువల్స్, బిజిఎం ఈ సినిమాను అదనపు ఆకర్షణ అయ్యేలా ఉంది. ఈ సినిమాలో అరవింద్ కృష్ణ, చంకీ పాండే, అర్చనా శాస్త్రి, ప్రిన్స్, దివి, కాలకేయ ప్రభాకర్, వెంకటేష్ ముమ్మిడి, వినోద్, బలగం సంజయ్,దిల్ రమేష్, నాగ మహేష్,వినోద్ అల్వ,మిథాలీ చౌహన్,కిల్లి క్రాంతి, వెంకటేష్ ముమ్మిడి తదితరులు కీ రోల్స్ చేస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. అరవింద్ కృష్ణ, చంకీ పాండే, అర్చనా శాస్త్రి, ప్రిన్స్, దివి, కాలకేయ ప్రభాకర్, వెంకటేష్ ముమ్మిడి, వినోద్, బలగం సంజయ్, దిల్ రమేష్, నాగ మహేష్,వినోద్ అల్వ, మిథాలీ చౌహన్, కిల్లి క్రాంతి, వెంకటేష్ ముమ్మిడి తదితరులు నటిస్తున్నారు.

## పెళ్లి సంబరాల పాట సుర సుర



దర్శకుడు అభిషేక్ నామా తాజాగా తెరకెక్కిస్తున్న సినిమా 'నాగబంధం: ది సీక్రెట్ ట్రెజర్', విరాట్ కర్ణా హీరోగా నటిస్తున్న చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇందులో పౌరాణిక కథ, చరిత్ర, యాక్షన్‌తో పాటు బలమైన ఎమోషన్స్, సాంస్కృతిక అంశాలు వున్నాయి. ఈ చిత్రంలోని సెకండ్ సింగిల్, సుర సుర అనేపాటను ఏప్రిల్ 19న విడుదల చేయడానికి సిద్ధమవుతున్నారు. 'సుర సుర' పాటను సంప్రదాయ పెళ్లి సంబరాల ఆనందం, ఉత్సాహాన్ని ప్రతిబింబించేలా రూపొందించారు. భారీ సెట్స్, గ్రాండ్ విజువల్స్, ఎనర్జిటిక్ పెర్ఫామెన్స్‌తో ఈ పాట సినిమాలో ఒక మెయిన్ హైలెట్‌గా నిలవనుంది. ఈ పాటకు సంగీతాన్ని జునైద్ కుమార్, అభే అందించగా, ఫోక్ ఎలిమెంట్స్‌ను సినిమాటిక్ ఆర్కెస్ట్రేషన్‌తో కలిపి ఫెస్టివ్ సాంగ్‌గా తీర్చిదిద్దారు. గణేష్ ఆచార్య కొరియోగ్రఫీ ఈ పాటకు మరి ంత జోష్ తీసుకురానుంది. అనురాగ్ కులకర్ణి, కాల భైరవ, మంగ్లీ, సహితి చాగంటి, కనకవ్వ, నల్గొండ గద్దర్ వంటి గాయకులు ఈ పాటకు వోకల్స్ అందించారు. కాసర్ల శ్యామ్ రాసిన సాహిత్యం వేడుకలు, సంప్రదాయం, కలిసికట్టుగా ఉండే ఆనందాన్ని అద్భుతంగా ప్రతిబింబిస్తుంది. ఇప్పుడు 'సుర సుర' పాటతో ఫెస్టివ్ వైబ్ను ఈ సినిమా అందించనుంది.ఏప్రిల్ 19 నుంచి ఈ సంబరాలు ప్రారంభం కానున్నాయి. 'నాగబంధం' ప్రపంచాన్ని డ్యాన్స్ చేయించేందుకు సిద్ధంగా ఉంది. పాన్ ఇండియా స్థాయిలో 'నాగబంధం' చిత్రం జూలై 3న విడుదల కానుంది

## 'బ్యాడ్ బాయ్ కార్తీక్' అందరికీ నచ్చుతాడు

### ప్రీరిలీజ్ ఈవెంట్‌లో : నాగశౌర్య



హీరో నాగ శౌర్య, శ్రీరామ్ దేశినా (రమేష్) దర్శకత్వంలో తెరకెక్కుతున్న యాక్షన్ డ్రామా 'బ్యాడ్ బాయ్ కార్తీక్'. శ్రీ వైష్ణవి ఫిలమ్స్ బ్యానర్‌పై శ్రీనివాసరావు చింతలపూడి నిర్మిస్తున్నారు. ఈ నెల 17వ తేదీన విడుదలకు సిద్ధమవుతున్న సందర్భంగా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు.ఈ సందర్భంగా హీరో నాగశౌర్య మాట్లాడుతూ హీరోయిన్ విధికి ఇది తెలుగులో ఫస్ట్ సినిమా. ఆమెకు ఇది మంచి లాంచ్ అవ్వాలని కోరుకుంటున్నాను. శ్రీదేవితో పనిచేయడం చాలా మంచి అనుభవం. ఆమె ప్రభాస్ మొదటి సినిమాలో చేశారు, నాకు కూడా అలాంటి లక్ రావాలని కోరుకుంటున్నాను. సాయికుమార్, వెన్నెల కిషోర్ , సుదర్శన్, సముద్రఖని ఇలా చాలా పెద్ద తారాగణం ఈ సినిమాలో ఉంది. డైరెక్టర్ రమేష్ చాలా కష్టపడి చేశారు. మా నిర్మాతలు చాలా కష్టపడి సినిమా తీశారు. వారికి మంచి విజయం రావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమా అందరికీ నచ్చేలా సినిమా ఉంటుంది అని నమ్ముతున్నాను. ఏప్రిల్ 17న థియేటర్లలో సినిమా చూసి మీ అభిప్రాయం చెప్పండి అని అన్నారు. శ్రీదేవి విజయ్ కుమార్ మాట్లాడుతూ మా సినిమా 'బ్యాడ్ బాయ్ కార్తీక్' ఈ నెల 17న థియేటర్లలో రిలీజ్ అవుతున్నారు. నిర్మాత అశోక్, జీ స్టూడియోస్ గిరీష్, ప్రియ, డిఒపిరసూల్ పాల్గొన్నారు.

## 'హూ ఈజ్ ద కిల్లర్' పాటను ప్రసంశించిన బాలకృష్ణ



నటిజోశర్మ ప్రధాన పాత్రలో, దర్శకుడు మోహన్ వడ్లపట్ల తెరకెక్కించిన సస్పెన్స్ థ్రిల్లర్ 'ఎం4ఎం (మోటివ్ ఫర్ మర్డర్ )' ప్రపంచవ్యాప్తంగా విడుదలకు సిద్ధమైంది. సినిమా ప్రమోషన్స్ లో భాగంగా, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'హూ ఈజ్ ది కిల్లర్' పాటను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటకు భాను మాస్టర్ కొరియోగ్రఫీ అందించారు. ఈ పాట తాజాగా ఆదిత్య మ్యూజిక్ ద్వారా తెలుగు, హిందీ భాషల్లో విడుదలైంది. ఆకట్టుకునే ట్యూన్స్తో, ఎనర్జిటిక్ మ్యూజిక్ అండ్ విజువల్స్ ఇప్పటికే మంచి స్పందన పొందుతోంది. ఈ మూవీ హీరోయిన్, అమెరికన్ నటి జో శర్మ, ప్రముఖ నటుడు బాలకృష్ణని కలిసి, ఎం4ఎం చిత్రంలోని పాటను ఆయనకు చూపించారు. విజువల్స్, ప్రెజెంటేషన్‌ను చూసి బాలకృష్ణ చిత్ర యూనిట్ ను అభినందించారు. మోహన్ మీడియా క్రియేషన్స్ బ్యానర్, ఎంసి విన్ గ్రూప్ సహకారంతో రూపొందిన ఈ సినిమా మే 8న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. తెలుగు, హిందీ, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో పాన్ ఇండియా స్థాయిలో 5 భాషల్లో రిలీజ్ చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.

## సిపిఐ అజయ్ భవన్‌లో అంబేద్కర్,పి.సి.జోషి జయంతి వేడుకలు




**న్యూఢిల్లీ:** స్వాతంత్ర్య సమరయోధులు డా.బి.ఆర్.అంబేద్కర్,కామ్రేడ్ పి.సి.జోషి (సిపిఐ తొలి తరం అగ్రనేత)జయంతి వేడుకలు భారత కమ్యూనిస్టుపార్టీ (సిపిఐ) న్యూఢిల్లీ కేంద్ర కార్యాలయం అజయ్ భవన్‌లో మంగళవారం ఘన ంగా జరిగాయి. వారి చిత్రపటాలకు పూలమాల లు వేసి జోహార్లు అర్పించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. వారి చిత్రపటాలకు సిపిఐ జా తీయ కార్యదర్శులు డా.భాల్‌చంద్ర కాంగో, డా. గిరీశ్, అన్నీ రాజా పూలమాలలు వేసి విప్లవ జో హార్లు అర్పించారు. కులపరమైన అణచివేతకు వ్యతిరేకంగా చేసిన పోరాటాలు, వారి దార్శనిక దృష్టి ఈనాటికీ కాలానికి నిలబడి ఉన్నాయని ఈ సందర్భంగా వారు చెప్పారు. భారతదేశంలో కమ్యూనిస్టుపార్టీని నిర్మించి పటిష్టం చేయడంలో కీలక పాత్ర వహించారని పేర్కొన్నారు. సిపిఐ జాతీయ కార్యదర్శివర్గ సభ్యులు గుల్జార్ గోరియా,ప్రొఫెసర్ దినేశ్ వర్నే,నిషా సిధు తదితర కామ్రేడ్స్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కామ్రేడ్స్ అంద రూ అంబేద్కర్,పి.సి.జోషిలకు పుష్పాలతో జోహా ర్లు అర్పించారు. సామాజిక న్యాయం, సమానత్వాలకు కట్టుబడి ఉంటూ అణచివేత, అన్ని ర కాల దోపిడీలకు వ్యతిరేకంగా జీవితాలను అం కితం చేసి అంబేద్కర్,పి.సి.జోషి చేసిన పోరాటా ల స్ఫూర్తికి కట్టుబడి ఉంటామని కామ్రేడ్స్ పునరుద్ఘాటించారు.

## జీవన్‌రెడ్డి కెసిఆర్‌తో చేతులు కలపడం బాధాకరం

### జగిత్యాల కాంగ్రెస్ నాయకులతో సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల రాజకీయ భవిష్యత్తుకు హామీ ఇచ్చినా వినకుండా మొండి పట్టుదలతో పార్టీని వీడారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. ఇప్పటికే 40 ఏళ్లుగా ఆయన కోసం పనిచేసిన కార్యకర్తలను నిరాశపరిచి, కెసిఆర్‌తో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకులతో మంగళవారం రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ జీవన్ రెడ్డిని ఎప్పుడూ తక్కువ చేసి చూడలేదని, ఆయన గౌరవానికి భంగం కలిగించేలా ఎప్పుడూ మాట్లాడలేదని స్పష్టం చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన గెలుపు కోసం పార్టీ అంతా కృషి చేసిందని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కరీంనగర్ నుంచి పోటీ చేయాలని సూచించినప్పటికీ, ఆయన అభ్యర్థన మేరకు నిజామాబాద్ నుంచి టికెట్ ఇచ్చామని పేర్కొన్నారు. అయితే దురదృష్టవశాత్తు ఆయన ఓడిపోయారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కూడా జీవన్ రెడ్డి సూచించిన అభ్యర్థులకే టికెట్లు ఇచ్చామని సిఎం వెల్లడించారు. ఇది జగిత్యాల కాంగ్రెస్ కార్యకర్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్య అని అన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నాలను తిప్పికొట్టడం తప్పుకాదని సిఎం అన్నారు. తాను చేస్తున్నది సరైనదో కాదో ప్రజలే నిర్ణయిస్తారని వ్యాఖ్యానించారు. కార్యకర్తలకు ధైర్యం చెప్పిన సిఎం, త్వరలోనే జగిత్యాలకు వచ్చి వారిని ప్రత్యక్షంగా కలుస్తానని తెలిపారు. అందరం కలిసికట్టుగా పనిచేసి మళ్లీ కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావాలని పిలుపునిచ్చారు. వ్యక్తికంటే పార్టీ ముఖ్యమని నిరూపించిన కార్యకర్తలను అభినందించారు. పెద్ద నాయకులు పార్టీ వీడినా, తాము కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని జగిత్యాల ముఖ్య నాయకులు సిఎం రేవంత్ రెడ్డి వద్ద స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను రెండోసారి అధికారంలోకి తీసుకువచ్చేందుకు కలసికట్టుగా పనిచేస్తామని, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్తామని నేతలు సిఎంకి తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, అడ్లూరి లక్ష్మ ణ్, ఎంపి వేం నరేందర్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్, జగిత్యాల డిసిసి అధ్యక్షుడు నందయ్య, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్ రెడ్డి

**ప్రజాపక్షం/హైదరాబాద్:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం సాయంత్రం ఢిల్లీకి వెళ్లనున్నారు. జాతీయ రాజకీయాల్లో, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాలే లక్ష్యంగా సిఎం ఈ పర్యటన చేపడుతున్నట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వం చేపట్టనున్న లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో కేవలం జనాభాను ప్రాతిపదికగా తీసుకుంటే తెలంగాణ వంటి అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని రేవంత్ రెడ్డి ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేశారు. జనాభాకు 50 శాతం, జిఎస్‌డిపికి 50 శాతం ప్రాధాన్యత నిస్తూ సీట్ల విభజన జరగాలన్న తెలంగాణ డిమాండ్‌ను 'ఇండియా' కూటమి నేతలతో రేవంత్ రెడ్డి చర్చించనున్నారు. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ బిల్లు వంటి అంశాలపై జాతీయ స్థాయిలో ఇతర పార్టీలతో కలిసి ఉమ్మడి కార్యాచరణ రూపొందించే అవకాశం ఉందని సమాచారం. మరోవైపు, తెలంగాణకు రావాల్సిన పెండింగ్ నిధులు, అభివృద్ధి పనులపై కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తి చేస్తారని అధికార వర్గాలు తెలిపాయి.

## ఎన్ఒసి తర్వాత పాస్‌పోర్టు

### మంత్రి లక్ష్మ ణ్ కుమార్ కేసులో హైకోర్టు

**ప్రజాపక్షం/హైదరాబాద్:** పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులకు సంబంధించి కింది కోర్టు నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ తీసుకుని దానిని సమర్పించాక చట్టప్రకారం మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్‌కుమార్‌కు పాస్‌పోర్టు మ ంజూరు అంశాన్ని పరిశీలించాలని పాస్‌పోర్టు అధికారులకు హైకోర్టు ఆదేశించింది. ఎన్ఒసి కోసం సంబంధిత ట్రయల్ కోర్టులో దరఖాస్తు చేసుకోవాలని మంత్రికి సూచన చేసింది. పిటిషనర్ అయిన మంత్రి చేసుకునే ద రఖాస్తుపై సత్వరం నిర్ణయం తీసుకోవాలం ది. పెండింగ్ కేసులు ఉన్నాయనే కారణంతో పాస్‌పోర్టు నిరాకరించడాన్ని సవాలు చేస్తూ మంత్రి లక్ష్మ ణ్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ నగేశ్ భీమపాక విచారణ జరిపి ఇటీవల ఈ ఉత్తర్వులను జారీ చేశారు.

## కనీస వేతనం పెంపు

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులు, పోలీసుల మధ్య ఘర్షణ జరిగింది. ఈ క్రమంలో కొందరు రాళ్ల దాడికి పాల్పడ్డారు. రంగంలోకి దిగిన పోలీసులు నిరసనకారులను చెదరగొట్టి ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించారు. వేతనాలు పెంచాలంటూ సోమవారం నోయిడాలో వేల మంది కార్మికులు ఆందోళన చేపట్టారు. కొంతసేపటికే అవి హింసాత్మకంగా మారాయి. పోలీసుల పైకి రాళ్లు రువ్వడంతో సహా కార్లు తగలబెట్టడం, రహదారులను దిగ్బంధించడం వంటివి చోటుచేసుకున్నాయి. పరిశ్రమలోని సీసీటీవీ దృశ్యాల ఆధారంగా హింసాత్మక ఘటనలకు పాల్పడిన 300 మందికి పైగా నిరసనకారులను పోలీసులు అరెస్టు చేశారు. మరో 100 మందిని విచారణ కోసం అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. కాగా.. ఇక్కడ ఇటీవల పాకిస్థాన్ ఉగ్రవాదులతో సంబంధాలున్నాయనే ఆరోపణలతో కొందరు వ్యక్తుల అరెస్టులు జరిగాయి. ఈ క్రమంలో తాజా ఘర్షణల్లో పాక్ ప్రమేయం ఉందేమోనన్న కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నామని ఉత్తరప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి అనిల్ రాజ్‌భర్ పేర్కొన్నారు.

## వెనక్కి తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్‌టిసి ఉద్యోగులకు 2.1 శాతం డిఏ అమలులోకి తీసుకువచ్చామని, ప్రస్తుతం ఎలాంటి డిఏ బకాయిలు లేవని తెలిపారు. ఆర్‌టిసి ఉద్యోగులకు పిఆర్‌సి అంశం కూడా ఆలోచిస్తున్నామని పేర్కొన్నారు. ఉద్యోగుల సంక్షేమం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించారు. ఆర్‌టిసి ఉద్యోగుల విలీనంపై గత ప్రభుత్వం 9 సెప్టెంబర్, 2023న కమిటీ ఏర్పాటు చేసిందని, ఎన్నికల షెడ్యుల్‌కు 10 రోజుల ముందు హడావిడిగా విలీనం అంశాన్ని ముందుకు తీసుకువచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి చైర్మన్‌గా, కార్మిక శాఖ ముఖ్య కార్యదర్శి, జిఎడి సెక్రటరీ, రోడ్డు రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి, ఆర్‌టిసి ఎండి సభ్యులుగా ఉన్నారని తెలిపారు. కమిటీ ఏర్పాటు అయిన 10 రోజుల్లోనే అక్టోబర్ 10, 2023న ఎన్నికల షెడ్యూల్ విడుదలై, నవంబర్ 30న ఎన్నికలు జరిగి, డిసెంబర్ 3న ఫలితాలు వచ్చాయని చెప్పారు. డిసెంబర్ 7, 2023న ప్రజా పాలన ప్రభుత్వం ఏర్పడినప్పటికీ ప్రభుత్వం పూర్తి స్థాయిలో కుదురుకొక ముందే, మార్చ్ 16, 2024న లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ రావడంతో జూన్ 6 వరకు సుదీర్ఘంగా ఎన్నికల కోడ్ అమలులో ఉందని వివరించారు. తమ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించి, ఆర్‌టిసి సేవలను బలోపేతం చేసినట్లు మంత్రి తెలిపారు. ఒకప్పుడు ఉనికికే ప్రశ్నార్థకంగా ఉన్న ఆర్‌టిసి, ప్రస్తుతం 90కి పైగా డిపోలు లాభాల్లో నడుస్తున్నాయని వెల్లడించారు. ఆర్‌టిసి సంస్థ పరిరక్షణ, ఉద్యోగుల సంక్షేమం, ప్రయాణికుల సౌలభ్యం ఈ మూడు అంశాలకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఉద్యోగుల ప్రభుత్వ విలీనంపై సంస్థ, ఉద్యోగుల అంశాలు ప్రభుత్వ ఆర్థిక పరిస్థితులపై కమిటీ సమగ్ర అధ్యయనం అవసరమని చెప్పారు. ప్రస్తుతం ఆర్‌టిసి క్రమంగా కోలుకుంటున్న సమయంలో సమ్మె నిర్ణయం సరైంది కాదని, ఇది సంస్థకు, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తుందని విజ్ఞప్తి చేశారు. ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్‌టిసికి అనేక సంస్కరణలు తీసుకొచ్చినట్లు మంత్రి తెలిపారు. గతంలో రూ.1205 కోట్లుగా ఉన్న పిఎఫ్ బకాయిలను రూ.600 కోట్లకు తగ్గించామని, రూ.690 కోట్లుగా ఉన్న సిసిఎస్ బకాయిలను రూ.300 కోట్లకు తగ్గించామని చెప్పారు. ఇప్పటి వరకు 2978 కొత్త బస్సులను ప్రవేశపెట్టడంతో పాటు, 1134 మందికి కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలు కల్పించామని తెలిపారు. కొత్త ఉద్యోగ నియామకాలకు సంబంధించిన పరీక్షలు పూర్తయ్యాయని, త్వరలోనే వారు విధుల్లోకి రానున్నారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఆర్‌టిసి ఉద్యోగులు సమ్మె నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

## ప్రజలకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం

(మొదటి పేజీ తరువాయి)

విషయాలను పరిగణలోకి తీసుకుని సుదీర్ఘమైన చర్చల అనంతరం భారతదేశానికి అనుగుణమైన ప్రజాస్వామ్య విలువలకు దోహదపడే పద్ధతిలో ప్రపంచంలోనే ఒక గొప్ప రాజ్యాంగాన్ని అంబేద్కర్ రచించారని కొనియాడారు. హిందూ మతోన్మాదం అనేది రాజ్యాంగానికి ముందు నుంచే ఉందని, దానికి వ్యతిరేకంగా సామాజిక న్యాయం దిశగా ఆలోచించిన అంబేద్కర్ అపూర్వమైన రాజ్యాంగాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. బిజెపితో పాటు దాని మిత్రపక్షాలకు 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని సమూలంగా మార్చుతామని గత పార్లమెంట్ ఎన్నికల ముందు బిజెపి చెప్పిందని గుర్తు చేశారు. రాజ్యాంగాన్ని మార్చాలని ప్రజలు కొరడం లేదు కదా? మీ ప్రయోజనాల కోసం రాజ్యాంగాన్ని మార్చడమనేది సరైన నిర్ణయం కాదని పల్లా వెంకట్ రెడ్డి హెచ్చరించారు. ప్రస్తుతం ఉన్న ఆర్థిక అసమానతల దృష్ట్యా రిజర్వేషన్లను కొనసాగించాలని కోరుతున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం సరిగ్గా స్పందించకపోవడం వల్లనే మతం మారిన దళితులకు రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు తీర్పునిచ్చిందని, మతం మారినంత మాత్రాన కుల వివక్ష పోతుందా అని ఆయన ప్రశ్నించారు. దేశంలో ఏ మతాన్ని అయిన స్వీకరించే హక్కును రాజ్యాంగం కల్పించిందని, మతం మారారనే కారణంతో రిజర్వేషన్లు తొలగించడం సహేతుకం కాదని చెప్పారు. సుప్రీం కోర్టు తీర్పును పునఃసమీక్షించాలని కోరారు. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగాన్ని సంపూర్ణంగా అమలు చేయడమే ఆయనకిచ్చే నిజమైన నివాళి అని పల్లా వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నేతలు ఎం.శ్రీమాన్, ఎ.గోవింద్ రావు, కొక్కుల దశరథ్, బోయ శ్రీరాములు, బోడ అంజయ్య తదితరులు అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు.

## సమ్రాట్ చౌదరీ

(మొదటి పేజీ తరువాయి)

లేఖను సమర్పించారు. రాజీనామాకు ముందు పార్టీ ప్రధాన కార్యాలయంలో మంత్రివర్గ సమావేశం నిర్వహించిన నీతీశ్‌కుమార్ తన నిర్ణయాన్ని సహచర మంత్రులకు తెలియజేశారు. అనంతరం మంత్రిమండలిని రద్దు చేశారు. మరోవైపు నీతీశ్ కుమార్ చివరి మంత్రివర్గ సమావేశం భావోద్వేగ భరితంగా మారింది. ముఖ్యమంత్రిగా రాజీనామా చేసే ముందు మంత్రిమండలిని రద్దు చేయడం రాజ్యాంగపరమైన ఆనవాయితీ. ఇందులో భాగంగానే కేబినెట్ సమావేశంలో తన నిర్ణయాన్ని సహచర మంత్రులకు నీతీశ్ కుమార్ తెలియజేశారని మంత్రి రామ్ కృపాల్ యాదవ్ వెల్లడించారు. ఈ క్రమంలో నీతీశ్‌తో పాటు కేబినెట్ సహచరులు భావోద్వేగానికి గురయ్యారు. సమావేశానికి హాజరైన ప్రతిఒక్కరూ భావోద్వేగానికి లోనై చప్పట్లతో కృతజ్ఞతలు తెలిపారు. ఆ తర్వాత బిహార్ అభివృద్ధికి నీతీశ్ చేసిన అపారమైన కృషికి కృతజ్ఞతలు తెలుపుతూ మంత్రులు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

**కొత్త ప్రభుత్వానికి నా సంపూర్ణ మద్దతు, మార్గదర్శకత్వం : నీతీశ్**

బిహార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన అనంతరం నీతీశ్ కుమార్ సోషల్ మీడియాలో భావోద్వేగపూరితమైన పోస్ట్ చేశారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో చేపట్టిన పనులను నీతీశ్ కుమార్ ప్రత్యేకంగా ప్రస్తావించారు. 'బిహార్ ప్రజల కోసం మేము ఎంతో కృషి చేశాము. ఇన్ని సంవత్సరాలుగా ప్రజలకు సేవ చేయడంలో మేము నిరంతరం మమ్మల్ని అంకితం చేసుకున్నాం. ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలగడానికి ఇదే సరైన సమయం అని నిర్ణయించుకున్నాం. ఫలితంగా మంత్రివర్గ సమావేశం అనంతరం గవర్నర్‌ను కలిసి నా రాజీనామాను సమర్పించాను. ఇప్పుడు కొత్త ప్రభుత్వం రాష్ట్ర పరిపాలనను పర్యవేక్షిస్తుంది. ఈ కొత్త ప్రభుత్వానికి నా సంపూర్ణ మద్దతు, మార్గదర్శకత్వం లభిస్తాయి. భవిష్యత్తులోనూ అద్భుతమైన పనులు కొనసాగుతాయి. ఫలితంగా బిహార్ గణనీయంగా పురోగమిస్తుంది' అని అన్నారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at Plot No 302, Venkata Sai Towers, Nehrunagar, KHAMMAM 507 002 Telangana State. RNI TELTEL /2018/76759, **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com